RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

LGTV

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,205 | పేజీలు -12 | గురువారం - 20 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

### భారీ చిత్రాలకు కొత్త రూల్.. తెలంగాణ సర్కార్ కీలక ఉత్తర్వులు




- టికెట్ ధరల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కొత్త జీవో

### ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం నా రాజకీయ జీవితంలో చూడలేదు: చంద్రబాబు




- ప్రజాసమస్యలపై అసెంబ్లీ వేదికగా చర్చిస్తేనే విలువ ఉంటుందన్న చంద్రబాబు
- వైసీపీ నేతలు అసెంబ్లీకి రాకుండా తప్పించుకోవడం వింతగా ఉందని వ్యాఖ్య

### కేంద్ర ప్రభుత్వంపై ఖర్గే తీవ్ర విమర్శలు.. విద్యార్థులు, యువత సమస్యలపై సీడబ్ల్యూసీలో కీలక చర్చ




దేశంలో ఉన్నత విద్య సామాన్యులకు భారంగా మారుతోందన్న ఖర్గే

## పెట్టుబడులే లక్ష్యం.. సీఎం రేవంత్
# 10 రోజుల విదేశీ పర్యటన

**యూకే, అమెరికాలో పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యం**

- ★ ప్రఖ్యాత వర్సిటీలు, గ్లోబల్ సీఈవోలతో సమావేశాలు
- ★ లండన్‌లో అక్షరుద్దీన్ ఒవైసీ కుమార్తె వివాహానికి హాజరు
- ★ ఢిల్లీ సీడబ్ల్యూసీ భేటీ అనంతరం పయనం



హైదరాబాద్: తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించడం, విద్యా రంగంలో అంతర్జాతీయ భాగస్వామ్యాలు కుదుర్చుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. నేటి నుంచి (ఆగస్టు 20) ఆయన యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), అమెరికాలో 10 రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నెల 30న తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు. ఈరోజు (ఆగస్టు 19) ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో పాల్గొననున్న సీఎం, సమావేశం ముగిశాక రాత్రికి ఢిల్లీ నుంచే నేరుగా లండన్‌కు

మిగతా 2లో




### వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు మావే

- ★ గీత కార్మికులకు పింఛన్లు ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రకటన
- ★ వారి కోసం ప్రభుత్వ భూముల్లో ఈత, తాటి చెట్ల పెంచుతామన్న సీఎం
- ★ కేసీఆర్ సర్కార్ పిల్లల చదువులను విస్మరించిందని విమర్శలు
- ★ హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్: తెలంగాణలోని గీత కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతీ గీత కార్మికుడికి పింఛను అందిస్తామని హామీ ఇచ్చారు.




### జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగం: అమెరికా రాయబారి కీలక వ్యాఖ్య

జమ్మూకశ్మీర్ భారత్‌లో కీలక భాగం అన్న అమెరికా రాయబారి సెర్గియో గోర్

ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి కశ్మీర్‌లో పర్యటిస్తున్న యూఎస్ ప్రతినిధి

భద్రత మెరుగుపడింది, ప్రయాణ ఆంక్షలు సడలించాలన్న రాయబారి

ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాలతో భేటీ, లెఫ్టినెంట్ గవర్నర్‌తోనూ సమావేశం

## వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.200 కోట్ల పరిహారం

**ఏడు పునరావాస కాలనీల్లో వేగంగా మౌలిక వసతుల కల్పన**

- ➢ వెలిగొండ నిర్వాసితులకు సీఎం చంద్రబాబు భరోసా.. మరో రూ.200 కోట్ల పరిహారం విడుదల
- ➢ బాధితులకు శాసనసభ ప్రాంగణంలో చెక్కు అందించిన సీఎం చంద్రబాబు
- ➢ ఇప్పటివరకు నిర్వాసిత కుటుంబాలకు మొత్తం రూ.518 కోట్లు చెల్లింపు



అమరావతి: దశాబ్దాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభానికి సమీపిస్తున్న వేళ, ప్రాజెక్టు కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇప్పటికే పలు దఫాలుగా పరిహారం అందించిన ప్రభుత్వం, మిగతా 2 లో

## సామాన్యుల ఆస్తుల రక్షణ బాధ్యత మాది

**సాంకేతిక పొరపాటును సరిదిద్దుతున్నాం**

- ⏩ ధరణి తప్పులను అంగీకరించే ధైర్యం హరీశ్‌కు ఉందా?: మంత్రి పొంగులేటి
- ⏩ సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. చిత్రంలో హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ తదితరులు




హైదరాబాద్: రాష్ట్రంలోని సామాన్యుల ఆస్తుల రక్షణ బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదేనని, న్యాయబద్ధమైన భూమిలో ఒక్క అంగుళమూ ఈ ప్రభుత్వం తీసుకోదంటూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. నిషేధిత జాబితాలో చేరిన ప్రైవేటు భూముల విషయంలో ప్రజలు ఆందోళన మిగతా 2 లో




### 37 డిగ్రీ కాలేజీలకు కొత్త భవనాలు.. 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలు

- రాష్ట్రంలో 37 డిగ్రీ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తామన్న మంత్రి
- 175 నియోజకవర్గాల్లో మోడల్ గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రణాళిక
- ఆళ్లగడ్డ కాలేజీకి కొత్త భవనం, కడప లైబ్రరీ 9 నెలల్లో పూర్తి చేస్తామని హామీ

## ప్రొఫెసర్లు చేయాల్సిన పని కార్మికులతో..
# గ్రూప్-1లో భయంకరమైన అక్రమాలు

- పేపర్లను పూర్తిగా అనర్హులతో దిద్దించారని ఆగ్రహం వ్యక్తం చేశారు
- ఏపీపీఎస్సీ నియమాలు, నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారు
- పేపర్ల దిద్దే బాధ్యతలను ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వడమే తప్పు

**ఇష్టానుసారం వ్యవహరించారు..**



అమరావతి: వైకాపా హయాంలో జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో భయంకరమైన అక్రమాలు జరిగాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుకున్నారని.. పేపర్లను పూర్తిగా అనర్హులతో దిద్దించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్-1 అక్రమాలపై శాసనసభలో జరిగిన చర్చలో సీఎం మాట్లాడారు.

మిగతా 2లో




### ఎన్నికలకు సిద్ధంకండి.. గెలుపే లక్ష్యంగా పని చేయండి

- ⏩ కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్న జగన్
- ⏩ రాబోయే ఎన్నికల్లో వైసీపీదే విజయమని ధీమా
- ⏩ ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకతను కప్పిపుచ్చేందు
- ⏩ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయి




### 22ఏ భూ బాధితులకు అండగా బీఆర్ఎస్

- ⏩ తెలంగాణ భవన్‌లో 22ఏ నిషేధిత భూ బాధితులతో సమావేశం
- ⏩ ప్రభుత్వం కుట్రతో భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చుతుంది
- ⏩ కష్టాల్లో ఉన్న వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది
- ⏩ మంచి మాటతో ప్రభుత్వం వినక పోతే ఎలాంటి పోరాటానికి అయినా సిద్ధం

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకమర్రి రాంరెడ్డి



## ఎన్నికలకు సిద్ధంకండి.. గెలుపే లక్ష్యంగా పని చేయండి: జగన్

అమరావతి: కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ శ్రేణులు ఐక్యంగా పని చేయాలని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నాయకులు, స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని విమర్శించారు. ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకు, దృష్టి మళ్లించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎన్నికలలో ప్రజల ఆమోదాన్ని అడ్డుకోవడానికి అధికార యంత్రాంగాన్ని, పోలీసులను ప్రయోగించే అవకాశం ఉందని, అన్నింటినీ ఎదుర్కొని పోరాటానికి సిద్ధం కావాలని నాయకులకు సూచించారు. వైసీపీకి ఉన్న ప్రజాదరణతో రాబోయే ఎన్నికల్లో విజయం మనదేనని ధీమా వ్యక్తం చేశారు. మరో ఏడాదిలో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు.

### జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగం
## అమెరికా రాయబారి కీలక వ్యాఖ్య

ఢిల్లీ: జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, ఇక్కడికి రావడం తనకు ఎంతో సంతోషాన్నిస్తోందని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు అనంతరం జమ్మూకశ్మీర్‌లో పర్యటిస్తున్న తొలి అమెరికా రాయబారి ఆయనే కావడం విశేషం. బుధవారం శ్రీనగర్‌లో ఆయన ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో భేటీ అయ్యారు. ఈ సమావేశం అనంతరం సెర్గియో గోర్ మీడియాతో మాట్లాడుతూ, "భారత్‌లో ఇది అత్యంత కీలకమైన ప్రాంతం. నేను ఇక్కడికి రావడం ఇదే తొలిసారి. ఇది ఎంతో రమణీయమైన ప్రదేశం" అని కొనియాడారు. కశ్మీర్‌లో భద్రతా పరిస్థితులు మెరుగుపడిన నేపథ్యంలో, అమెరికా పౌరుల కోసం జారీ చేసిన ప్రయాణ హెచ్చరికలను (ట్రావెల్ అడ్వైజరీ) సడలించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పలువురు అమెరికన్లు ఈ ప్రాంతాన్ని సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారని వెల్లడించారు. ఈ పర్యటనలో భాగంగా రాయబారి సెర్గియో గోర్, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో కూడా సమావేశం కానున్నారు. అనంతరం గురువారం ఆయన లద్దాఖ్‌లో పర్యటించనున్నారు. కాగా, కశ్మీర్ సమస్యలు ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన అంతర్గత విషయాలని, ఇందులో వాషింగ్టన్ జోక్యం అవసరం లేదని, అందుకే అమెరికా రాయబారితో ఈ అంశాలను ప్రస్తావించబోనని ఒమర్ అబ్దుల్లా ఈ పర్యటనకు ముందే స్పష్టం చేశారు.

## భారీ చిత్రాలకు కొత్త రూల్.. తెలంగాణ సర్కార్ కీలక ఉత్తర్వులు

హైదరాబాద్: భారీ బడ్జెట్ సినిమాల టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టికెట్ ధరల పెంపు ద్వారా అదనంగా వచ్చే వసూళ్లలో 20 శాతం మొత్తాన్ని సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించాలని స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ)కు ఇవ్వాలని ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. 'పెద్ది', 'రాజాసాబ్', 'మనశంకర వరప్రసాద్ గారు', 'అఖండ 2' వంటి చిత్రాలకు ఇది వర్తించనుంది. ఈ సినిమాల టికెట్ ధరల పెంపుతో వచ్చిన కలెక్షన్‌లో 20 శాతాన్ని తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో పాటు, టీఎఫ్‌డీసీ ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుంది. ఈ 20 శాతం వాటాను ఎగ్జిబిటర్ల (థియేటర్ల యజమానులు) నుంచి వసూలు చేసి, సంబంధిత ఖాతాల్లో జమ చేయాల్సిన బాధ్యత నిర్మాతలపై ఉంటుందని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. ఇటీవల విడుదలైన భారీ చిత్రాలతో పాటు భవిష్యత్తులో రాబోయే పెద్ద సినిమాలకు కూడా ఈ నిబంధన కచ్చితంగా అమలు చేయాలని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నిర్ణయంతో సినీ పరిశ్రమలోని కార్మికుల సంక్షేమానికి ఆర్థిక భరోసా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

### ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం
## నా రాజకీయ జీవితంలో చూడలేదు: చంద్రబాబు

అమరావతి: శాసనసభ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయించిన వైసీపీ అధినేత జగన్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమరావతిలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడిన సీఎం... ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తే వారికి సరైన గుర్తింపు, విలువ ఉంటాయని, సభకు హాజరుకాకుండా బయట ఎంత మాట్లాడినా ప్రాధాన్యత ఉండదని తెలిపారు. గతంలో తాను సవాల్ చేసి అసెంబ్లీ నుంచి బయటకు వచ్చినప్పటికీ, తమ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం చివరి వరకు సభలోనే ఉంటూ ప్రజాసమస్యలపై పోరాడారని గుర్తుచేశారు. కానీ వైసీపీ నేతలు మాత్రం సభకు రాకుండా తప్పించుకోవడం వింతగా ఉందని, ప్రజాస్వామ్యాన్ని చులకన చేస్తున్న జగన్‌కు అసలు రాజకీయాలు అవసరమా అనే అనుమానం ప్రజల్లో కలుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే జగన్ అసెంబ్లీ నుంచి తప్పించుకుంటున్నారని, డీఎస్సీ అంశంపై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ హయాంలో కోత పెట్టిన బీసీ రిజర్వేషన్లను తమ ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించిందని, ఈ నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలు స్వాగతిస్తున్నప్పటికీ జగన్ ఇంకా బురదజల్లడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.

### 2027 ఎన్నికలే లక్ష్యం.. బ్రాహ్మణులను
## ఆకట్టుకునే పనిలో మాయావతి!

ఢిల్లీ: ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో పూర్వ వైభవాన్ని సంతరించుకునే దిశగా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి తన వ్యూహాలకు పదును పెట్టారు. 2027 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, గతంలో 2007లో తనకు చారిత్రక విజయాన్ని అందించిన "దళిత-బ్రాహ్మణ" సామాజిక సమీకరణాన్ని ఆమె తిరిగి తెరపైకి తెస్తున్నారు. వరుస ఓటములతో కుదేలైన పార్టీని గట్టెక్కించేందుకు ఈ పాత ఫార్ములానే సరైన మార్గమని ఆమె విశ్వసిస్తున్నారు. ఈ వ్యూహంలో భాగంగా, పార్టీలో కీలక నేత, తన అత్యంత సన్నిహితుడైన సతీశ్ చంద్ర మిశ్రాకు మాయావతి అదనపు బాధ్యతలు అప్పగించారు. బీఎస్పీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న ఆయన, ఇకపై పార్టీకి సంబంధించిన లీగల్, మీడియా విభాగాలకు కూడా నేతృత్వం వహించనున్నారు. అలాగే, కేంద్ర ఎన్నికల సంఘానికి సంబంధించిన వ్యవహారాలను సైతం ఆయనే పర్యవేక్షిస్తారని మాయావతి ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో మిశ్రా పాత్ర అత్యంత కీలకం కానుందని ఆమె స్పష్టం చేశారు. దీనికి తోడు, 2027 ఎన్నికల బరిలో నిలిపే బ్రాహ్మణులతో పాటు ఇతర అగ్రవర్ణాల అభ్యర్థులను బీఎస్పీ ఇప్పటి నుంచే ఖరారు చేయడం ప్రారంభించింది. తమ తాజా వ్యూహాలతో ప్రత్యర్థి పార్టీలలో కలవరం మొదలైందని మాయావతి వ్యాఖ్యానించారు. 2007 నాటి "సర్వజన్" (అన్ని వర్గాల హితం) నినాదాన్ని పునరావృతం చేస్తూ, ఈసారి కూడా అగ్రవర్ణాలకు ప్రాధాన్యతనిస్తూ మరిన్ని సీట్లు కేటాయిస్తామని ఆమె హామీ ఇచ్చారు. గతంలో 2007లో "హాథీ నహీ గణేశ్ హై.. బ్రహ్మ, విష్ణు, మహేశ్ హై" అనే వినూత్న నినాదంతో బీఎస్పీ 206 స్థానాలను కైవసం చేసుకుని, 30 శాతం ఓట్ షేర్‌తో అధికార పీఠాన్ని అధిష్టించింది. అయితే, ఆ తదుపరి ఎన్నికల్లో పార్టీ ప్రాబల్యం క్రమంగా క్షీణిస్తూ వచ్చింది. 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం ఒకే ఒక స్థానానికి, 2024 లోక్‌సభ ఎన్నికల్లో సున్నా స్థానాలకు పార్టీ పరిమితమైంది. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని సుమారు 10 శాతం బ్రాహ్మణ ఓటర్లు బీజేపీ వైపు మొగ్గు చూపుతుండగా, మాయావతి అనుసరిస్తున్న ఈ పాత ఫార్ములా ఆమెకు మళ్లీ పూర్వ వైభవాన్ని తెచ్చిపెడుతుందా అనేది వేచి చూడాలి.

## 22ఏ భూ బాధితులకు అండగా బీఆర్ఎస్



హైదరాబాద్: 22ఏ భూ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు హామీ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో 22ఏ నిషేధిత భూ బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం కుట్రతో భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చుతుంది.కష్టాల్లో ఉన్న వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది. బీఆర్ఎస్ లీగల్ సెల్ ఎప్పుడూ అందుబాటులో ఉంటుంది. మీకు అండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందుబాటులో ఉంటారు. మంచి మాటలతో ప్రభుత్వం వినక పోతే ఎలాంటి పోరాటానికి అయినా సిద్ధం.30 ఏళ్ల క్రింద రిజిస్ట్రేషన్ అయితే ఇప్పుడు ఎందుకు ఇబ్బంది అవుతుంది. నిషేధిత జాబితా నుండి తీసేయాలంటే 30 శాతం నుండి 50 శాతం వరకు కమీషన్ తీసుకుంటున్నారని అని చెబుతున్నారు. మంత్రి నిషేధిత జాబితా నుండి తీసేశారు.. ముఖ్యమంత్రి నిషేధిత జాబితాలో పెట్టించారు. ముఖ్యమంత్రి,పొంగులేటికి రియల్ ఎస్టేట్ బాగా తెలిస్తే..బీఆర్ఎస్ నాయకులకు పోరాటాలు తెలుసు.ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదు. భువనగిరిలో 40ఏళ్ల ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. సీఎంకు నాలుగు సార్లు చెప్పారని అన్నారు. ముఖ్యమంత్రి , పొంగులేటికి భరోసా చెయ్యి...అన్ని సజావుగా జరుగుతాయి.ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఎందుకు లంచాలు ఇవ్వాలి. నిషేధిత జాబితాలో పెట్టిన వాటిని వెంటనే తొలగించాలి.ముఖ్యమంత్రికి తెలియకుండా జరిగితే పొంగులేటిని వెంటనే భర్తరఫ్ చేయాలి. 22ఏ నిషేధిత భూముల విషయంలో ఏ1 రేవంత్ రెడ్డి,ఏ2 పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎకరాల్లో కొని గజాల్లో అమ్ముతున్నారని ముఖ్యమంత్రి అంటున్నారు. హిల్ట్ పాలసీతో భూములు పోగొట్టారు.ప్రజలకు నిద్ర లేని రాత్రులు గడుపుతున్నారు. ప్రభుత్వం చేసిన కుట్ర.. వెంటనే సుమోటోగా స్వీకరించి తొలగించాలి. భూ భారతి సైట్ పని చేయడం లేదు. అవసరం అయితే ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిద్దాం'అని పిలుపునిచ్చారు.

# వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మరో రూ.200 కోట్ల పరిహారం

మొదటి పేజి తరువాయి

కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇప్పటికే పలు దఫాలుగా పరిహారం అందించిన ప్రభుత్వం, తాజాగా మరో రూ.200 కోట్ల రూపాయల పరిహారాన్ని విడుదల చేసింది. ఈరోజు శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా నిర్వాసిత కుటుంబాల ప్రతినిధులకు ఈ చెక్కును అందజేశారు. ఈ విడుదలతో కలిపి ఇప్పటివరకు వెలిగొండ నిర్వాసితులకు ప్రభుత్వం రూ.518 కోట్ల మేర పరిహారం అందించినట్లయింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన రైతులు, నిర్వాసితుల త్యాగాలను ప్రభుత్వం ఎన్నటికీ మరవదని స్పష్టం చేశారు. "త్యాగం మీది, వారికి అండగా నిలవాల్సిన బాధ్యత మాది. వెలిగొండ నిర్వాసితులను గతంలో ఆదుకున్నది మా ప్రభుత్వమే, ఇప్పుడు కూడా అండగా నిలుస్తున్నాం. మిగిలిన పరిహారాన్ని కూడా వీలైనంత త్వరగా విడుదల చేస్తాం. మంచి చేసే ప్రభుత్వాలను ప్రజలు గుర్తించాలి" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అండగా నిలిచి, తమకు భరోసా కల్పించడం పట్ల నిర్వాసిత కుటుంబాలు హర్షం వ్యక్తం చేశాయి. ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు తెలిపారు.

రూ.518 కోట్లకు చేరిన పరిహారం

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ముంపునకు గురవుతున్న గ్రామాల్లోని నిర్వాసితులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో భరోసా కల్పిస్తోంది. ఇందులో భాగంగా, సొంతంగా ఇళ్లు నిర్మించుకున్న వారికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) కింద పరిహారం చెల్లిస్తున్నారు. గతంలో 2,557 కుటుంబాలకు ఓటీఎస్ కింద రూ.318 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. తాజాగా మరో 1,600 కుటుంబాలకు రూ.200 కోట్లను అందించింది. దీంతో మొత్తం 4,157 నిర్వాసిత కుటుంబాలకు రూ.518 కోట్ల పరిహారం అందింది. పరిహారంతో పాటు పునరావాసంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. నిర్వాసితుల కోసం మొత్తం 7 పునరావాస కాలనీలను అభివృద్ధి చేస్తుండగా, ఇప్పటికే వేములకోట మినహా మిగిలిన 6 కాలనీలలో మౌలిక సదుపాయాల పనులు పూర్తయ్యాయి. విద్యుత్, తాగునీరు, రోడ్లు వంటి అన్ని వసతులు కల్పించడంతో నిర్వాసిత కుటుంబాలు తమకు కేటాయించిన ఇళ్లకు తరలివెళుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 37 డిగ్రీ కాలేజీలకు కొత్త భవనాలు.. 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలు

అమరావతి: రాష్ట్రంలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇందులో భాగంగా సొంత భవనాలు లేని 37 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తామని విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించామని శాసనసభలో ప్రకటించారు. శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, ప్రస్తుతం ఆ కళాశాలలో విద్యార్థుల సంఖ్య 103కి చేరిందని, కళాశాలకు అవసరమైన భూమి అందుబాటులో ఉందని చెప్పారు. ప్రత్యేక పథకం కింద ఆళ్లగడ్డ కాలేజీకి కొత్త భవనం, ధ్వంసమైన ప్రహరీ గోడ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అవసరమైన టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు ల్యాబ్స్, కంప్యూటర్లు, బెంచీలను ఎమ్మెల్యే కోటా నిధుల (గ్రా4) కింద సమకూర్చుకోవాలని సూచించారు. ఒక్కో డిగ్రీ కళాశాల పూర్తిస్థాయిలో నిర్మించడానికి సుమారు రూ.15 కోట్లు ఖర్చవుతుందని, దశలవారీగా అన్ని కాలేజీలకు మౌలిక వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు.

గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో గ్రంథాలయాల వ్యవస్థను బలోపేతం చేయడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని లోకేశ్ తెలిపారు. కడపలో గ్రంథాలయ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే మాధవీ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, రాబోయే తొమ్మిది నెలల్లో పనులు పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం గ్రంథాలయాలకు చెందాల్సిన సెస్సు నిధులను ట్రెజరీకి మళ్లించిందని, తాము అధికారంలోకి వచ్చాక ఆ నిధులను తిరిగి గ్రంథాలయ శాఖకు అందేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. మంగళగిరిలో కోటి రూపాయలతో ఏర్పాటు చేసిన మోడల్ లైబ్రరీ విజయవంతమైందని, రాత్రి 8 గంటల తర్వాత కూడా 300 మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పూర్వ విద్యార్థులు సీఎస్ఆర్ నిధుల ద్వారా సహకరిస్తే గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేయవచ్చని పిలుపునిచ్చారు.

అమరావతి, విశాఖ, రాయలసీమల్లో భారీ లైబ్రరీలు

అమరావతిలో గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్, తెలుగు కల్చరల్ సెంటర్‌తో అనుసంధానించి దేశంలోనే అత్యుత్తమ సెంట్రల్ లైబ్రరీని నిర్మించనున్నట్లు లోకేశ్ ప్రకటించారు. త్వరలోనే దీని డిజైన్ ఖరారు చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. దీనికి దీటుగా విశాఖపట్నంలోని ఆంధ్రాయూనివర్సిటీ కేంద్రంగా ఒక జోనల్ లైబ్రరీని, రాయలసీమ కేంద్రంగా మరో అత్యాధునిక జోనల్ లైబ్రరీని అన్ని హంగులతో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పుస్తక పఠనం పిల్లల్లో సృజనాత్మకతను పెంచుతుందని, వారిని స్మార్ట్‌ఫోన్లు, ఐప్యాడ్‌లకు దూరం చేయడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# బలూచిస్థాన్‌లో పాక్ దాడులు.. జోక్యం చేసుకోవాలంటూ ట్రంప్‌కు బలోచ్ నేతల లేఖ

ఢిల్లీ: బలూచిస్థాన్‌లో పాకిస్థాన్ సైన్యం ఇటీవల జరిపిన వైమానిక దాడుల ఘటన తీవ్ర రూపం దాల్చుతోంది. ఈ దాడుల్లో 30 మందికి పైగా పౌరులు మరణించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో బలోచ్ అమెరికన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తారా చంద్.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లేఖ రాశారు. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకుని, వాస్తవాలను నిగ్గు తేల్చాలని ఆయన కోరారు. పాకిస్థాన్ దుశ్చర్యలపై అంతర్జాతీయ స్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 12వ తేదీ తెల్లవారుజామున సురబ్ జిల్లాలోని గిదర్ ప్రాంతంలో నివాస గృహాలపై పాకిస్థాన్ వైమానిక దళం విచక్షణారహితంగా బాంబుల వర్షం కురిపించిందని, ఈ ఘటనలో మహిళలు, చిన్నారులతో సహ అనేకమంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని, భారీగా ఆస్తి నష్టం జరిగిందని బలోచ్ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తారా చంద్ రాసిన లేఖలో కీలక అంశాలను ప్రస్తావించారు. "ఈ తీవ్రమైన ఆరోపణలపై మీ ప్రభుత్వం విచారణ జరపాలి. ఈ దాడుల్లో అమెరికాకు చెందిన విమానాలు, ఆయుధాలు, డ్రోన్లు, టెక్నాలజీ లేదా ఇతర సైనిక పరికరాలు ఏమైనా ఉపయోగించారా? అనే విషయాన్ని నిర్ధారించాలి. ఒకవేళ అమెరికా సరఫరా చేసిన ఆయుధాలను దుర్వినియోగం చేసినట్లు ఆధారాలు లభిస్తే, పాకిస్థాన్‌కు అందిస్తున్న సైనిక సహాయంపై సమీక్ష జరపాలి" అని ఆయన కోరారు. అంతేకాకుండా అంతర్జాతీయ మానవతా చట్టాలను ఉల్లంఘించిన ఈ ఘటనపై స్వతంత్ర దర్యాప్తునకు అమెరికా మద్దతు ఇవ్వాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా చూడాలని తారా చంద్ తన లేఖలో విజ్ఞప్తి చేశారు. "అధ్యక్షా.. ప్రపంచంలో ఏ చిన్నారి ప్రాణమైనా ఎంత విలువైందో, బలోచ్ చిన్నారి ప్రాణం కూడా అంతే విలువైంది. సాక్ష్యాలను ముందుగానే నిర్ధారించాలని మేము అమెరికాను కోరడం లేదు. వాస్తవాలను నిగ్గు తేల్చి, పౌరులను రక్షించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మాత్రమే కోరుతున్నాం" అని పేర్కొనడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.

పాక్ వాదనను తిప్పికొట్టిన బలోచ్ సంఘాలు

అయితే, ఈ ఆరోపణలను పాకిస్థాన్ సైన్యానికి చెందిన మీడియా విభాగం ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) గట్టిగా ఖండించింది. ఇది వైమానిక దాడి కాదని, ఓ ఉగ్రవాద సంస్థకు చెందిన వాహనంలో అమర్చిన శక్తిమంతమైన బాంబు అనుకోకుండా పేలిపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని వివరణ ఇచ్చింది. పాక్ సైన్యం ఇచ్చిన ఈ వివరణను బలోచ్ కార్యకర్తలు, మానవ హక్కుల సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఐఎస్‌పీఆర్ ప్రకటన పూర్తిగా 'అబద్ధం, కల్పితం' అని కొట్టిపారేశాయి. పాక్ సైనిక ప్రతినిధి కార్యాలయం వివాదాస్పద సైనిక చర్యల విషయంలో తప్పుడు ప్రకటనలు చేయడంలో పేరుగాంచిందని ప్రముఖ బలోచ్ మానవ హక్కుల కార్యకర్త మీర్ యార్ బలోచ్ 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. "సురబ్ ఊచకోత అనేది ఒక ప్రణాళిక ప్రకారం జరిగిన సామూహిక శిక్ష. పాక్ వైమానిక దళం చీకటి మాటున ఉద్దేశపూర్వకంగా పౌరులనే లక్ష్యంగా చేసుకుని దాడి చేసిందనడానికి స్థానిక ప్రజలే సాక్షులు" అని ఆయన అన్నారు. 'బలోచ్ వాయిస్ ఫర్ జస్టిస్' (బీవీజే) అనే మరో సంస్థ కూడా పాక్ సైన్యం బలూచిస్థాన్‌లో చేస్తున్న 'యుద్ధ నేరాలను' కప్పిపుచ్చుకోవడానికే ఇలాంటి కట్టుకథలు అల్లుతోందని ఆరోపించింది.

## వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు మావే: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: తెలంగాణలోని గీత కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతీ గీత కార్మికుడికి పింఛను అందిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో ఆయన ఈ ప్రకటన చేశారు. గీత కార్మికుల జీవనోపాధిని కాపాడటం తమ ప్రభుత్వ బాధ్యత అని సీఎం స్పష్టం చేశారు. వారి ఉపాధిని పెంచేందుకు ప్రభుత్వ భూములు, కాలువ గట్ల వెంబడి ఈత, తాటి చెట్లను విరివిగా పెంచుతామని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 5 లక్షల పరిహారం అందిస్తోందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ప్రభుత్వం గేదెలు, గొర్రెల పెంపకం వంటి కులవృత్తులను ప్రోత్సహించినట్టే చేసి, వారి పిల్లల చదువులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. తమ ఇందిరమ్మ పాలనలో బహుజనుల పిల్లలు చదువుకుని డాక్టర్లు, లాయర్లు, ఐఏఎస్ అధికారులు కావాలని ప్రోత్సహిస్తున్నామని, ఇదే నిజమైన సామాజిక న్యాయమని పేర్కొన్నారు. కేసీఆర్ చేసింది కుటుంబ న్యాయం అయితే, తాను చేస్తోంది సామాజిక న్యాయం అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి కరవు రావాలని, రైతులు నష్టపోవాలని హరీశ్ రావు కర్ణాటక, తమిళనాడు వెళ్లి క్షుద్ర పూజలు చేస్తున్నారని విమర్శించారు. "క్షుద్ర పూజలు చేసే వారిని చెట్లకు కట్టేసి కొట్టాలి" అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ 117 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ, గౌడ కులస్తులు తమకు పూర్తి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

### పెట్టుబడులే లక్ష్యం.. సీఎం రేవంత్
## 10 రోజుల విదేశీ పర్యటన

హైదరాబాద్: తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించడం, విద్యా రంగంలో అంతర్జాతీయ భాగస్వామ్యాలు కుదుర్చుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. నేటి నుంచి (ఆగస్టు 20) ఆయన యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), అమెరికాలో 10 రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నెల 30న తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు. ఈరోజు (ఆగస్టు 19) ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో పాల్గొననున్న సీఎం, సమావేశం ముగిశాక రాత్రికి ఢిల్లీ నుంచే నేరుగా లండన్‌కు బయలుదేరనున్నారు. ఆగస్టు 20న లండన్‌లో ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ కుమార్తె వివాహ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరవుతారు. పర్యటనలో భాగంగా తొలుత యూకేలో ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, లండన్ యూనివర్సిటీల ప్రతినిధులతో సమావేశమవుతారు. బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్‌ను సందర్శించడంతో పాటు, ఎమిరేట్స్ స్టేడియంలో ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్ ఫుట్‌బాల్ ప్రెజెంటేషన్‌కు హాజరవుతారు. అనంతరం ఆగస్టు 23న అమెరికాకు బయలుదేరి వెళ్తారు. అక్కడ బోస్టన్‌లోని హార్వర్డ్, ఎంఐటీ క్యాంపస్‌లను సందర్శిస్తారు. నార్త్‌ఈస్టర్న్, వర్జీనియా టెక్ యూనివర్సిటీల ప్రతినిధులతోనూ భేటీ అవుతారు. న్యూయార్క్‌లో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నిర్వహించే మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ పర్యటనలో అత్యంత కీలకమైన భాగంగా ఆగస్టు 27, 28 తేదీల్లో గ్లోబల్ సీఈవోలు, వెంచర్ క్యాపిటలిస్టులు, బహుళజాతి సంస్థల అధిపతులతో పారిశ్రామిక రౌండ్‌టేబుల్ సమావేశాలు జరగనున్నాయి. ముఖ్యంగా ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్లు, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడంపై సీఎం దృష్టి సారిస్తారు. వాస్తవానికి ఈ పర్యటనలో చైనా, జర్మనీలను కూడా చేర్చాలని భావించినప్పటికీ, అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో దానిని యూకే, అమెరికాకే పరిమితం చేశారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది.

## కేంద్ర ప్రభుత్వంపై ఖర్గే తీవ్ర విమర్శలు.. విద్యార్థులు, యువత సమస్యలపై సీడబ్ల్యూసీలో కీలక చర్చ



ఢిల్లీ: ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ఉన్నత విద్య సామాన్యులకు భారంగా మారుతోందని, ప్రముఖ విద్యాసంస్థలన్నీ క్రమంగా ఆర్ఎస్ఎస్ వ్యక్తుల చేతుల్లోకి వెళుతున్నాయని ఆయన ఆరోపించారు. చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు పేపర్ లీకేజీలు, రిక్రూట్‌మెంట్ పరీక్షల కుంభకోణాలే స్వాగతం పలుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ, నిర్లక్ష్య వైఖరి వల్ల యువత రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపాల్సిన దుస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా యువత లేవనెత్తిన అసలైన సమస్యలకు సమాధానం చెప్పకుండా తప్పించుకున్నారని ఖర్గే విమర్శించారు. యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ 'విద్య నుంచి ఉపాధి వరకు రోడ్‌మ్యాప్'ను రూపొందించాల్సి ఉందన్నారు. అలాగే అయోధ్య రామాలయం విరాళాల చోరీ వివాదంపై స్పందిస్తూ, నిధుల గోల్‌మాల్‌పై నిష్పాక్షిక విచారణ జరిపించి బాధ్యులను జవాబుదారీ చేయాలని డిమాండ్ చేశారు.

## సామాన్యుల ఆస్తుల రక్షణ బాధ్యత మాది

హైదరాబాద్: రాష్ట్రంలోని సామాన్యుల ఆస్తుల రక్షణ బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదేనని, న్యాయబద్ధమైన భూమిలో ఒక్క అంగుళమూ ఈ ప్రభుత్వం తీసుకోదంటూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. నిషేధిత జాబితాలో చేరిన ప్రైవేటు భూముల విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇప్పటికే పరిష్కార ప్రక్రియ ప్రారంభించినట్లు స్పష్టంచేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో విలేకరులతో మంత్రి మాట్లాడుతూ... "హైకోర్టు ఆదేశాలతో నిషేధిత జాబితా(22ఏ)లో భూములను నిక్షిప్తం చేసే క్రమంలో క్షేత్రస్థాయిలో సాంకేతికంగా పొరపాట్లు జరిగాయి. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సరిదిద్దుతోంది. 24 గంటల్లోనే రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పునరుద్ధరించాం. రెవెన్యూ శాఖ కార్యదర్శి, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ, ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. 15 రోజులపాటు కమిటీ దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తుంది.

వారికి నాకు అదే తేడా... భారాస నేత హరీశ్‌రావు ప్రజల సమస్యను రాజకీయంగా ఉపయోగించుకునేందుకు బురదచల్లుతున్నారు. విమర్శలు చేయడం చాలా సులువు.. బాధ్యత తీసుకోవడం అంత సులువు కాదు. 22ఏ విషయంలో పొరపాటును బహిరంగంగా అంగీకరించి సరిచేస్తున్నాం. పదేళ్ల భారాస పాలనలో ధరణిలో అనేక తప్పులు జరిగాయి. ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. ఏనాడైనా జరిగిన తప్పులకు బాధ్యత తీసుకున్నారా? కనీసం క్షమాపణ చెప్పారా? తప్పులను అంగీకరించే ధైర్యం ఉందా? పదేళ్లు అధికారంలో ఉన్న ఆయనకు ఇప్పటికీ 30% కమీషన్లు ఎందుకు గుర్తుకొస్తున్నాయో ప్రజలకు తెలుసు. భారాస ఏ పద్ధతిలో పాలన సాగించిందో ప్రజలు మరిచిపోలేదు. కాళేశ్వరం ప్రాజెక్టులో చోటుచేసుకున్న పరిణామాలకు హరీశ్ ఏనాడైనా బాధ్యత తీసుకున్నారా? నేను క్షేత్రస్థాయిలో అధికారులు చేసిన పొరపాటు గుర్తించి పరిష్కారం చూపే బాధ్యత తీసుకున్నా. వారికి నాకు అదే తేడా" అని చెప్పారు. భాజపా నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి చేసిన ఆరోపణలపై మంత్రి బదులు ఇస్తూ.. "నాపై ఏదైనా ఆరోపణ చేస్తే ఆధారాలతో మాట్లాడాలి. నేను రెండు దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్నా. ఒక్కరోజులో రూ.వేల కోట్లకు ఎదిగిన వ్యక్తిని కాదు" అని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.230కే సిమెంట్ బస్తా

హైదరాబాద్: ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న పేదలకు ఒక్కో సిమెంట్ బస్తాని రూ.230కే అందించనున్నట్లు రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందుకోసం సిమెంట్ కంపెనీల యాజమాన్యాలు అంగీకరించాయని అన్నారు. సచివాలయంలో సిమెంటు పరిశ్రమల యాజమాన్యాలతో పొంగులేటి సమావేశమై చర్చించారు. "రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. ఇందులో 85% ఇళ్ల శ్లాబులు పూర్తయ్యాయి. రెండో విడతలో నియోజకవర్గానికి 2 వేల ఇళ్ల చొప్పున 2.50లక్షల ఇళ్లను మంజూరు చేశాం. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటిలో నివసించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోంది. ఈ బృహత్తర పథకంలో సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు భాగస్వాములు కావాలి" అని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### ప్రొఫెసర్లు చేయాల్సిన పని కార్మికులతో..
## గ్రూప్-1లో భయంకరమైన అక్రమాలు: చంద్రబాబు

అమరావతి: వైకాపా హయాంలో జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో భయంకరమైన అక్రమాలు జరిగాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుకున్నారని.. పేపర్లను పూర్తిగా అనర్హులతో దిద్దించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్-1 అక్రమాలపై శాసనసభలో జరిగిన చర్చలో సీఎం మాట్లాడారు. "గ్రూప్-1పై నివేదికలు చూస్తే భయంకరమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏపీపీఎస్సీ నియమాలు, నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారు. పేపర్లు దిద్దే బాధ్యతలను ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వడమే తప్పు. ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఆమోదం లేకుండా ఏ పనీ చేయకూడదు. పేపర్లు దిద్దడంలో ప్రతి దశలోనూ నిబంధనలు ఉల్లంఘించారు. యూనివర్సిటీ ప్రొఫెసర్లు చేయాల్సిన పనిని కార్మికులతో చేయించారు. ఈ మెయిల్, గూగుల్ డ్రైవ్, వాట్సప్‌లో వివరాలు షేర్ చేసుకున్నారు. ఇష్టానుసారంగా పేపర్లు దిద్దే అధికారం వీరికి ఎవరిచ్చారు? మార్కులు తగ్గించడం.. పెంచడం ఇష్టం వచ్చినట్లు చేశారు. సీఎం ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌కు సెక్రటరీ పోస్టు ఇచ్చారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ను కట్టడి చేశారు. అభ్యర్థుల ప్రతిభ చూసి ఉద్యోగాలు ఇవ్వలేదు. వ్యవస్థలపై నమ్మకం కోల్పోయేలా ప్రవర్తించారు. తొలుత హైదరాబాద్‌లో, రెండోసారి హాయ్‌లాండ్‌లో పేపర్లు దిద్దించారు. హైదరాబాద్‌లో ఎవాల్యుయేషన్ చేసిన వారిలో 25 మంది అనర్హులు. హాయ్‌లాండ్‌లో ఎవాల్యుయేషన్ చేసిన 66 మందీ అనర్హులే. మాన్యువల్ ఎవాల్యుయేషన్ జరగాలి.. డిజిటల్ మూల్యాంకనం వద్దని హైకోర్టు చెప్పింది. భవన నిర్మాణ కార్మికులు, డ్రైవర్లు, ప్లంబర్లతో పేపర్లు దిద్దించారు. ఫ్రీలాన్సర్ మహంకాళి రఘురామ్‌ను నియమించారు. 166 మందిలో 50 మంది డిగ్రీ లెక్చరర్లను వినియోగించారు. గ్రూప్-1 జవాబు పత్రాల్లో ఫ్లూయిడ్‌తో తప్పులు దిద్దకూడదు. కానీ.. 55 చోట్ల తప్పులు సరిచేశారు. 49వేల డూప్లికేట్ ఓఎంఆర్ స్లిప్పులు ప్రింట్ చేశారు. గ్రూప్-1 పరీక్షలు రాసిన లెక్చరర్‌ను కూడా పేపర్లు దిద్దేందుకు పిలిచారు. కోర్టులను పక్కదారి పట్టించేందుకు అధికారులతో తప్పుడు అఫిడవిట్లు వేయించారు. ఖర్చుల కోసం రూ.1.14 కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలతో సిట్ ఏర్పాటైంది. వైకాపా హయాంలో గ్రూప్-1 నిర్వహణ అతిపెద్ద స్కామ్. ఇలాంటి తప్పులు చేయాలంటే భయపడేలా శిక్షలు ఉండాలి. ఎవరైనా ప్రతిభకు పట్టం కట్టాలి.. పైరవీలకు దూరంగా ఉండాలి. ఇలాంటి తప్పులు ఎందుకు చేశారో సమాధానం చెప్పాలి. చేసింది సరైనదే అని చెప్పే దమ్ము, ధైర్యం వైకాపా నేతలకు ఉందా? ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ప్రతిభావంతులు నష్టపోతారు. తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత మనందరిదీ" అని సీఎం చంద్రబాబు అన్నారు.

# పేద విద్యార్థికి ఆర్థిక సహాయం మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి



గండిపేట్, (లోకల్ గైడ్): ఉన్నత విద్యను అభ్యసించేందుకు పేద విద్యార్థికి ఆర్థిక సహాయాన్ని అందించిన మణికొండ డివిజన్ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అండగా నిలిచి ఉదారతను చాటుకున్నారు. మంగళవారం మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదివిన భార్గవి విద్యార్థి ప్రస్తుతం బీటెక్ మూడో సంవత్సరం చదువుతుంది అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితుల అనుకూలించకపోవడంతో కాలేజ్ ఫీజ్ చెల్లించడం ఆమెకు భారంగా మారింది. చదువు ఆగిపోయే పరిస్థితి ఏర్పడడంతో విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు సహాయం చేయాలని కోరుతూ భార్గవి రామకృష్ణారెడ్డిని కోరగా దీనికి స్పందిస్తూ వెంటనే ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భార్గవి చదువుకు ఎలాంటి ఆటంకం కలుగకూడదని ఉద్దేశంతో కావలసిన ఆర్థిక సహాయాన్ని మీకు అందించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ పేద విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదని ఆయన అన్నారు. అర్హులైన విద్యార్థుల ఉన్నత విద్య కోసం తన వంతు సహకారాన్ని ఎల్లప్పుడు అందిస్తూనే ఉంటానని ఆయన అన్నారు. ఆర్థిక సహాయాన్ని అందించి తన భవిష్యత్తుకు పాటలు వేసిన రామకృష్ణారెడ్డి కి విద్యార్థి భార్గవి అనే కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే రాములన్న భరోసా

**ఫారెస్ట్ అధికారి నవీన్ దశదిన కర్మకు హాజరు.. జమ్ము పార్థివదేహానికి నివాళులు**





ఖమ్మం జిల్లా, కారేపల్లి , ఆగస్టు 19 (లోకల్ గైడ్) : మండలంలోని పలు కుటుంబాలను వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ బుధవారం పరామర్శించి బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. వెంకటీయాతండా గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ బానోత్ దేవుల నాయక్ కుమారుడు, ఫారెస్ట్ అధికారి బానోత్ నవీన్ దశదిన కర్మకు రాములు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నవీన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తండా గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్ పెద్దమ్మ వాంకుడోత్ జమ్ము పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో తాము అండగా ఉంటామని రాములు నాయక్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు నాయకులు, ప్రజాప్రతినిధులు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. బాధిత కుటుంబాల కష్టాల్లో భాగస్వాములై వారికి ధైర్యం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ రైతుబంధు కన్వీనర్ హన్మకొండ రమేష్, మాజీ సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సర్పంచులు అంగోత్ మత్రు, బానోత్ కుమార్ ప్రియాంక, మాజీ సర్పంచులు భూక్య రంగారావు, బానోత్ రాందాస్, కుర్సం సత్యనారాయణ, బానోత్ రాందాస్ సంధ్య, వాంకుడోత్ కృష్ణ, మాజీ ఎంపీటీసీ మూడ్ మోహన్ జ్యోతి, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, నాయకులు బత్తుల శ్రీనివాస్, అడపా పుల్లారావు, కోటప్పారావు, బబ్బుల ఉపేందర్, భూక్య రాంకిషోర్, బానోత్ రాజేష్, బానోత్ కోటి, ధరావత్ వికాస్, వాంకుడోత్ సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం



నారాయణపేట ఆగస్టు 19:ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్స వాన్ని బుధవారం నారా యణపేట జిల్లా కేంద్రం లో ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా జరు పుకున్నారు. ఫోటోగ్రాఫర్ పితామహుడు చార్లెస్ డాగూరే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ సంఘం ఆదేశాను సారం జండా ఆవిష్కరిం చడం జరిగింది, అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సంద ర్భంగా పట్టణ యూనియన్ అధ్యక్షుడు రాజేష్ ఘాట్ మాట్లాడుతూ కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో మాత్రమే అని అన్నారు. మధుర జ్ఞాపకాలను, ప్రకృతి అందాలను, సమాజంలోని మార్పులనను తన కెమె రాతో బంధించేది ఫోటో గ్రాఫర్లని అన్నారు. కార్య క్రమంలో ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శ వినోద్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు రాము సోలాపూర్, బస్వ రాజ్, నాగరాజ్, మనోహర్, శివ శారీ, బండి నాగరాజ్, పుండన్, నందు, రాజు అరవింద్, మోహన్, భాను, స్టిల్ రాజు, సీనియర్, జూనియర్ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## రైతుల సాగునీటి భవిష్యత్‌పై రాందాస్ నాయక్ ప్రత్యేక దృష్టి

**ఇరిగేషన్ శాఖ సమీక్షలో వైరా నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రస్తావన**

**నీటి లభ్యత.. సాగునీటి అవసరాలపై అధికారులతో సమగ్ర చర్చ**



ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 19 (లోకల్ గైడ్) : రైతుల సాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు భవిష్యత్‌లో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక దృష్టి సారించారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొని వైరా నియోజకవర్గానికి సంబంధించిన సాగునీటి సమస్యలు, నీటి వనరుల వినియోగం, భవిష్యత్ అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో రాష్ట్రంలో నీటి లభ్యత, సాగునీటి అవసరాలు, భవిష్యత్‌లో ఎదురయ్యే నీటి కొరతను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గోదావరి, కృష్ణా నదీ జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు అందుబాటులో ఉన్న ప్రతి నీటి వనరును రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా సద్వినియోగం చేసుకునే విధానాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో రైతుల సాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు భవిష్యత్ సాగు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు రూపొందించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా నియోజకవర్గంలో సాగునీటి వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్.. ప్రభుత్వ స్థాయిలో ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని వైరా నియోజకవర్గానికి మరింత సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం పట్ల రైతుల్లో ఆశాభావం వ్యక్తమవుతోంది. రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం.. భవిష్యత్ నీటి అవసరాలకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలనే సేవా దృక్పథంతో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముందుకు సాగుతున్నారని స్థానిక నాయకులు పేర్కొన్నారు.

## విద్యార్థుల బస్సు సౌకర్యం కోసం మంత్రి శ్రీహరి చొరవ



నారాయణపేట ఆగస్టు 19:మక్తల్ నియోజకవర్గంలోని ఉట్కూరు మండలం చిన్న పొర్ల--పెద్దపొర్ల గ్రామాల విద్యార్థులు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడు తున్న విషయాన్ని మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసు కెళ్లారు. విద్యార్థుల ఇబ్బం దులను దృష్టిలో ఉంచుకు న్న మంత్రి వెంటనే ఆర్ టీ సి ఆర్ఎంతో ఫోన్ లో మాట్లాడి అవసరమైన బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నా రని, వారి చదువుకు ఆటం కం కలగకుండా తగిన బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని మంత్రి అధికారు లను ఆదేశించారు. రేపటి లోగా ఇక్కడి విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాల ని ఆర్టీసీ అధికారులకు సూచించారు. విద్యార్థుల సమస్యను వెంటనే పరి ష్కరించేందుకు ఆర్. ఎం తో మాట్లాడిన మంత్రి శ్రీహరి చొరవపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## చిన్నపొర్ల పాఠశాలను ఆక స్మికంగా తనిఖీ చేసిన మంత్రి శ్రీహరి



నారాయణపేట ఆగస్టు 19:మక్తల్ నియోజకవర్గం ఉట్కూరు మండలం చిన్నపొర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి బుధ వారం ఆక స్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యా ర్థులకు అందుతున్న విద్యా బోధన, మౌలిక వసతులు, పాఠశాల పరిసరాలను పరి శీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మంత్రి నేరు గా మాట్లాడి వారి చదువు కు సంబంధించిన విషయా లను అడిగి తెలుసుకున్నా రు. ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిం చడంతో పాటు వారి విద్యా ప్రగతిపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించి, విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి తేలియజేశారు. విద్యార్థుల సమస్యలను ఎప్పటిక ప్పుడు గుర్తించి పరిష్కరిం చేందుకు అధికారులు, ఉపాధ్యాయులు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. వర్షాకాలంలో చిన్నపొర్ల - పెద్ద పొర్ల గ్రామా ల మధ్య రాకపోకలు ఇబ్బంది అవుతున్నాయన్న ఉద్దేశ్యం తో ఇరు గ్రామాల మధ్య వంతెనను నిర్మించా మని మంత్రి విద్యార్థులకు తెలిపారు.

## స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నిర్ణయాలు.

**నియోజకవర్గం దాటి బెల్ట్ షాపుల నిర్మూలన దిశగా కదులుతున్న పల్లెలు.**

**గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణం పెంపొందించాలంటే బెల్ట్ షాపులను అరికట్టాలంటూ ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్న పంచాయతీలు.**



తెలంగాణ లోకల్ గైడ్. ఆగస్టు 19 .మునుగోడు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకుంటూ నియోజవకవర్గంలో అమలుపరుస్తున్న తీరును స్ఫూర్తిని ఇతర నియోజవకర్గ పల్లెలు కూడా అమలులోకి తీసుకొస్తున్నాయి. ఇప్పటికే మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా బెల్ట్ షాపుల నిర్మూలన కార్యక్రమం చాలా కఠినంగా అమలవుతోంది.. బెల్ట్ షాపులు లేకపోవడంతో మునుగోడు నియోజకవర్గ గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంది క్రైమ్ రేట్ తగ్గిందని నివేదికలు చెబుతున్నాయి. రాజ్ గోపాల్ రెడ్డి స్ఫూర్తితో ఇప్పటికే నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల మండలం తాళ్ల వెల్లెంల, ఏపూర్, పెద్దకాపర్తి, పేరేపల్లి గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్మూలనకు పంచాయతీలు తీర్మానాలు చేసి అమలుపరుస్తుండగా..నల్గొండ నియోజకవర్గంలోని కనగల్ మండల కేంద్ర గ్రామపంచాయతీ కూడా బెల్ట్ షాపుల నిర్మూలకు తీర్మానం చేసింది..కనగల్ మండల కేంద్రంలో బెల్ట్ షాపులు నిర్వహించకూడదని ఒకవేళ తీర్మానాన్ని ఉల్లంఘిస్తే 50 వేల జరిమానా విధిస్తామంటూ తీర్మానంలో పేర్కొన్నారు. ప్రతి పక్ష ఎమ్మెల్యే గా ఉన్నపుడే బెల్ట్ షాపుల నిర్మూలన నిర్ణయం. 2018 లో ఎమ్మెల్యేగా గెలిచినపుడే రాజ్ గోపాల్ రెడ్డి గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్మూలించాలని పిలుపునిచ్చారు. నిర్మూలించిన గ్రామాలకు అభివృద్ధి నిదులను ఇస్తానని మాటిచ్చారు...నారాయణ్ పూర్ మండలం అల్లందేవిచెరువు టీఆర్ఎస్ సర్పంచి బెల్ట్ షాపులను నిర్మూలిస్తే తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద 6 లక్షల రూపాయలు అభివృద్ధికి నిదులు ఇచ్చారు...అపుడు ప్రతిపక్షంలో ఉండడం వల్ల రాజ్ గోపాల్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలు అమలుకాలేక పోయాయి. 2023 లో తిరిగి ఎమ్మెల్యే గా గెలవడం ప్రజాప్రభుత్వం అదికారంలోకి రావడంతో తన నిర్ణయాన్ని అమలులోకి తీసుకొచ్చాడు. అమలు ఫలితంగా మునుగోడు నియోజకవర్గ గ్రామాలలో వస్తున్న ఫలితాలతో పక్క నియోజకవర్గ పల్లెల్లోని ప్రజలు కూడా బెల్ట్ షాపులను మూసివేసే దిశగా ముందుకుసాగుతున్నారు..మునుగోడు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని పల్లెలు బెల్ట్ షాపుల నిర్మూలనకు శ్రీకారం చుడుతున్నాయి

# ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను కాపాడాలి ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టాలి



### జీవో 97ను రద్దు చేయాలి.. ఎస్‌బీటీఈటీని బలోపేతం చేయాలి

### పేద విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు దూరం చేయొద్దు: పీవైఎల్ రాష్ట్ర నాయకులు

### భూక్య శివ నాయక్

ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 19 (లోకల్ గైడ్) : తెలంగాణలో ప్రభుత్వ పాలిటెక్నికల్ విద్యను పరిరక్షించి, బలోపేతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర నాయకులు భూక్య శివ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కారేపల్లి మండల పరిధిలోని ఎస్సీ హాస్టల్‌లో సెల్ఫ్ మేనేజ్‌మెంట్ విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భూక్య శివ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం ప్రైవేటీకరణ, పీపీపీ విధానాల వైపు తీసుకెళ్లడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్య దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

**జీవో 97ను రద్దు చేయాలి :**

జీవో ఎంఎస్ నంబర్ 97/2026లో పాలిటెక్నికల్ విద్యకు సంబంధించిన అంశాలను ప్రభుత్వం బహిర్గతం చేసి విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలో విలీనం చేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను పీపీపీ, ప్రైవేటీకరణ విధానాలకు అప్పగించే చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు.

**లాటరల్ ఎంట్రీ అవకాశాలు కోల్పోయే ప్రమాదం :**

పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యలోకి ప్రవేశించేందుకు ఉన్న లాటరల్ ఎంట్రీ వంటి అవకాశాలను కాపాడాలని శివ నాయక్ కోరారు. ప్రస్తుత విధానాల వల్ల పేద విద్యార్థులు ఉన్నత విద్యలోకి ప్రవేశించే అవకాశాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడకూడదన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

**ఎస్‌బీటీఈటీని బలోపేతం చేయాలి :**

రాష్ట్రంలో పాలిటెక్నికల్ విద్యను పర్యవేక్షించే స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌బీటీఈటీ) కీలకమైన సంస్థ అని, దాని పాత్రను కొనసాగిస్తూ మరింత బలోపేతం చేయాలని పీవైఎల్ తరఫున డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను ఎస్‌బీటీఈటీ పరిధిలోనే కొనసాగించాలని కోరారు. అలాగే ప్రభుత్వం తీసుకురానున్న శక్తి (షాక్తి) పాలసీ వల్ల విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడకుండా స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించడమే కాకుండా ఉన్నత విద్యలోకి వెళ్లేందుకు అవసరమైన అన్ని అవకాశాలను ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న జీవో నంబర్ 97ను తక్షణమే వెనక్కి తీసుకుని రద్దు చేయాలని, ప్రభుత్వ పాలిటెక్నికల్ విద్యను పరిరక్షిస్తూ ఎస్‌బీటీఈటీని మరింత బలోపేతం చేయాలని పీవైఎల్ రాష్ట్ర నాయకులు భూక్య శివ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: అలకమల్ల రెంరెడ్డి



# నవీన్ నాయక్ సేవలు చిరస్మరణీయం

ఎఫ్‌బీవో బానోత్ నవీన్ నాయక్ దశదిన కర్మకు ఘనంగా నివాళులుచిత్రపటానికి పూలమాలలు వేసి

నివాళులర్పించిన టీజీటీజీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, ఎంఈఓ జయరాజ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి , ఆగస్టు 19 (లోకల్ గైడ్) : విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్‌బీవో) బానోత్ నవీన్ నాయక్ దశదిన కర్మ కార్యక్రమాన్ని గిద్దవారిగూడెం, వెంకట్య తండా గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు ప్రముఖులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి హాజరైన టీజీటీజీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, సింగరేణి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజ్‌లు నవీన్ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ నాయక్ సేవలను స్మరించుకుంటూ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ఆయన మృతి తీవ్ర విషాదకరమని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని నవీన్ నాయక్‌కు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారి దుఃఖంలో భాగస్వాములయ్యారు. నవీన్ నాయక్ అకాల మరణం కుటుంబానికే కాకుండా ఆయనను అభిమానించే ప్రతి ఒక్కరికీ తీరని లోటని పలువురు పేర్కొన్నారు.

# కళాకారుడికి అండగా.. మానవత్వానికి దర్పణంగా!

ప్రజా గాయకుడు నాగేంద్రకు ఫోటోగ్రఫీ పరికరాల వితరణ

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా చేయూతనిచ్చిన దిశ విలేకరి బోడ అశోక్ నాయక్

కళాకారుడిని ఘనంగా సన్మానించిన కారేపల్లి ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 19 (లోకల్ గైడ్) : కళాకారులను ప్రోత్సహించడం, ప్రతిభకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని చాటుతూ దిశ విలేకరి బోడ అశోక్ నాయక్ మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజా గాయకుడు నాగేంద్రబాబుకు ఆయన ఫోటోగ్రఫీకి సంబంధించిన పరికరాలను వితరణగా అందజేశారు. నాగేంద్రబాబు తన పాటల రచన, సంగీత సాధనకు వినియోగించుకునేందుకు అవసరమైన లైటింగ్ స్టాండ్, మౌత్‌కు సంబంధించిన ఇతర పరికరాలను బోడ అశోక్ నాయక్ అందించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కళపై ఉన్న ఆసక్తితో ముందుకు సాగుతున్న కళాకారుడికి తన వంతు సహకారం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కారేపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు నాగేంద్రబాబును ఘనంగా సన్మానించారు. సీనియర్ జర్నలిస్టులు వార్త వెంకటేశ్వర్లు, సాక్షి పాలిక శ్రీనివాస్ చేతుల మీదుగా ఫోటోగ్రఫీ పరికరాలను నాగేంద్రబాబుకు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ కేవలం ఒక దృశ్యాన్ని కెమెరాలో బంధించడం మాత్రమే కాదని, కాలాన్ని, చరిత్రను, మన జ్ఞాపకాలను భద్రపరిచే శక్తివంతమైన కళ అని అన్నారు. ఒక్క ఫోటో ఎన్నో మాటలను చెప్పగలదని, సమాజంలో చోటుచేసుకునే కీలక ఘటనలకు ఫోటో శాశ్వత సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఒక సేవా కార్యక్రమంగా మలిచి ప్రజా గాయకుడు నాగేంద్రకు అవసరమైన పరికరాలను అందించడం ద్వారా బోడ అశోక్ నాయక్ తనలోని మానవత్వాన్ని చాటుకున్నారని అభినందించారు. కళాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులు, పలువురు కళాకారులు, స్థానికులు పాల్గొని నాగేంద్రబాబుకు అభినందనలు తెలిపారు.

# మొదటి స్టేట్ లెవల్ కరాటే టోర్నమెంట్ కొందుర్గ్ మండల కేంద్రంలో

నిర్వాహకులు 6 వ డాన్ ఇన్స్ట్రక్టర్ జిల్లెళ్ళ రమేష్

కర పత్రాన్ని విడుదల చేసిన మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్

గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్..



లోకల్ గైడ్ న్యూస్ 19 కొందుర్గ్...కొందుర్గ్ మండల కేంద్రంలోని స్థానిక జి యం మినీ సెలబ్రేషన్ హాల్లో రాష్ట్ర స్థాయి మొదటి కరాటే న్యూ మాక్స్ కుంఫూ పోటీలకు సంబంధించిన కర పత్రాలను విడుదల చేశారు జి యం ఆర్ సెలెబ్రేషన్ హాల్లో వచ్చే నవంబర్ నెల 15 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల.వరకు కరాటే న్యూ మాక్స్ కుంఫూ పోటీలు నిర్వహించ బడునని నిర్వాహకుకు తెలిపారు ఈ పోటీలకు దాదాపు ముప్పై జిల్లాల నుండి ఒక వెయ్యి కి పై గా విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు ...ఈ కార్యక్రమం లో కొందుర్గు గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ మండల మాజీ వైస్ ఎం పిపి రాజేష్ పటేల్ మండల కుంగ్ ఫూ అధ్యక్షులు శ్రీ శివ కుమార్ రెడ్డ్ మాస్టర్ జపాన్ షాటోఖాన్ కరాటే అసోసియేషన్ అఫ్ ఇండియా పౌండర్ అండ్ చీఫ్ డైరెక్టర్ మాస్టర్ కాజాపాషా కుంగ్ ఫూ తెలంగాణ చీఫ్‌ఇన్స్ట్రక్టర్ రమేష్ ఉప సర్పంచ్ చంద్రశేఖర్‌లిమరియు రాష్ట్ర బీసీ సంఘం విజయ్ వార్డు మెంబర్స్ వాసూరి శ్రీను శ్రీకాంత్ నర్సింలు ముత్యాలు అలాగే కారుకొండ యాదగిరి పద్మారావు రమేష్ మాస్టర్స్ బాల్రాజ్ రాజు ప్రభు సురేష్ గణేష్ కరుణాకర్ మాస్టర్ నందు పాల్గొనడం జరిగింది అని రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు

# 50 రోజులకు చేరిన లయన్స్ క్లబ్ 'అన్నదానం'




నారాయణపేట, ఆగస్టు 19 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యం లో ఏడాది పాటు నిర్వహి స్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం టి పిసిసి సభ్యుడు చిట్టెం అభిజయ్ రెడ్డి నారాయణపేట పట్టణంలోని మార్కెట్ యార్డులో రైతులకు లయన్స్ క్లబ్ అధ్య క్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో 350 మందికి అన్నదానం చేశారు. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి అండ గా నిలవడం,సామాజిక బాధ్యతగాభావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణభటాడ్,భీమ్ చందర్ గౌడ్,ఆంజనేయులు,చక్రవర్తి,కృష్ణమూర్తి,కన్నా జగదీష్, శ్రీనివాస్ లాహోటి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్

హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజాపాలన కార్యక్రమానికి ముందస్తు ఏర్పాట్లు




సిద్దిపేట, ఆగస్టు 19( లోకల్ గైడ్):హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ, అక్కన్నపేట, హుస్నాబాద్ మండలాల గ్రామాల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించనున్న "పల్లె పల్లెకు పొన్నమన్న.. పల్లె పల్లెలో ప్రజాపాలన" కార్యక్రమానికి ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జూమ్ సమావేశం ద్వారా సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రామాల్లో ప్రజలను నేరుగా కలిసి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై లబ్ధిదారుల వివరాలను తెలుసుకోవడంతో పాటు ప్రజల సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు.ప్రతి గ్రామపంచాయతీలో సభ నిర్వహణకు టెంట్, కుర్చీలు, సౌండ్ సిస్టమ్ తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. గ్రామసభలో ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను శాఖల వారీగా నమోదు చేసి, ఏ స్థాయిలో పరిష్కరించవచ్చో వివరాలతో రికార్డు, ఫైలింగ్ నిర్వహించాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల చేర్పులు, గ్యాస్ సబ్సిడీ, సన్నబియ్యం పంపిణీ, సన్నవడ్ల బోనస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు బీమా,కల్యాణలక్ష్మి--షాదీముబారక్, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ తదితర సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలతో జాబితాలు సిద్ధం చేసి గ్రామసభలో అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.అలాగే గ్రామాల్లో శాఖల వారీగా మంజూరైన అభివృద్ధి పనులు, వాటి పురోగతిపై సమీక్ష నిర్వహించనున్నందున ప్రతి పనికి నిర్దిష్ట కాలపరిమితి నిర్ణయించి, ఆ గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి గ్రామాల ప్రాధాన్య సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు.పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య, వారికి అందుతున్న పౌష్టికాహారం తదితర అంశాలపై పూర్తి సమాచారం అధికారుల వద్ద సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. గ్రామసభల్లో వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీ తదితర శాఖల వారీగా దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి ప్రతి గ్రామంలో కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



# టి ఆర్ ఎస్ రాష్ట్ర సమావే శంలో పాల్గొన్న పేట జిల్లా నాయకులు




నారాయణపేట ఆగస్టు 19: హైదరాబాద్ లో బుధవారం టి ఆర్ ఎస్ రాష్ట్ర అధినేత్రి కే.కవిత నేతృత్వంలో జరిగిన తెలంగాణ రక్షణ సేన పార్టీ ఇంచార్జి ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నారాయణపేట జిల్లా అధ్యక్షుడు,నారాయణపేట నియోజక వర్గం ఇంఛార్జి గవినోళ్ల శ్రీనివాస్, దామర్ గిద్ద మండల పార్టీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, జిల్లా నాయకులు కంసన్ పల్లి గోవిందప్పలు పాల్గొని జిల్లాలో పార్టీ సంస్థాగత వివరాలు కవితకు వివరించారు.

# ఆమనగల్లు లో ఘనంగా 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

"ఒక్క ఫోటో... ఒక జ్ఞాపకం మాత్రమే కాదు, ఒక తరం చరిత్రకు సాక్ష్యం."

మధురస్మృతుల ను చరిత్రలో శాశ్వతంగా నిలిపేది ఫోటోగ్రఫీయే : అధ్యక్షుడు కాడిగె సత్యం




లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 19:రంగారెడ్డి జిల్లాఆమనగల్లు మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రూపొందించిన పతాకాన్ని ఆవిష్కరించి ఎగురవేశారు.అనంతరం ఫోటోగ్రఫీ అభివృద్ధికి విశేష కృషి చేసిన లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఫోటోగ్రఫీ రంగానికి డాగురె చేసిన సేవలను ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాడిగె సత్యం మాట్లాడుతూ.. మన జీవితంలో చోటుచేసుకునే ఎన్నో మధురమైన క్షణాలను భవిష్యత్ తరాలకు అందించే గొప్ప సాధనం ఫోటోగ్రఫీ అని అన్నారు. "మధురస్మృతుల ను చరిత్రలో శాశ్వతంగా నిలిపేది ఫోటోనే" అని పేర్కొన్నారు. కాలం గడిచినా ఒక ఫోటో ఆ నాటి జ్ఞాపకాలను కళ్లముందు నిలిపి, మన అనుభూతులను పదిలంగా ఉంచుతుందని తెలిపారు.ప్రస్తుత కాలంలో ఫోటోగ్రఫీ




సాంకేతికత ఎంతో అభివృద్ధి చెందిందని, కెమెరాలతో పాటు మొబైల్ ఫోన్లు కూడా ప్రతి ఒక్కరి జీవితంలో భాగమయ్యాయని అన్నారు. అయితే ఒక మంచి ఫోటో వెనుక ఫోటో గ్రాఫర్ యొక్క నైపుణ్యం, సృజనాత్మకత, సమయస్ఫూర్తి ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కాడిగె సత్యం, ప్రధాన కార్యదర్శి జావీద్, కోశాధికారి ఎం. వెంకటేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి దుడ్డు శ్రీశైలం యాదవ్ పాటు పాషా, అలీమ్, వెంకటేష్, బిక్కు, రఫీ, నాజర్, గణేష్, జబ్బార్, కాలె శివ, ఎం. మహేష్, పి. శేఖర్, కలీం, శ్రీకాంత్, ఫారిద్ తదితర ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో, వీడియో గ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

ఒక ఫోటో క్షణాన్ని మాత్రమే కాదు.. ఒక కాలాన్ని, ఒక సంఘటనను, ఒక తరానికి సంబంధించిన జ్ఞాపకాన్ని చరిత్రలో నిలిపే శక్తి కలిగి ఉంటుంది.

నైపుణ్య శిక్షణకు ఐక్యత ఫౌండేషన్ హామీ



లోకల్ గైడ్, ఆమనగల్లు, ఆగస్టు 19:ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని ఫోటో, వీడియో గ్రాఫర్లకు శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, బీజేపీ నాయకులు, మాజీ జాతీయ ఓబీసీ సభ్యులు తల్లోజు ఆచారి శుభాకాంక్షలు తెలిపారు. ఆగస్టు 19న ప్రపంచవ్యాప్తంగా ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. "ఒక ఫోటో సకల సందేశాల సమాహారం.. తరతరాల జ్ఞాపకాల భాండాగారం" అని పేర్కొన్నారు. కెమెరా కంటితో ప్రపంచాన్ని చూస్తూ, ఒక్క క్లిక్‌తో విలువైన క్షణాలను శాశ్వతంగా నిలిపే ఫోటోగ్రాఫర్ల సేవలు అభినందనీయమన్నారు. సమాజంలో జరిగే సంఘటనలను, ప్రజల కష్టసుఖాలను ప్రపంచానికి చాటిచెప్పడంలో ఫోటోగ్రాఫర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఫోటోగ్రఫీ రంగం ఆవిర్భావం నుంచి నేటి ఆధునిక డిజిటల్ యుగం వరకు అనేక సాంకేతిక మార్పులకు లోనైందన్నారు. కెమెరా ఫోటోగ్రఫీతో పాటు వీడియో గ్రాఫీ, డ్రోన్ ఫోటోగ్రఫీ, సినిమాటోగ్రఫీ, ఫోటో--వీడియో ఎడిటింగ్, గ్రాఫిక్ డిజైనింగ్, సామాజిక మాధ్యమాల కంటెంట్ సృష్టి వంటి అనేక విభాగాలుగా ఈ రంగం విస్తరించిందని తెలిపారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో కెమెరా వినియోగంతో పాటు ఆధునిక సాఫ్ట్‌వేర్, ఎడిటింగ్, డిజైనింగ్, వీడియో ప్రొడక్షన్ వంటి నైపుణ్యాలపై పట్టు సాధించడం అత్యవసరమని అన్నారు. ఈ నేపథ్యంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి, పరిసర ప్రాంతాల ఫోటో, వీడియో గ్రాఫర్ల కోసం త్వరలో ఉచిత నైపుణ్య శిక్షణా కోర్సును ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.ఈ శిక్షణలో ఫోటో ఎడిటింగ్, వీడియో ఎడిటింగ్, గ్రాఫిక్ డిజైనింగ్, కలర్ గ్రేడింగ్, సినిమాటోగ్రఫీ, డిజిటల్ కంటెంట్ క్రియేషన్ తదితర అంశాలపై నిపుణుల ద్వారా ప్రాక్టికల్ శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణకు అవసరమైన ఆధునిక సాఫ్ట్‌వేర్‌ను సమకూర్చడంతో పాటు, ఫోటోగ్రాఫర్లు తమ వృత్తిలో మరింత రాణించి ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంచుకునేలా కార్యక్రమాన్ని రూపొందిస్తామని హామీ ఇచ్చారు."కాలంతో పాటు సాంకేతికత మారుతోంది.. సాంకేతికతకు అనుగుణంగా మన నైపుణ్యాలను కూడా పెంచుకోవాలి. ఫోటోగ్రఫీని వృత్తిగా కొనసాగిస్తున్న వారికి ఆధునిక నైపుణ్యాలను అందించి, వారి వృత్తిపరమైన అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తాను" అని రాఘవేందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా తల్లోజు ఆచారి సైతం ఫోటోగ్రాఫర్లు సమాజంలో నిర్వహిస్తున్న సేవలను అభినందిస్తూ, ప్రతి ముఖ్య సంఘటనను ప్రజల ముందుకు తీసుకురావడంలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని యువ ఫోటోగ్రాఫర్లు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.కల్వకుర్తి పట్టణంలోని లయన్స్ క్లబ్ భవన్‌లో కల్వకుర్తి డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో నాయకులు ఫోటో, వీడియో గ్రాఫర్లతో ముచ్చటించి, వారి వృత్తిపరమైన సమస్యలు, అవసరాలపై చర్చించారు.కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ . వివిధ మండలాల అధ్యక్షులు, ప్రతినిధులు, సభ్యులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బీమా పథకాలను కొనసాగించాలి చర్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా



చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బీమా పథకాలను రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు చర్ల మండల బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మహాధర్నా నిర్వహించారు. భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో చర్ల ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్, దొడ్డి తాతారావు మాట్లాడుతూ.. పేద ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను, రైతు కుటుంబాలకు అండగా నిలుస్తున్న రైతు బీమా పథకాన్ని నిరంతరం కొనసాగించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలని, పేదల సంక్షేమ పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని కోరారు. ఆడబిడ్డలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ నిలుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో-కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు, పార్టీ సీనియర్ నాయకులు తోటపల్లి మాధవరావు, పెద్ద బుజ్జి, గొర్ల రాజబాబు, జోగిరాజు, కుదునూరు రాము, దినసరపు భాస్కర్‌రెడ్డి, పంజా రాజు, కాకి అనిల్, గోరింట్ల వెంకటేశ్వరరావు, కొంబత్తిని రాము, బొజ్జ సాయి, ప్రణయ్ (బాచి), అంబోజి సతీష్, కుప్పాల నిరంజన్, కుప్పాల సౌజన్య, బేతంచర్ల నర్సవేణి, ఉప్పరిగూడెం సర్పంచ్ సోయం నాగలక్ష్మి, పెద్ద ముసిలేరు సర్పంచ్ బెండబోయిన సుహాసిని, కుదునూరు సర్పంచ్ కుంజా కమల, కట్టం కన్నారావు, కారం కన్నారావు, సాదిక్, తెల్లం లక్ష్మీనారాయణ, సింగ సంతోష్, పాసిగంటి సంతోష్, సంతపూరి సతీష్, సృజన్, కుక్కడపు సాయి, మామిడి రాజు, తడికల చంద్రశేఖర్, కొంగూరి సోమరాజు, బట్ట కొమరయ్య, గుమ్మల నరేంద్రతో పాటు పార్టీ నాయకులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మీ పై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలి బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య



నారాయణపేట ఆగస్టు 19: రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం అమలు పై క్లారిటీ ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర నాయకులు బి.కొండయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఇటీవల నిరుపేద కుటుంబాల్లో వివాహాలు జరిగిన అనంతరం, అర్హులైన వారు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు, ఈ పథకాలపై కోర్టు స్టే ఉందని, నిధుల విడుదలలో జాప్యం జరుగుతోందని అధికారుల నుండి సమాచారం అందుతోందన్నారు.దీంతో పేద కుటుంబాల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. మక్తల్ కు వస్తున్న మంత్రులు ఈ విషయంపై ప్రభుత్వం వైఖరి ఏమిటో ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కొండయ్య డిమాండ్ చేశారు. కళ్యా ణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై ఉన్న కోర్టు స్టే ఎత్తివేతకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుం దా? లేదా? అనే విషయా న్ని ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా తెలియజేయా లని అన్నారు.కోర్టు ప్రభు త్వం తరపున కౌంటర్ దాఖలు చేసేందుకు నెల రోజుల గడువు ఇచ్చినప్ప టికీ, ఇప్పటివరకు కౌంటర్ ఎందుకు దాఖలు చేయలే దు అనీ ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం తాను ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అటకెక్కించడానికి కుట్ర పన్నుతున్నదనీ విమ ర్శించారు.ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరం గా విఫలమైందనీ విమ ర్శించారు. పేదల సంక్షేమా నికి సంబంధించిన పథకాల విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోక పోవడం పట్ల ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.అర్హులైన పేద కుటుంబా లకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సహాయం ఎప్పుడు అందిస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.అర్హులైన ఒక్క కుటుంబం కూడా నష్ట పోకుండా, వీలైనంత త్వర గా కోర్టు స్టే తొలగించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసి, పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేసి లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించాలని కొండయ్య డిమాండ్ చేశా రు.లేకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరిం చారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# పెద్దేముల్‌లో ముసాయిదా ఓటర్ జాబితా ప్రదర్శన.

- మృతులు, డబుల్ ఓట్లు, ఇతర ప్రాంతాలకు మారిన వారి ఓట్లు తొలగింపు
- అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి
- మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం
- పంచాయతీ కార్యదర్శి లాలప్ప.



లోకల్ గైడ్ / తాండూర్: పెద్దేముల్ గ్రామపంచాయతీ పరిధిలో ఐదు బూతులకు సంబంధించి ముసాయిదా ఓటర్ జాబితాను బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ప్రజల పరిశీలన కోసం ప్రదర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ డివై నరసింహులు, పంచాయతీ కార్యదర్శి లాలప్ప మాట్లాడుతూ.. ముసాయిదా ఓటర్ జాబితా పరిశీలనలో భాగంగా, మృతుల పేర్లు, డబుల్ ఓట్లు, ఇతర ప్రాంతాలకు ఓటు మార్పిడి చేసుకున్న వారి పేర్లకు సంబంధించిన సుమారు 900 ఓట్లను తొలగించినట్లు తెలిపారు.కాగా ఓటర్లు తమ పేరు, కుటుంబ సభ్యుల పేర్లు, చిరునామా తదితర వివరాలను జాబితాలో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు.ఎవరైనా అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా లేదా ఇతర అభ్యంతరాలు, సమస్యలు ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.అదేవిధంగా ఇంకా ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే...ఓటర్ జాబితాలో అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు చేసుకునేందుకు అవకాశం ఉందని పంచాయతీ కార్యదర్శి లాలప్ప తెలిపారు. అంతేకాకుండా అర్హత కలిగిన కొత్త ఓటర్లు తమ పేర్లను ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.కావునప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముసాయిదా ఓటర్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు నిర్ణీత గడువులోగా సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ఆడపిల్లల భద్రతే సీటీం లక్ష్యం.

## - విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి.

- మత్తుకు బానిసై ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దు.
- తాండూర్ నియోజకవర్గ సిటీం ఇన్చార్జి నారాయణ.
- తాండూర్ పీపుల్స్ కాలేజీలో అవగాహన కార్యక్రమం.




లోకల్ గైడ్/తాండూర్: ఆడపిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడమే సీటీం ప్రధాన లక్ష్యమని సీటీం తాండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నారాయణ అన్నారు. బుధవారం తాండూర్ పీపుల్స్ కాలేజీలో విద్యార్థినుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ నేపథ్యంలో విద్యార్థినులకు మహిళల భద్రత, అప్రమత్తత, ఆపద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా వెంటనే కుటుంబ సభ్యులు, కళాశాల సిబ్బంది లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.అదేవిధంగా తమ చుట్టూ జరిగే పరిణామాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, బాలికల భద్రత కోసం అందరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. సీటీం ఆధ్వర్యంలో విద్యార్థులు, మహిళలకు భద్రతపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.కాగా ఆడపిల్లలకు అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. ఇందుకు కళాశాల యాజమాన్యం, సిబ్బంది కూడా విద్యార్థినుల భద్రతకు సహకరించాలని కోరారు.

## కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

**వ్యవసాయ విస్తరణ నిర్వహణ సంస్థలో ఆవుల శివ ప్రసాద్‌కు కాంస్య పతకం**




చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :వ్యవసాయ రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన చర్లకు చెందిన ఆవుల శివ ప్రసాద్‌కు ప్రతిష్ఠాత్మకమైన కాంస్య పతకం లభించింది. హైదరాబాద్‌లోని జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యవసాయ ఇన్‌పుట్ డీలర్ల కోసం వ్యవసాయ విస్తరణ సేవల డిప్లొమా కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఆయనకు ఈ పురస్కారం దక్కింది. వ్యవసాయ విస్తరణ సేవలు, ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల శాస్త్రీయ వినియోగం తదితర అంశాలపై నిర్వహించిన శిక్షణలో శివ ప్రసాద్ ఎంతో ఆసక్తి, చురుకుదనం, ప్రతిభతో పాల్గొన్నారు. శిక్షణలో కనబరిచిన ఉత్తమ పనితీరుకు గుర్తింపుగా ఆయనకు కాంస్య పతకాన్ని అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవుల శివ ప్రసాద్ కాంస్య పతకాన్ని అందుకున్నారు. ఈ పురస్కారం తనకు ఎంతో ఆనందంతో పాటు మరింత బాధ్యతను కలిగించిందని ఆయన తెలిపారు. జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వహణ సంస్థలో పొందిన శిక్షణ ద్వారా వ్యవసాయ రంగంలోని ఆధునిక అంశాలపై మరింత అవగాహన పెరిగిందని, తాను పొందిన జ్ఞానాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా వినియోగిస్తూ వ్యవసాయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శివ ప్రసాద్ పేర్కొన్నారు. ఆవుల శివ ప్రసాద్‌కు కాంస్య పతకం లభించడంపై కుటుంబ సభ్యులు, మిత్రులు, సహచరులు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం చర్ల ప్రాంతానికి, ముఖ్యంగా వ్యవసాయ రంగానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

# సకాలంలో విధులకు హాజరు కాకపోతే చర్యలు డి ఎం ఎచ్ ఓ



నారాయణపేట ఆగస్టు 19:వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కాకపోతే చర్యలు తప్పవనీ జిల్లా వైద్య అధికారి జయ చంద్రమోహన్ స్పష్టం చేశారు.బుధవారం ఆయన దామరగిద్ద ప్రాధమిక ఆరో గ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం లో ఈ డి డి క్యాలెం డర్, ఏ ఎం సి రిజిష్టర్, వ్యాధి నిరోధక టీకాల దస్త్రాలు, ఔషదదస్త్రాలు పరిశీలించారు. సిబ్బంది అందరు సమయపాలన పాటించి విధులు నిర్వహిం చాలనిహెచ్చరించారు, అలాగే కనుకుర్తి,ఉపకేంద్రం సందర్శించి ఇమ్యునైజేషన్ యాక్టివిటీస్ ను పరిశీలిం చారు. విఠల పూర్ గ్రామంలో బాలింత తల్లు లకు తల్లిపాల గురించి వివ రించి చెప్పారు. వర్షా కాలంలో వచ్చే వ్యాధుల గురించి తీసుకోవాల్సిన ఆహారం అలవాట్ల గురించి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి వైద్య అధికారిణి డాక్టర్ అంభిక,బిక్షపతి,అరవింద్ జిల్లా కోఆర్డినేటర్, నారా యణ, వెంకట్ రాంరెడ్డి ఫార్మసీ ఆఫీసర్, వెంకటేష్ సూపర్ వైజర్,సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల స్నేహపూరిత పంచాయతీగా ఆర్లగూడెంను తీర్చిదిద్దుతాం : సర్పంచ్ పాయం వెంకటేశ్వరరావు

**గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం : డాక్టర్ రుక్మాకర్ రెడ్డి**






దుమ్ముగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :ఆరోగ్యం, పోషకాహారం, పారిశుధ్యం, రక్షిత మంచినీరు, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ఆరోగ్యకరమైన గ్రామాన్ని నిర్మించగలమని ఆర్లగూడెం గ్రామ సర్పంచ్ పాయం వెంకటేశ్వరరావు అన్నారు. ఆర్లగూడెం గ్రామంలో ఆరోగ్యం, పోషకాహార అంశాలపై ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు పారిశుధ్యం, రక్షిత మంచినీరు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఆర్లగూడెంను బాలల స్నేహపూరిత పంచాయతీగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సహకారంతో కృషి చేస్తామని చెప్పారు. గర్భిణీలు, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి : దుమ్ముగూడెం మండలంలోని 44 గ్రామాల్లో ఆరోగ్యం, పోషకాహార అంశాలపై తమ సంస్థ పనిచేస్తోందని ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పోషకాహారం అందించేందుకు పైలట్ ప్రాజెక్టుగా ఐదు గ్రామాల్లో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కిచెన్ గార్డెన్లలో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు పండించి వాటిని అంగన్‌వాడీ కేంద్రాలకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవించేలా అవగాహన కల్పిస్తున్నామని, పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. అవసరమైన పిల్లలను పోషకాహార పునరావాస కేంద్రాలకు తరలించి మెరుగైన వైద్యం, పోషకాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. ములకపాడు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రుక్మాకర్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, వ్యాధుల నివారణకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆరోగ్యం, పారిశుధ్యంపై సమన్వయంతో చర్యలు గ్రామ పంచాయతీ పరిధిలో రక్షిత మంచినీరు, పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రతి నెలా వి.హెచ్.ఎన్.సి. కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన ఆరోగ్య సేవలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, చిరుధాన్యాలు, ఇతర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల వినియోగంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. హైరిస్క్ గర్భిణీలు, తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న వారు, పోషకాహార లోపంతో ఉన్న పిల్లలను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాయం వెంకటేశ్వరరావు, డాక్టర్ రుక్మాకర్ రెడ్డి, ఎఫర్ట్ సంస్థ సిబ్బంది, వైద్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో సత్తా చాటిన 15 మంది పోలీసులకు 'సీపీ కనెక్ట్'లో సత్కారం

**నేరాల నియంత్రణలో సాంకేతికత వినియోగం, విధి నిర్వహణలో అప్రమత్తత అభినందనీయం**



సిద్దిపేట, ఆగస్టు 19(లోకల్ గైడ్):శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని ప్రోత్సహించేందుకు చేపట్టిన 'సీపీ కనెక్ట్' కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ 15 మంది పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలతో పాటు ప్రత్యేక కిట్లను అందజేశారు. అనంతరం సీపీ వారితో ముచ్చటించి, విధి నిర్వహణలో ఎదురవుతున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు.గత కొన్ని రోజులుగా విధి నిర్వహణలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ విష్ణు ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ మీర్ మహమ్మద్ అలీ, కానిస్టేబుళ్లు పి. పరిశరములు, జి. ప్రశాంత్, వి. జగన్, బి. రాజు, ఎన్. శివకుమార్, ఎం. బాలకృష్ణ, డి. చింటూ, వి. సందీప్ కుమార్, కె. అమృత్, ఈ. సోమయ్య, పి. కిరణ్, డి. బాబు, కె. సంజీవ్‌లను సీపీ అభినందించారు.రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉంటూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి పాత నేరస్థులను పట్టుకోవడంతో పాటు దొంగతనాలను అరికట్టడంలో సిబ్బంది చూపిన నిబద్ధత అభినందనీయమని సీపీ రష్మి పెరుమాళ్ అన్నారు. ఇదే స్ఫూర్తితో పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తూ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణకు కృషి చేయాలని సూచించారు.ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు 'సీపీ కనెక్ట్' కార్యక్రమం ద్వారా బలమైన, సమైక్య, ప్రజలకు వేగంగా స్పందించే పోలీసు బృందాన్ని నిర్మించేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని సీపీ తెలిపారు.



# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ వినతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.హైదరాబాదు గాంధీ భవనంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షలు దళితుల ఇవ్వాలని వినత పత్రం సమర్పించారు .ఈ సందర్భంగా నల్గొండ జిల్లా అధ్యక్షులు ఊటుకూరు కృష్ణ అసైన్మెంట్ భూమి పట్టా చేసి పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మండల అధ్యక్షులు తోంట రాములు పాల్గొన్నారు.

# గిరిజన పట్టభద్రులకు బీఈడీ ప్రవేశ దరఖాస్తుల గడువు పొడిగింపు




భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంత గిరిజన పట్టభద్రులకు బీఈడీ కోర్సుల్లో ప్రవేశం కల్పించేందుకు దరఖాస్తుల స్వీకరణ గడువును ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు 2026--28 విద్యా సంవత్సరానికి భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక గిరిజన బీఈడీ కళాశాలలో 28వ బ్యాచ్‌లో రెండు సంవత్సరాల రెగ్యులర్ బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతాలకు చెందిన గిరిజన పట్టభద్రుల నుంచి నేరుగా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కళాశాలలో మొత్తం 100 సీట్లు ఉన్నాయని, తెలంగాణకు చెందిన ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంత గిరిజన అభ్యర్థులు మాత్రమే ప్రవేశానికి అర్హులని తెలిపారు. డిగ్రీలో కనీసం 40 శాతం మార్కులు సాధించి ఉండాలని, సంబంధిత డిగ్రీ పరీక్షల్లో సాధించిన మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మహిళలకు ప్రత్యేక కేటగిరీలో సీట్లు రిజర్వు చేసినట్లు వెల్లడించారు. ప్రాస్పెక్టస్, దరఖాస్తులను ఏటూరునాగారం, ఉట్నూర్, మన్ననూరు ఐటీడీఏ కార్యాలయాలతో పాటు భద్రాచలంలోని గిరిజన బీఈడీ కళాశాలలో ఉచితంగా పొందవచ్చని తెలిపారు. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోగా సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 8247528404, 8247798370, 9912272959, 9959575539 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ కోరారు.

# ట్రాన్స్‌జెండర్ల రక్షణకు సిద్దిపేట పోలీసుల ప్రత్యేక చర్య.. 'ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్' ఏర్పాటు

**సమస్యలు, ఫిర్యాదులపై తక్షణ స్పందన.. చట్టపరమైన రక్షణకు ప్రత్యేక వ్యవస్థ**



సిద్దిపేట ఆగస్ట్ 19(లోకల్ గైడ్):ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు తక్షణ పోలీసు సహాయం, రక్షణ అందించడంతో పాటు వారి హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మహిళా పోలీస్ స్టేషన్‌లో 'జిల్లా ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్'ను ఏర్పాటు చేసినట్లు అదనపు డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్ తెలిపారు.ట్రాన్స్‌జెండర్ వ్యక్తులపై జరిగే వేధింపులు, అన్యాయాలను అరికట్టడం, వారి సమస్యలు, ఫిర్యాదులను త్వరగా స్వీకరించి పరిష్కరించడం, అవసరమైన సమయంలో తక్షణ సహాయ సహకారాలు అందించడం ఈ ప్రొటెక్షన్ సెల్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల ప్రాథమిక హక్కులు, భద్రతకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, వారిపై జరిగే వేధింపులు లేదా అన్యాయాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలోని ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, సంరక్షణకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.ఈ జిల్లా ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ నోడల్ ఆఫీసర్‌గా అదనపు డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్ వ్యవహరించనున్నారు. సెల్ నిర్వహణ, తక్షణ చర్యల బాధ్యతలను పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ పి. మల్లేశం గౌడ్, సిద్దిపేట మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ.బి. దుర్గలకు అప్పగించారు.సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు ఎలాంటి సమస్యలు ఎదురైనా భయాందోళనలకు గురికాకుండా ప్రొటెక్షన్ సెల్ అధికారులను సంప్రదించి అవసరమైన చట్టపరమైన రక్షణ, పోలీసు సహాయం పొందాలని పోలీస్ శాఖ సూచించింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల మంత్రి వెంకట్ రెడ్డి పట్ల తీవ్ర వ్యతిరేకత ఉంది.

రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వం అని ప్రజలు విశ్వసిస్తున్నారు.

చందనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, టి ఆర్ ఎస్ లో చేరిక.

మాజీ ఎమ్మెల్యే కంచర్ల. భూపాల్ రెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్. నల్గొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన 200 మందికాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుమాజీ ఎంపీటీసీ పెద్ది ఇందిరమ్మ వెంకటయ్య ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ సురిగి మణెమ్మ రమేష్ తోపాటు పెద్ద ఎత్తున మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి




సమక్షంలో, క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు .వారందరికీ కంచర్ల గులాబీ కండువాలు తప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు... ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ.. మోసపు బాటలతో అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం.. అన్ని వర్గాల ప్రజలకు.. తీరని అన్యాయం చేస్తుందని, ఏ ఆశయ సాధన కోసం కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన చేశారు.. ఆ ఆశయాలకు తూట్లు పొడుస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని, కెసిఆర్ ప్రభుత్వంలో సంబాండవర్గాలకు అందిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు నేడు వారికి అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మంత్రి తాను ఎమ్మెల్యేగా కేసిఆర్ కెసిఆర్ నాయకత్వంలో సాధించిన అభివృద్ధిని... తనదిగా చెప్పుకుంటూ కొన్ని శంకుస్థాపనలు కొన్ని ప్రారంభోత్సవాలు చేస్తున్నారని.. ఇది వారి దివాలా కోరుతనన్ని తెలియజేస్తుందన్నారు. ఎప్పుడో మంజూరైన ఎల్లమ్మ గుడి ,రామగిరి, డిఈఓ రోడ్డు శంకుస్థాపన చేస్తూ తాను మంజూరు చేసినట్టుప్రచారం చేసుకుంటున్నారని, మర్రిగూడ బైపాస్ రోడ్డు 45 కోట్లు తాము మంజూరు చేయించి దాదాపు పూర్తయ్యే సమయంలో... పనులు ఆపించి ,మరో 15 కోట్లు అదనంగా తన కమిషన్ల కోసం.. ఎస్టిమేట్ ధరలు పెంచి... అక్కడ కొన్ని ప్రాణాలు పోయిన తర్వాత.. తాను ధర్నా చేస్తే అప్పుడు ప్రారంభించారని... ఇప్పటికైనా మంత్రి ఇలాంటి చవక బారు దగా కోరు ప్రచారాలు మానుకొని నల్లగోండ అభివృద్ధికి మరోవెయ్యి కోట్లు మంజూరు చేయించాలని కోరారు. ప్రజలు వీరి దగాకూరు విధానాలు మోసాలు అర్థం చేసుకున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వీరికి తగిన శాస్తి చెప్పడం ఖాయమని.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల మంత్రి నాయకత్వం పట్ల ప్రజలకు తీవ్రమైన వ్యతిరేకం ఉందని అందుకనే టిఆర్ఎస్ పార్టీలోకి పెద్ద ఎత్తున వలసలు ప్రారంభమయ్యారని మొన్న ధర్వేశిపురం.. ఈరోజు చందనపల్లి నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరడమే దీనికి నిదర్శనం అన్నారు.. అందరూ కలిసి పార్టీ అభివృద్ధి కోసం తిరిగి కేసీఆర్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఏర్పడటం కోసం ప్రజలతో మమేకం అయ్యి పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత... కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్ ,మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ ఎంపీపీ నారాబోయిన బిక్షం మాజీ జడ్పిటిసి తుమ్మల లింగస్వామి, జి ఎడవెల్లి సింగిల్ విండో చైర్మన్ ధోటి శ్రీనివాస్ జిల్లా సర్పంచుల జేఏసీ చైర్మన్ మేకల పల్లవి అరవింద్ రెడ్డి, సల్వాది సైదులు,జిల్లెల రేణుక రాజు, రేఖల మౌనిక, తీగల యాదయ్య....మండల పార్టీ కార్యదర్శి బడుపుల శంకర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ తవిటి కృష్ణ, పొగాకు గట్టయ్య,మాజీ సర్పంచులు గుండెబోయిన జంగయ్య,ఎలుక శ్రీనివాస్ రెడ్డి పంతంగి శ్రీనాథ్, కోట్ల జయపాల్ రెడ్డినారగోని నరసింహ, దశరథ,తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారు మాజీ సర్పంచ్ సురిగి మణెమ్మ రమేష్, తంతెనపల్లి శంకర్ పగిడిపాల వెంకన్న చింత ఇంద్రయ్య పొడిచేటి గోపాల్ ఉప్పలపాటి పవన్ కళ్యాణ్ తంతనపల్లి సాలయ్య కంభంపాటి సందీప్ జక్కలి రాములు తంతెనపల్లి స్వామి సురేష్ రవి చిన్న శంకర్ పాలడుగు శంకర్ తెల్లమల్ల చంటి తో పాటు 200 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## నవీన్ కుటుంబానికి అండగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ నాయక్ దశదిన కార్యక్రమానికి హాజరై నివాళులు**

**కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపిన వైరా ఎమ్మెల్యే**



ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 19 (లోకల్ గైడ్): విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ స్వర్గీయ బానోత్ నవీన్ నాయక్ కుటుంబానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అండగా నిలిచారు. సింగరేణి మాజీ ఎంపీపీ బానోత్ దేవలా నాయక్ కుమారుడైన నవీన్ నాయక్ దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నవీన్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నవీన్ నాయక్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.నవీన్ నాయక్ అటవీ శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల తరపున అవసరమైన సహకారం అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా ) చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా నియోజకవర్గ పీసీసీ సభ్యులు వడ్డే నారాయణరావు, జిల్లా ఓబీసీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్, అడ్డగోడ ఐలయ్య, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మద్దిని శ్రీనివాసరావు, గూగులోత్ హర్ష నాయక్, గోపాల్ నాయక్తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణకు రైతులు సహకరించాలి జిల్లా కలెక్టర్ ప్రియాంక.




నారాయణపేట ఆగస్టు 19:బుద్వేల్--నాచారం రేడియల్ రోడ్డు-- ప్రాజెక్టుకు సంబంధించి నారాయణ పేట జిల్లాలోని కోస్గి మండ లం నాచారం, తోగాపూర్ గ్రామాల పరిధిలో భూసేక రణ కోసం ఆయా గ్రామాల రైతులతో బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో వేర్వేరుగా జిల్లా స్థాయి చర్చల కమిటీ సమావే శాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ, ప్రాజెక్టు లకు అవసరమైన భూసేక రణ ప్రక్రియను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసేం దుకు భూయజమానులు సహకరించాలని కోరారు.భూసేకరణ పరిహారం విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, సంబంధిత భూమికి ఉన్న ప్రాథమిక మార్కెట్ విలువ ఆధారంగానే పరిహారం నిర్ణయించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇతర జిల్లాల్లో అమలవు తున్న పరిహార రేట్లను నారాయణపేట జిల్లాతో నేరుగా పోల్చడం సరికాద ని, ప్రతి ప్రాంతానికి సంబం ధించిన ప్రాథమిక మార్కెట్ విలువ, భూసేకరణ నిబంధ నల ఆధారంగా పరిహారం నిర్ణయించాల్సి ఉంటుందని వివరించారు.ప్రస్తుత మార్కెట్ విలువలో వచ్చిన మార్పులను కూడా నిబం ధనల మేరకు పరిగణన లోకి తీసుకుంటామని తెలిపారు. భూసేకరణ చట్టం ప్రకారం అర్హత కలిగినభూయజమానులకు మార్కెట్ విలువతో పాటు చట్టబద్ధమైన సొలాటియం, అదనపు పరిహారం తదితర ప్రయోజనాలుఅందుతాయని పేర్కొన్నారు. భూయజ మానులు అంగీకరిస్తే పర స్పర సమ్మతితో పరిహారం చెల్లింపు ప్రక్రియను త్వరి తగతిన పూర్తి చేసే అవ కాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అంగీకారం లేని సందర్భాల్లో చట్ట ప్రకారం జనరల్ అవార్డు ప్రక్రియను కొనసాగించాల్సి ఉంటుంద ని స్పష్టం చేశారు. భూసేకర ణ ప్రక్రియను ఆలస్యం చేయకుండా పూర్తి చేయ డం ద్వారా రేడియల్ రోడ్డు ప్రాజెక్టు నిర్మాణ పనులను కూడా త్వరగా ప్రారంభించి పూర్తి చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలి పారు. భూయజమానుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, నిబంధనలకు లోబడి సాధ్యమైనంత త్వరగా పరిహారం అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నా రు.భూయజమానులు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని, జిల్లా అభివృద్ధి తో పాటు రేడియల్ రోడ్డు ప్రాజెక్టు నిర్మాణానికి సహ కరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ సమావే శంలో జిల్లా రెవెన్యూ అద నపు కలెక్టర్ శ్రీను, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, ఆర్డీవో రమేష్, కోస్గి తహ సీల్దార్ కళ్యాణి, భూసేకరణ విభాగం డీటీలు, ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## పదవిలో ఉన్న లేకున్నా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

**ఖానాపూర్ రోడ్డు మరమ్మత్తుల పనులు ప్రారంభం**

**డిప్యూటీ కమిషనర్ కు కృతజ్ఞతలు నాయకులు పెద్ద పులి కృష్ణ**



గండిపేట ఆగస్టు 19 లోకల్ గైడ్: నార్సింగి సర్కిల్ గండిపేట డివిజన్ పరిధిలోని ఖానాపూర్ పెట్రోల్ పంపు దగ్గర నిత్యం వాహనాల రాకపోకల తో రోడ్డులో పూర్తిగా అధ్వానంగా మారి వాహనదారులు ,పాదచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దపులి కృష్ణ ఇటీవల నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి లక్ష్మారెడ్డి ని కలిసి వెంటనే రోడ్డు మరమ్మత్తులను చేపట్టాలని వినతి పత్రాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. మా ఫిర్యాదుకి కమిషనర్ వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తుల పనులను ప్రారంభించినందుకు ఆయనకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. పదవిలో ఉన్న లేకున్నా ప్రజా పక్షాన నిలబడి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని పెద్దపులి కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు లో నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నిర్మాణానికి సన్నాహాలు



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 19: ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల రాష్ట్ర, జాతీయ కమిటీలు ఇటీవల రద్దు కావడంతో, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నూతన మండల కమిటీల నిర్మాణ ప్రక్రియ చేపడుతున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు.ఇందులో భాగంగా ఆగస్టు 20న మధ్యాహ్నం 12 గంటలకు ఆమనగల్లు పట్టణంలోని షాద్‌నగర్ రోడ్డులో గల లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ నూతన ఆమనగల్లు మండల కమిటీతో పాటు ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్, ఎంఎంఎస్ తదితర అనుబంధ సంఘాల నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల కమిటీలు, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు, మాదిగ కుల పెద్దలు, విద్యార్థులు, యువకులు, వివిధ రాజకీయ పార్టీల్లో ఉంటూ జాతి శ్రేయస్సు కోసం ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలుస్తున్న నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల ఇన్‌చార్జి తుడుం కిరణ్ మాదిగ, సీనియర్ నాయకుడు మల్లెపోగు మల్లేష్ మాదిగ, మాజీ మండల అధ్యక్షుడు కావలి శ్రీశైలం మాదిగ, నాయకులు పులికంటి మైసయ్య మాదిగ, అల్లాజీ మాదిగ, జానయ్య మాదిగ, శ్రీరామ్ మాదిగ, రమేష్ మాదిగ, శ్రీశైలం మాదిగ తదితరులు పాల్గొన్నారు.“జై మాదిగ.. జై మందకృష్ణ మాదిగ” అనే నినాదంతో సామాజిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి




కొత్తూరు ఆగస్టు 19 (లోకల్ గ్రైడ్)మొగల్ సామ్రాజ్య విస్తరణ ఎదిరించి బహుజన రాజ్య స్థాపన కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తిమ్మాపూర్ గౌడ్ సంఘం ప్రెసిడెంట్ చింతకింది రవీందర్ గౌడ్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ లో కల్లుగీత కార్మిక సంఘం,తిమ్మాపూర్ గౌడ్ సంఘం ప్రెసిడెంట్ చింతకింది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సామాన్య కుటుంబంలో జన్మించి బహుజన హక్కుల కోసం ఆత్మ గౌరవం కోసం పోరాటాలు చేశాడని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం వైస్ ప్రెసిడెంట్ దేవేందర్ గౌడ్, డైరెక్టర్లు జంగయ్య గౌడ్, రాఘవులు గౌడ్,మల్లయ్య గౌడ్,కొండ ఈశ్వరయ్య గౌడ్, మనోహర్ గౌడ్,మైలారం సిద్దేశ్వర గౌడ్,పెద్దపురం కృష్ణయ్య గౌడ్,గండేటి కృష్ణయ్య గౌడ్,కోన శ్రీనివాస్ గౌడ్,చింత కింది రాజేందర్ గౌడ్,అమ్మడాపురం నరసింహ గౌడ్,గండేటి రాములు గౌడ్, చింతగండి గణపతి నాగరాజు గౌడ్,చింత గింజ నరసింహ గౌడ్,నరసింహ గౌడ్,పండు గౌడ్,పెద్దపురం శ్రీనివాస్ గౌడ్, కొన శివకుమార్ గౌడ్,కొండ శ్రీనివాస్ గౌడ్,మధు గౌడ్, పొన్నాడ శివ గౌడ్,రాజేందర్ గౌడ్,గండేటి నరసింహ గౌడ్, రణధీర్ గౌడ్,దూరపల్లి శ్రీనివాస్ గౌడ్,భాస్కర్ గౌడ్,కొండ ఆనంద్ గౌడ్,వెంకటేష్ గౌడ్,మైలారం రవీందర్ గౌడ్,అంజయ్య గౌడ్,గోపాల్ గౌడ్,నరసింహులు గౌడ్,యువతీ, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లి కృష్ణా నదిలో దూకిన యువతికి ప్రాణదానం

### గజ ఈతగాళ్లు, ఇటిక్యాల ఎస్సై రవి చొరవతో సురక్షితంగా బయటకు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 20జోగులాంబ గద్వాల జిల్లా బీచుపల్లి కృష్ణా నదిలో ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురైన యువతి కృష్ణా నదిలో దూకింది.విషయం తెలుసుకున్న స్థానిక గజ ఈతగాళ్లు వెంటనే నదిలోకి దిగి యువతిని రక్షించేందుకు ప్రయత్నించారు. స్థానికులు ఇటిక్యాల ఎస్సై రవి సమాచారం అందించగా, సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. గజ ఈతగాళ్లు సాహసోపేతంగా నదిలో గాలించి యువతిని గుర్తించి సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.అనంతరం యువతిని కుటుంబ సభ్యులకు అప్పగించి, ఆమెకు ధైర్యం చెప్పారు. సకాలంలో స్పందించిన గజ ఈతగాళ్లు, ఇటిక్యాల ఎస్సై రవిని స్థానికులు అభినందించారు... ఎవరికైనా కుటుంబ సమస్యలు ఏవైనా ఉంటే ఆత్మహత్యకు పాల్పడకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా పోలీసులను సంప్రదించాలని పోలీసులు సూచించారు.

## అటవీ ప్రాంత సంరక్షణ కోసం సమన్వయంతో కృషి చేయాలి జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్ భవేష్ మిశ్రా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 19 : జిల్లాలో అటవీ ప్రాంత సంరక్షణ కోసం వివిధ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో అటవీ ప్రాంత విస్తీర్ణం పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలు, అటవీ భూముల ఆక్రమణల నిరోధం, వన్యప్రాణుల సంరక్షణ, అటవీ శాఖ అధికారులు, సిబ్బందిపై దాడులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు చేపట్టడం, వనమహోత్సవం కింద విరివిగా మొక్కలు నాటడం, జల సంరక్షణ కార్యక్రమాల అమలు, వాల్టా చట్టం అమలు, అనువైన అటవీ ప్రదేశాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడం తదితర అంశాలపై చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు జిల్లాలో అటవీ శాఖపరంగా నెలకొని ఉన్న పరిస్థితుల గురించి జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ పాటిల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో 20 శాతానికి పైగా 86947.11 హెక్టార్లలో అటవీ ప్రాంతం విస్తరించి ఉందని తెలిపారు. అయితే, సిరికొండ, కమ్మర్పల్లి, కాల్పోల్ తండా, డీ.బీ.తండా, చందూర్ తదితర ప్రాంతాలలో అటవీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని, కబ్జాదారుల పై చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టేందుకు పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల తోడ్పాటు అవసరం ఉందని అన్నారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ, అటవీ ప్రాంత సంరక్షణకు ఆయా శాఖలు ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ కు తప్పకుండా తగిన సహకారం అందించేలా చూస్తామన్నారు. అటవీ భూములను కబ్జా చేస్తే కఠిన చట్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి ఆయా గ్రామాలలో విరివిగా సమావేశాలు నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అధికారులకు సూచించారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం అన్ని చర్యలు చేపట్టాలని, చిరుతలు, ఇతర వన్యప్రాణులు రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్న చోట వాహనాల వేగాన్ని నియంత్రించేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అటవీ సంపద పరిరక్షణ కోసం జిల్లాలో అవసరమైన సరిహద్దు ప్రదేశాలలో చెక్ పోస్టుల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు. జల సంరక్షణ, భూగర్భ జల వనరుల పెంపు కోసం అటవీ ప్రాంతాలలో చెక్ డ్యాంలను నాణ్యతతో నిర్మించాలని, వన మహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. ఆర్మూర్ నగర వాటిక, నిజామాబాద్ లోని ఖిల్లా, నందిపేట లోని ఎస్సారెస్పి బ్యాక్ వాటర్ ఏరియా, అంకాపూర్ లోని మోడల్ స్కూల్ తదితర చోట్ల అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయకుమారి, ట్రైనీ ఆర్డీఓ సందీప్, ఏ.సీ.పీలు ప్రకాశ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, అటవీ, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇన్పుట్ డీలర్లు రైతులకు సాంకేతిక సహాయకులుగా పనిచేయాలి

### 39 మంది ఇన్పుట్ డీలర్లకు డిప్లొమా సర్టిఫికెట్లు అందజేసిన జిల్లా కలెక్టర్ అంకిత్




చుంచుపల్లి : లోకల్ గైడ్ న్యూస్ :రైతులకు వ్యవసాయ సాంకేతిక సమాచారాన్ని అందిస్తూ ఇన్పుట్ డీలర్లు పారా ఎక్స్టెన్షన్ ప్రొఫెషనల్గా కీలకపాత్ర పోషించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. బుధవారం చుంచుపల్లి రైతు వేదికలో దేశీ శిక్షణ కోర్సును పూర్తి చేసుకున్న 39 మంది ఇన్పుట్ డీలర్లకు డిప్లొమా సర్టిఫికెట్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలను రైతులకు చేరవేసి వారి ఆదాయం పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో పంటల మార్పిడి, ఆయిల్పామ్, కూరగాయలు, మిరప తదితర ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఒకే రకమైన పంటలను వరుసగా సాగు చేయడం వల్ల భూసారంపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ పంటల సాగు, భూసార పరిరక్షణ,




సేంద్రియ కర్బనం పెంపు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా సాంకేతిక సూచనలు అందించాలన్నారు. ఎల్నినో ప్రభావంతో జిల్లాలో సుమారు 37 శాతం లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపికపై రైతులకు సూచనలు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని సుమారు 2,300 చెరువుల్లో 35 శాతం కంటే తక్కువ నీటి నిల్వలు ఉన్నందున మట్టి తేమ, భూసార పరీక్షలు, ప్రత్యామ్నాయ పంటలు, నీటి వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ, నీటిపారుదల, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు, ఇన్పుట్ డీలర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై దృష్టి : వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగాన్ని క్రమంగా తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. యూరియా వినియోగాన్ని తగ్గించే దిశగా నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. దేశీ శిక్షణలో ప్రతిభ కనబరిచిన గుడిపాటి విజయభాస్కర్ గోల్డ్ మెడల్, అనగారి కళ్యాణ్ సిల్వర్ మెడల్ సాధించినందుకు కలెక్టర్ వారిని అభినందించారు. అనంతరం ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలను రైతులకు తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ : అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవలు, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ, పెండింగ్ దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. మొత్తం దరఖాస్తులు, స్వీకరించినవి, పరిశీలనలో ఉన్నవి, పరిష్కరించినవి, పెండింగ్లో ఉన్న వాటి వివరాలను రికార్డుల ఆధారంగా పరిశీలించారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను దరఖాస్తుల వారీగా పరిశీలించిన కలెక్టర్, ప్రతి దరఖాస్తు ఎందుకు పెండింగ్లో ఉంది, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు, ఇంకా ఏ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందనే వివరాలను తహసీల్దార్ నాగరాజును అడిగి తెలుసుకున్నారు. అవసరమైన విచారణ, రికార్డుల పరిశీలన, క్షేత్రస్థాయి పరిశీలన, సంబంధిత నివేదికల ప్రక్రియలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే పరిష్కరించిన దరఖాస్తులను కూడా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనల ప్రకారం విచారణ నిర్వహించి, సంబంధిత రికార్డులు, ఆధారాలు, నివేదికలను పరిశీలించిన అనంతరం మాత్రమే దరఖాస్తులను పరిష్కరించాలని స్పష్టం చేశారు. సాదా బైనామా దరఖాస్తుల్లో భూమికి సంబంధించిన రికార్డులు, హక్కులు, ఇతర వివరాలను నిశితంగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలు తదితరాలకు సంబంధించిన దరఖాస్తుల వివరాలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను నిర్ణీత కాలపరిమితిలో జారీ చేయాలని ఆదేశించారు. ప్రజలు తమ భూములు, హక్కులు, ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయాలను ఆశ్రయిస్తారని, వారి దరఖాస్తులను నిబంధనల మేరకు పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించడం అధికారుల బాధ్యత అని కలెక్టర్ అంకిత్ అన్నారు. ఏ దరఖాస్తును అనవసరంగా పెండింగ్లో ఉంచరాదని, ప్రతి దరఖాస్తును పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో సుభాషిని, ఫెసిలిటేటర్ డేవిడ్ జైపాల్ రావు, వ్యవసాయ శాఖ ఏవోలు, అధికారులు, ఇన్పుట్ డీలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# జిల్లా ఇంచార్జి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్,ఆగస్టు 19 : నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి డి.అనసూయ (సీతక్క)ను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రితో పాటు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలకు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. వారితో కొద్దిసేపు భేటీ అయ్యి పలు అంశాల పై చర్చించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

# వైరా పట్టణానికి సరికొత్త స్వాగతం

## నాలుగు ప్రధాన సరిహద్దుల్లో స్వాగత బోర్డులు ఏర్పాటు

### మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ చొరవకు జీవీ మాల్ యాజమాన్యం సహకారం



వైరా, ఆగస్టు 19 (లోకల్ గైడ్): వైరా పట్టణానికి మరింత అందం, ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేలా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు ప్రధాన సరిహద్దుల వద్ద స్వాగత బోర్డులను ఏర్పాటు చేయనున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ అభ్యర్థన మేరకు స్వాగత బోర్డుల ఏర్పాటుకు జీవీ మాల్ యాజమాన్యం సామాజిక బాధ్యతలో భాగంగా సహకారం అందించింది.పట్టణంలోకి ప్రవేశించే ప్రధాన మార్గాల్లో ఆకర్షణీయంగా స్వాగత బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా వైరా పట్టణానికి ప్రత్యేక శోభను తీసుకురావడంతో పాటు పట్టణానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఏర్పడుతుందని చైర్‌పర్సన్ తెలిపారు. పట్టణ సుందరీకరణ, అభివృద్ధిలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు.సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి స్వాగత బోర్డుల ఏర్పాటుకు సహకరిస్తున్న జీవీ మాల్ యాజమాన్యానికి వైరా మున్సిపాలిటీ తరఫున చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ అభివృద్ధి, సుందరీకరణకు భవిష్యత్తులోనూ ఇదే విధంగా సహకారం అందించాలని కోరారు.పట్టణ అభివృద్ధిలో ప్రజలు, వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని, అందరి సహకారంతో వైరా పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చైర్‌పర్సన్ తెలిపారు.




# దివ్యాంగుల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## 100 శాతం సబ్సిడీపై 12 మందికి త్రీ వీలర్ వాహనాల పంపిణీ

### దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం, ఆగస్టు 19 (లోకల్ గైడ్): దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు.బుధవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో అర్హులైన 12 మంది దివ్యాంగ లబ్ధిదారులకు 100 శాతం సబ్సిడీపై త్రీ వీలర్ (ట్రై మోటార్) సైకిళ్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మంత్రి మాట్లాడి, వాహనాల వినియోగం ద్వారా వారు తమ రోజువారీ అవసరాలతో పాటు ఉపాధి అవకాశాలను కూడా మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దివ్యాంగులు తమలోని ప్రతిభను గుర్తించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దివ్యాంగుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.అర్హత ఉన్న ప్రతి దివ్యాంగుడికి సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధి, స్వావలంబన దిశగా ముందుకు సాగేందుకు ఇటువంటి సహాయక పథకాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, స్థానిక నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.**

# అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్ల స్థలం ఇస్తాం...

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### పల్లెగూడెం సమగ్ర అభివృద్ధికి రూ.61.76 కోట్లు కేటాయించినట్లు వెల్లడి

### పల్లెగూడెం గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి



ఖమ్మం, ఆగస్టు -19: లోకల్ గైడ్:అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్ల స్థలాలు ఇవ్వనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం లో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పల్లెగూడెంలోని ప్రభుత్వ, అసైన్డ్ భూములను గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలో ఉంటే, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణలను గుర్తించిన వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి అర్హుడికీ సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకోసమే భూములను సమీకరించి ఇళ్ల స్థలాలు అందిస్తామని తెలిపారు.పల్లెగూడెం సమగ్ర వికాసానికి రూ. 61.76 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి అన్నారు. గ్రామంలో ఇప్పటికే రూ.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని, గొల్లగూడెం నుంచి పల్లెగూడెం వరకు ఎన్ఎస్పీ కాల్వ గట్టుపై రూ. 5.80 కోట్లతో మోడల్ సీసీ రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా, పల్లెగూడెం నుంచి మంగళగూడెం వరకు రూ.55 కోట్లతో చేపట్టే బీటీ రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు చెప్పారు.రూ.20 లక్షల వ్యయంతో పంచాయతీ కార్యాలయ భవనాన్ని కేవలం రెండు నెలల వ్యవధిలోనే నాణ్యతతో పూర్తి చేయడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను మంత్రి అభినందించారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రూ.12 లక్షలతో నూతన అంగన్‌వాడీ భవనాన్ని కూడా తక్షణమే మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.అర్హులైన వయోవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు పింఛన్ల కోసం ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని మంత్రి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో 110 గ్రామ పంచాయతీ నూతన భవనాలు మంజూరై అన్ని గ్రౌండింగ్ అయి, వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అంగన్వాడీలకు నూతన భనవాల నిర్మాణం తుది దశలో ఉందన్నారు. వివో భవనాల నిర్మాణానికి 20 చోట్ల స్థల సమస్య ఉన్నట్లు, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధ్యతగా వ్యవహరిస్తూ అభివృద్ధి పనుల పూర్తికి చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఇఇ మహేష్ బాబు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, కమీషనర్ శ్రీనివాస రెడ్డి, పల్లెగూడెం సర్పంచ్ చుండూరి సుజన కృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, ఉపాధి అవకాశాల విస్తరణ

# ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు

గత పదేళ్లలో రూ.900 కోట్ల రహదారి పనులు..

ప్రస్తుతం రూ.1,700 కోట్ల పనులు మంజూరు

ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి

ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ పూర్తి చేసేలా చర్యలు

సుల్తానాబాద్ బైపాస్ మంజూరుకు కృషి చేస్తాం

హెచ్ఏఎం విధానంలో 40 శాతం ప్రభుత్వం, 60 శాతం కాంట్రాక్టర్ భాగస్వామ్యం

సుల్తానాబాద్ మండలంలో రూ.219 కోట్ల 67 లక్షల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి



పెద్దపల్లి జిల్లా ప్రతినిఆగస్టు 19 (లోకల్ గైడ్) రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, వ్యాపారాలు విస్తరించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.సుల్తానాబాద్ మండలం గరేపల్లిలో బుధవారం రూ.219 కోట్ల 67 లక్షల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తో కలిసి శంకుస్థాపన చేసారు.ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని, ఎమ్మెల్యే విజయరమణారావు ఎల్లప్పుడూ పెద్దపల్లి అభివృద్ధి గురించే ఆలోచిస్తూ పనిచేస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వం ఏర్పడిన నెలలోపే పెద్దపల్లి బైపాస్ రహదారికి నిధులు మంజూరు చేశామని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో రోడ్లు, భవనాల శాఖ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.17 వేల కోట్లతో రహదారి పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇంత భారీ మొత్తంలో రహదారి పనులు చేపట్టడం లేదన్నారు. హెచ్ఏఎం విధానంలో ప్రభుత్వం 40 శాతం, కాంట్రాక్టర్ 60 శాతం నిధులు భరించే విధంగా పనులుచేపడుతున్నామని, నేడు శంకుస్థాపన చేసిన రహదారి పనులను రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని తెలిపారు. పనులు వారం రోజుల్లోనే క్షేత్రస్థాయిలో ప్రారంభమవుతాయని చెప్పారు.రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ప్రమాదాల నివారణకు వాహనదారులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. రహదారులు సంక్షేమ పథకాలతో సమానంగా అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.గత ప్రభుత్వం సుమారు రూ.40 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని మంత్రి అన్నారు. హైదరాబాద్ నుంచి రామగుండం వరకు కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై కేంద్ర మంత్రితో చర్చలు జరిపామని, ప్రతిపాదిత రహదారిలో సుల్తానాబాద్ బైపాస్‌ను కూడా మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాజెక్టును చేపడుతోందని అన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి నుంచి నీటిని ఎత్తిపోసి సాగునీరు అందించడంతో రికార్డు స్థాయిలో సాగు నమోదైందని తెలిపారు. నెహ్రూ హయాంలో నిర్మించిన అనేక ప్రాజెక్టులు ఇప్పటికీ సురక్షితంగా ఉండి లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాయని పేర్కొన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ విజయరమణారావు విక్రమార్కుడిలా ప్రజలు, రైతుల కోసం నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో సమస్యలను పారదర్శకంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన మంత్రి పదవిని త్యాగం చేసి ఉద్యమానికి మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు.గత పది సంవత్సరాల పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం కఠిన పరిస్థితుల్లోనూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తుమ్మల అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాలలు నిర్మిస్తున్నామని, ఆరోగ్యం, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఇటీవల టీమ్స్ ఆసుపత్రులను ప్రారంభించడంతో పాటు విఫలమైన సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారం లేకున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గోదావరి, కృష్ణా జలాల్లో



రాష్ట్రానికి న్యాయమైన వాటా సాధించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్‌పామ్ పరిశ్రమ ప్రారంభానికి మరో 6 వేల ఎకరాల సాగు అవసరమని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్, స్ప్రింక్లర్, రుణమాఫీ వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించిందని, అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడంతో పాటు రైతుల నుంచి పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. మొక్కజొన్నను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో పెద్దపల్లి జిల్లాలో కేవలం రూ.900 కోట్ల విలువైన రహదారి పనులు మాత్రమే మంజూరయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.1,700 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో ఈ అభివృద్ధి సాధ్యమైందన్నారు.ప్రభుత్వ విప్ విజయరమణారావు కృషితో పెద్దపల్లి బైపాస్ రహదారికి నిధులు మంజూరై పనులు జరుగుతున్నాయని తెలిపారు. కొత్త పోలీస్ స్టేషన్, అవసరమైన ప్రభుత్వ భవనాలు, తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. రూ.1,700 కోట్ల రహదారి పనులతో రైతులు, వ్యాపారులు తమ ఉత్పత్తులను వేగంగా రవాణా చేసుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాలో రైస్‌మిల్లులు అధికంగా ఉన్నందున గోదాముల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఎలాంటి కోతలు లేకుండా రైతుల నుంచి కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా నీటిని సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు.రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆయిల్‌పామ్ సాగునుప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి సంవత్సరంలో 3,500 ఇళ్లు మంజూరు చేయగా, ప్రస్తుతం మరో 2 వేల ఇళు ్ల మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో మహిళలకు అందించిన పావలా వడ్డీ రుణాల పథకాన్ని విస్మరించారని, ప్రస్తుత ప్రభుత్వం వడ్డీలేని రుణాల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. హైదరాబాద్--రామగుండం గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాదనలో సుల్తానాబాద్ బైపాస్‌ను చేర్చేలా ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని చెప్పారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల్లో పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రుల సహకారంతో సుమారు రూ.180 కోట్ల విలువైన హెచ్ఏఎం రహదారి పనులకు నేడు శంకుస్థాపన చేశామని అన్నారు.జూలపల్లి మండల కేంద్రంలో రూ.15 కోట్లతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు, కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో రూ.7.35 కోట్లతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు, గంగారం, ఉషన్నపల్లి, పాండిల్ల గ్రామాల్లో రూ.17 కోట్లతో సింగిల్ లేన్ రహదారులను డబుల్ లేన్‌గా విస్తరించే పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే పెద్దపల్లి బైపాస్ రహదారికి మంజూరు వచ్చినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.82 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు. భూసేకరణకు అవసరమైన మరో రూ.27 కోట్లను ముఖ్యమంత్రి సహకారంతో త్వరలో విడుదల చేయిస్తామని, ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ రహదారిని పూర్తి చేసి ఆర్అండ్‌బీ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.సుల్తానాబాద్ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున బైపాస్ రహదారి అత్యవసరమని ప్రభుత్వ విప్ తెలిపారు. రాజీవ్ రహదారి పరిధిలో సుల్తానాబాద్ బైపాస్ నిర్మాణానికి అవకాశం ఉందని, భూసేకరణ పూర్తి చేయాల్సి ఉందన్నారు. సుల్తానాబాద్ బైపాస్ నిర్మాణానికి ఆర్అండ్‌బీ, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.పెద్దపల్లి నియోజకవర్గానికి కేంద్ర గ్రాంట్లు, నాన్‌ప్లాన్ నిధుల కింద అనేక రహదారులు మంజూరయ్యాయని విజయరమణారావు తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా 40 వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, 11 పీఏసీఎస్‌ల సమన్వయంతో నాబార్డ్ రుణం ద్వారా మరో 15 వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి అనుమతులు మంజూరై పనులుకొనసాగుతున్నాయని చెప్పారు.ఒక్క పంట కాలంలోనే పెద్దపల్లి నియోజకవర్గం నుంచి 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 40 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేశామని తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు చేసి పది రోజుల్లోనే రైతులకు చెల్లింపులు చేశామని అన్నారు. మరో 60 వేల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థ్యం, 5 వేల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేయాలని, సుల్తానాబాద్‌లో కొత్త ఐబీ అతిథి గృహం నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేయాలని కోరారు.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గానికి మరిన్ని హెచ్ఏఎం రహదారులు మంజూరు చేయాలని ఆర్అండ్‌బీ మంత్రిని కోరారు.హైదరాబాద్--రామగుండం రహదారి నిర్వహణ సక్రమంగా లేదని, ఈ రహదారిని విస్తరించడంతో పాటు అవసరమైతే కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ రాధాకృష్ణ, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, గోదావరిఖని డిప్యూటీ మేయర్ పారుపల్లి ఎల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## ఖమ్మం జిల్లా ఎస్ పి ఎస్ మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ వాల్ పోస్టర్ లను

# ఆవిష్కరించిన తుమ్మల యుగంధర్



ఖమ్మం,ఆగస్టు,19: లోకల్ గైడ్:తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల యుగంధర్ చేతుల మీదగా ఖమ్మం జిల్లా ఎస్ పి ఎస్ మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ వాల్ పోస్టర్ లను ఆవిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎస్ పి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ నాగమణి , ఆర్ పద్మ , ఖమ్మం జిల్లా ఎస్ పి ఎస్ అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల మమత , ఖమ్మం జిల్లా ఎస్ పి ఎస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కరిష జగదీష్ , ఖమ్మం జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు పి వెంకటేశ్వర్లు , ఎస్ రాధ , ఖమ్మం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు జి నాగేంద్ర , ఖమ్మం జిల్లా కమిటీ సహాయ కార్యదర్శిలు ఎస్.కె సైదాబీ , జి కళ్యాణి , ఖమ్మం జిల్లా ఎస్ పి ఎస్ కమిటీ సభ్యులు బి అరుణమ్మ , ఏ శ్రీను , నాగరాజు , వెంకన్న , రామకృష్ణ , శ్రీను , జి లక్ష్మి , సుజాత , భాగ్యమ్మ , రమాదేవి , తదితర కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## తల్లాడలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం..

జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ..

మండల కమిటీని సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్..



తల్లాడ ఆగస్టు 19: లోకల్ గైడ్ ప్రపంచ ఫోటోగ్రఫీ 187వ దినోత్సవాన్ని తల్లాడ మండలంలో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడలో జాతీయ జెండాను మండలాధ్యక్షులు గుమ్మా రామకృష్ణ ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధురమైన జ్ఞాపకాలను ఫోటో అండ్ వీడియో ద్వారా చిరకాలం గుర్తుంచుకోవచ్చునని అన్నారు. అనంతరం ఖమ్మంలోని భక్త రామ కళాక్షేత్రంలో తల్లాడ మండల కమిటీకి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ ఫోటోగ్రాఫర్లు ఎండి ఆసిఫ్, గుమ్మా రామకృష్ణలను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఫోటోగ్రఫీ రాష్ట్ర అధ్యక్షులు షేక్. హుస్సేన్, జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్, తిరుపతి రావు, కనకారావులు తల్లాడ మండల కమిటీకి శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు షేక్. ఆసిఫ్, గుమ్మా నరేష్, గురజాల నారాయణరావు, గోపిశెట్టి నరేష్, కిషోర్, శీలం కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాను కి ఘన నివాళులు



(లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు)తంగెళ్ళపల్లి గ్రామ పంచాయతీ పరిదిలో తీర్మాన్ దేవుని పల్లి లో ఆర్మీ జవాన్ నీరటి చెంద్ర శేఖర్ ముదిరాజ్ వర్ధంతి సందర్బంగా ఘణ నీవళ్ళు అర్పించిన తంగెళ్ళపల్లి సర్పంచ్ బాయికాడి చందన గోవర్ధన్ గౌడ్.. ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. నీరటి లాస్య. వి. నారయణ చారి.జి. చిన్న నర్సి రెడ్డి. దివిటి రామ్. సర్కార్. శ్రీకాంత్. వెంకటేష్. దివిటి చంద్ర మౌళి.నీరటి కృష్ణ తదితరులు పాల్గొని ఘణ నివళ్ళు అర్పించారు

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి బీజేవైఎం

బీజేవైఎం షాద్నగర్ ఇంచార్జ్ పుట్నాల సాయికుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ర్యాలీ



( లోకల్ గైడ్ షాద్ నగర్ )బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నేడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం షాద్ నగర్ బీజేవైఎం అసెంబ్లీ ఇంచార్జీ పుట్నాల సాయి కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అభినవ్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడిచినా విద్యార్థుల పరిస్థితుల్లో మాత్రం ఆశించిన మార్పు కనిపించడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నాయి... పాలకులు మారుతున్నారు... కానీ విద్యార్థుల బతుకులు మాత్రం మారడం లేదు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటం మానుకోవాలి. ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల పట్ల తన బాధ్యతను గుర్తించి, బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలి.రేవంత్ రెడ్డి గారు చెప్పుకునే "నల్లమల పులి" మాటలు ప్రజలను ఆకట్టుకోవడానికి మాత్రమే కాకుండా, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలోనూ చూపించాలి అని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీ కృష్ణ , లక్ష్మీ కాంత్ రెడ్డి,చెట్ల వెంకటేష్,శ్రీనివాస్ చారి,ఉదయ్ గౌడ్,అల్లం అనిల్,ప్రశాంత్ గౌడ్,సూర్య గౌడ్,సుధాకర్ అప్ప,శివాజీ, వివేక్,శివ,శ్రీశైలం, యాదయ్య,అభిలాష్,శ్రీధర్,విజయ్, రామక్రిష్ణ, రావుల రాకేష్,చందు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## చేసింది ఏమీ లేకే ఎంపీ పై మంత్రి అభాండాలు

## బిజెపి రాష్ట్ర నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి



నారాయణపేట ఆగస్టు 19:మక్తల్ నియోజకవర్గంలో మంత్రిగా చేసిన అభివృద్ధి ఏమి లేక అభివృద్ధికి ఎంపీ డి కే అరుణ అడ్డుపడుతున్నారని మంత్రి శ్రీహరి చేసిన వ్యాఖ్యలు ఆయన రాజకీ య అపరిపక్వతకు నిదర్శనమని బిజెపి రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నర్వ మండల కేంద్రానికి నవోదయ పాఠ శాల విషయంలో డీకే.అరు ణమ్మ రాజకీయం చేస్తుం దనడం మంత్రి చేతగాని తనానికి నిదర్శనం అన్నారు.నర్వ మండల కేంద్రంలో మంగళవారం జరిగిన మంత్రి పర్యటనలో భాగంగా ప్రాథమిక వ్యవసాయ క్షేత్రంలో మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నేను బీజేపీ పెద్దలను కలిసి నర్వ మండ ల కేంద్రానికి నవోదయ పాఠ శాలను మంజూరు చేయా లనీ కోరితే పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ అడ్డుపడు తున్నారనీ ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండించారు.మంత్రి మీరు నవోదయ పాఠశాల గురించి ఏ బీజేపీ నాయకులతో మాట్లాడితే అరుణమ్మ అడ్డుపడ్డదో వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు.ఒకవేళ అరుణమ్మ అడ్డుపడినట్లు ఆధారాలు చుపివ్వగలవా అని ప్రశ్నించారు.నర్వ మండల ప్రజలను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నించకు అని మంత్రి కి సూచించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూ రైన పనులను అరుణమ్మ ఏమాత్రం ముందస్తు సమా చారం ఇవ్వకుండా భూమి పూజలు చేసే మీరా అరుణ మ్మ గురించి మాట్లాడేదనీ మండిపడ్డారు.దివంగత చిట్టెం నర్సిరెడ్డి దగ్గర రాజకీయ ఓనమాలు నేర్చి న మీరు, మక్తల్ సర్పంచ్ గా, జడ్పీటీసీగా చిట్టెం కుటుంబ సభ్యులు, అరుణమ్మ ఆశీస్సులతో గెలిచి గొప్పలు చెప్పుకొన్న శ్రీహరి ఆరోపించడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఎంపి అరుణమ్మ పై ఆరోపణలు చేయడం మంత్రి విజ్ఞతకే వదిలేస్తున్నామని వాస్తవాలు ప్రజలు గుర్తిస్తారని అన్నారు.

## ఘనంగా కొనసాగిన

## వరుణ యాగ కొనసాగింపు పాదయాత్ర

దాదాపు 10 కిలో మీటర్లు పాదయాత్ర చేసిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ గారు.

కృష్ణ తుంగ భద్ర జలాలతో శివుడి అభిషేకం

వందలాదిగా తరలివచ్చిన రైతులు మహిళలు

ఏండ్ల బండ్లతో డప్పు చప్పుళ్లతో ఆట పాటలతో కొనసాగిన పాదయాత్ర

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 19 ఎల్ నినో కారణంగా వర్షాలు కురవకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేపట్టిన వరుణ యాగానికి కొనసాగింపుగా జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం లో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ గారు ఈశ్వరమ్మ ఆలయం నుంచి జులేకల్ శివాలయం వరకు పాదయాత్ర చేసి కృష్ణ తుంగభద్ర జలాలతో శివుడి కి అభిషేకం చేయడం జరిగింది.అలంపూర్ నియోజక వర్గం ఏళ్ల. వేళలా పాడి పంటలతో పచ్చగా ఉండాలని కరువు కటకాలు ఈ ప్రాంత రైతులకు రాకుండా ఉండాలని ఆ వరుణ దేవుడు కృప ఎల్లప్పుడూ ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని మనసారా భగవంతుడు నీ ప్రార్థిస్తున్నాను అన్నారు .ఈ కార్యక్రమంలో అన్ని మండలాల మండల అధ్యక్షులు ,జిల్లా నాయకులు,రైతు సంఘాల నాయకు,మహిళలు,రైతులు,మాజీ ,తాజా సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, ఉపాధి అవకాశాల విస్తరణ : ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు

గత పదేళ్లలో రూ.900 కోట్ల రహదారి పనులు.. ప్రస్తుతం రూ.1,700 కోట్ల పనులు మంజూరు

ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి

ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ పూర్తి చేసేలా చర్యలు

సుల్తానాబాద్ బైపాస్ మంజూరుకు కృషి చేస్తాం

హెచ్ఏఎం విధానంలో 40 శాతం ప్రభుత్వం, 60 శాతం కాంట్రాక్టర్ భాగస్వామ్యం

సుల్తానాబాద్ మండలంలో రూ.219 కోట్ల 67 లక్షల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి



సుల్తానాబాద్ , ఆగస్టు - 19:(లోకల్ గైడ్ ) రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, వ్యాపారాలు విస్తరించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మండలం గరేపల్లిలో బుధవారం రూ.219 కోట్ల 67 లక్షల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తో కలిసి శంకుస్థాపన చేసారు.ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని, ఎమ్మెల్యే విజయరమణారావు ఎల్లప్పుడూ పెద్దపల్లి అభివృద్ధి గురించే ఆలోచిస్తూ పనిచేస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వం ఏర్పడిన నెలలోపే పెద్దపల్లి బైపాస్ రహదారికి నిధులు మంజూరు చేశామని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో రోడ్లు, భవనాల శాఖ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.17 వేల కోట్లతో రహదారి పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇంత భారీ మొత్తంలో రహదారి పనులు చేపట్టడం లేదన్నారు. హెచ్ఏఎం విధానంలో ప్రభుత్వం 40 శాతం, కాంట్రాక్టర్ 60 శాతం నిధులు భరించే



విధంగా పనులు చేపడుతున్నామని, నేడు శంకుస్థాపన చేసిన రహదారి పనులను రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని తెలిపారు. పనులు వారం రోజుల్లోనే క్షేత్రస్థాయిలో ప్రారంభమవుతాయని చెప్పారు.రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ప్రమాదాల నివారణకు వాహనదారులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. రహదారులు సంక్షేమ పథకాలతో సమానంగా అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.గత ప్రభుత్వం సుమారు రూ.40 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని మంత్రి అన్నారు. హైదరాబాద్ నుంచి రామగుండం వరకు కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై కేంద్ర మంత్రితో చర్చలు జరిపామని, ప్రతిపాదిత రహదారిలో సుల్తానాబాద్ బైపాస్‌ను కూడా మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాజెక్టును చేపడుతోందని అన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి నుంచి నీటిని ఎత్తిపోసి సాగునీరు అందించడంతో రికార్డు స్థాయిలో సాగు నమోదైందని తెలిపారు. నెహ్రూ హయాంలో నిర్మించిన అనేక ప్రాజెక్టులు ఇప్పటికీ సురక్షితంగా ఉండి లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాయని పేర్కొన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ విజయరమణారావు విక్రమార్కుడిలా ప్రజలు, రైతుల కోసం నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో సమస్యలను పారదర్శకంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన మంత్రి పదవిని త్యాగం చేసి ఉద్యమానికి మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు.గత పది సంవత్సరాల పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం కఠిన పరిస్థితుల్లోనూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తుమ్మల అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాలలు నిర్మిస్తున్నామని, ఆరోగ్యం, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఇటీవల టీమ్స్ ఆసుపత్రులను ప్రారంభించడంతో పాటు విఫలమైన సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారం లేకున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గోదావరి, కృష్ణా జలాల్లో రాష్ట్రానికి న్యాయమైన వాటా సాధించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్‌పామ్ పరిశ్రమ ప్రారంభానికి మరో 6 వేల ఎకరాల సాగు అవసరమని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్, స్ప్రింక్లర్, రుణమాఫీ వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించిందని, అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడంతో పాటు రైతుల నుంచి పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. మొక్కజొన్నను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో పెద్దపల్లి జిల్లాలో కేవలం రూ.900 కోట్ల విలువైన రహదారి పనులు మాత్రమే మంజూరయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.1,700 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో ఈ అభివృద్ధి సాధ్యమైందన్నారు.ప్రభుత్వ విప్ విజయరమణారావు కృషితో పెద్దపల్లి బైపాస్ రహదారికి నిధులు మంజూరై పనులు జరుగుతున్నాయని తెలిపారు. కొత్త పోలీస్ స్టేషన్, అవసరమైన ప్రభుత్వ భవనాలు, తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. రూ.1,700 కోట్ల రహదారి పనులతో రైతులు, వ్యాపారులు తమ ఉత్పత్తులను వేగంగా రవాణా చేసుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాలో రైస్‌మిల్లులు అధికంగా ఉన్నందున గోదాముల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఎలాంటి కోతలు లేకుండా రైతుల నుంచి కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా నీటిని సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు.రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి సంవత్సరంలో 3,500 ఇళ్లు మంజూరు చేయగా, ప్రస్తుతం మరో 2 వేల ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో మహిళలకు అందించిన పావలా వడ్డీ రుణాల పథకాన్ని విస్మరించారని, ప్రస్తుత ప్రభుత్వం వడ్డీలేని రుణాల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. హైదరాబాద్--రామగుండం గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాదనలో సుల్తానాబాద్ బైపాస్‌ను చేర్చేలా ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని చెప్పారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల్లో పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రుల సహకారంతో సుమారు రూ.180 కోట్ల విలువైన హెచ్ఏఎం రహదారి పనులకు నేడు శంకుస్థాపన చేశామని అన్నారు.జూలపల్లి మండల కేంద్రంలో రూ.15 కోట్లతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు, కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో రూ.7.35 కోట్లతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు, గంగారం, ఉషన్నపల్లి, పాండిల్ల గ్రామాల్లో రూ.17 కోట్లతో సింగిల్ లేన్ రహదారులను డబుల్ లేన్‌గా విస్తరించే పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే పెద్దపల్లి బైపాస్ రహదారికి మంజూరు వచ్చినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.82 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు. భూసేకరణకు అవసరమైన మరో రూ.27 కోట్లను ముఖ్యమంత్రి సహకారంతో త్వరలో విడుదల చేయిస్తామని, ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ రహదారిని పూర్తి చేసి ఆర్అండ్‌బీ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.సుల్తానాబాద్ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున బైపాస్ రహదారి అత్యవసరమని ప్రభుత్వ విప్ తెలిపారు. రాజీవ్ రహదారి పరిధిలో సుల్తానాబాద్ బైపాస్ నిర్మాణానికి అవకాశం ఉందని, భూసేకరణ పూర్తి చేయాల్సి ఉందన్నారు. సుల్తానాబాద్ బైపాస్ నిర్మాణానికి ఆర్అండ్‌బీ, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.పెద్దపల్లి నియోజకవర్గానికి కేంద్ర గ్రాంట్లు, నాన్‌ప్లాన్ నిధుల కింద అనేక రహదారులు మంజూరయ్యాయని విజయరమణారావు తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా 40 వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, 11 పీఏసీఎస్‌ల సమన్వయంతో నాబార్డ్ రుణం ద్వారా మరో 15 వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి అనుమతులు మంజూరై పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.ఒక్క పంట కాలంలోనే పెద్దపల్లి నియోజకవర్గం నుంచి 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 40 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేశామని తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు చేసి పది రోజుల్లోనే రైతులకు చెల్లింపులు చేశామని అన్నారు. మరో 60 వేల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థ్యం, 5 వేల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేయాలని, సుల్తానాబాద్‌లో కొత్త ఐబీ అతిథి గృహం నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేయాలని కోరారు.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గానికి మరిన్ని హెచ్ఏఎం రహదారులు మంజూరు చేయాలని ఆర్అండ్‌బీ మంత్రిని కోరారు. హైదరాబాద్--రామగుండం రహదారి నిర్వహణ సక్రమంగా లేదని, ఈ రహదారిని విస్తరించడంతో పాటు అవసరమైతే కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ రాధాకృష్ణ, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, గోదావరిఖని డిప్యూటీ మేయర్ పారుపల్లి ఎల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# సంవత్సరానికికోటి ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిన మోదీ సర్కారు పై. పోరుబాట

కొందుర్గ్ ఏనె గడ్డలో ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన భూమిలో ఇంద్రమ్మ ఇల్లు.నిర్మించి ఇవ్వాలి.

పేదలకు 15 లక్షలు ఇస్తామనీ ఉత్తుత్తి మాటలతో మోసం చేసింది బి జే పి ప్రభుత్వం

సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు




లోకల్ గైడ్ న్యూస్ 19 కొందుర్గ్..సిపిఐ ప్రజా చైతన్య యాత్ర కొందుర్గు మండలానికి చేరుకున్న సందర్భంగా సిపిఐ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు కొందుర్గ్ బస్టాండ్ లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి జండావిష్కరణ చేశారు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్ధుల జంగయ్య అధ్యక్ష వహించగా పుస్తకాలను నర్సింగరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పోరాటం నిర్వహిస్తే గత ప్రభుత్వం 2007 లో కొందుర్గ్ గ్రామంలోని ఏ నే గడ్డలో 10 ఎకరాల భూమిని పేదల ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన ది కాని నేటికి పొజిషన్స్ చూపించలేదు వెంటనే పొజిషన్స్ సుయించాలి అని అప్పటినుంచి నేటి వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేదలు అక్కడ ఇల్లు కట్టించమని పోరాటం చేయడం జరిగింది. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మీద కూడా పోరాటం చేయడం జరిగింది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి అక్కడ ఇందిర ఇండ్లు కట్టించిఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారుఆందోజి రవీంద్ర చారి గారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా బేటి బచావో బేటి పడావ్ అంటుంది కానీ మహిళలపై అత్యాచారాలు చేస్తుంటే వారిపై చర్యలు తీసుకోకుండా రక్షించే ప్రయత్నం చేస్తుంది అని విమర్శించారు సంవత్సరానికికోటి ఉద్యోగాలు ఇస్తామని కూడా ఇవ్వలేదు పేదలకు 15 లక్షలు ఇస్తామని ఏ ఒక్కరు అకౌంట్లో 10 పైసలు కూడా వెయ్యలేదు వికసిత్ భారత్ అని విద్యం సకర భారత్ ను తయారు చేస్తుంది బిజెపి ప్రభుత్వం అని అన్నారు బిజెపి భారత దేశాన్ని పరిపాలించే హక్కు లేదని మోడీ ఆదాని అంబానీలకు ఊడిగం చేస్తున్నాడని లక్షల కోట్ల రూపాయలు వారికి దోశి పెడుతూ దేశ ప్రజలపై పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచి ప్రజలపై అధిక భారం మోపుతున్నాడని దీన్ని వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ ప్రజా చైతన్య యాత్ర చేస్తున్నామని ఈ యాత్ర 21 తో ముగుస్తుందని అబ్దుల్ అబ్దుల్లాపూర్మెట్ మండలంలో భారీ బహిరంగ సభ ఉంటుంది దానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు ఈ ప్రజా చైతన్య యాత్రలో ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రబ్లింగం ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్ ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓం శ్రీ వర్ధన్ రెడ్డి ప్రజానాట్యమండలి కళాకారులు సిపిఐ జిల్లా సమితి సభ్యులు జిల్లాల వెంకటేష్కొందుర్గు మండల నాయకులు గోపి గడ్డ యాదయ్య చిలుకమ్మ యాదయ్య రాములు కృష్ణ బి యాదయ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు తీసుకున్నట్లు రుజువు

తిరుమలగిరి సాగర్ మండల గృహ నిర్మాణ శాఖ అవుట్సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ గోపి సస్పెండ్.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో లబ్ధిదారు నుండి డబ్బులు తీసుకున్నట్లు విజిలెన్స్ విచారణలో రుజువైనందున నల్గొండ జిల్లా, తిరుమలగిరి సాగర్ మండల గృహ నిర్మాణ శాఖ ఔట్సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ బుక్యా గోపిని వెంటనే ఉద్యోగం నుండి తొలగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఏ ఈ బుక్యా గోపి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు డబ్బులు తీసుకుంటున్నారని లబ్ధిదారులు రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ కు ఫిర్యాదు చేయగా, ఈ ఫిర్యాదు పై స్పందించిన రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ ఈ విషయంపై విజిలెన్స్ విచారణ చేపట్టింది. విజిలెన్స్ విచారణలో ఏ ఈ డబ్బులు తీసుకున్న విషయం నిజమని తేలడంతో,విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరులో అక్రమాలకు పాల్పడినందుకు గాను భూక్య గోపిని తక్షణమే ఉద్యోగం నుండి తొలగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎవరు అక్రమాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎవరు అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ఫిర్యాదులను లబ్ధిదారులు తనకు గాని, లేదా టోల్ ఫ్రీ నెంబర్ 18004251442,18005995991 లకు ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

# ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

గ్రేటర్ వరంగల్ నగరాన్ని క్లీన్, గ్రీన్ సిటీగా మార్చేందుకు సరైన ప్రణాళికలను రూపొందించాలి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు19(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయం ఛాంబర్ నుండి...గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణ( సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ )పై మున్సిపల్ అధికారులు, ఎమ్మెస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ , ఐ ఐ టీ చెన్నై, శ్రీచర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ చెన్నై సంస్థల ప్రతినిధులతో సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.కార్పొరేషన్ పరిధిలో ఘన వ్యర్థాల (తడి, పొడి చెత్త వ్యర్థాల)నిర్వహణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ తడి, పొడి చెత్త వ్యర్థాల నిర్వహణలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మెరుగైన నిర్వహణ కోసం తగిన ప్రణాళికలను రూపొందించాలన్నారు. పెరుగుతున్న ఘన వ్యర్థాల సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం చూపేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఇళ్ల నుండి వచ్చే చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి సేకరించడం ద్వారా వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టవచ్చన్నారుప్రజలకు ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రజల సహకారం,మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, స్వచ్ఛ ఆటో డ్రైవర్ల సమన్వయంతో పనిచేస్తే నగరం క్లీన్, గ్రీన్ సిటీగా మారుతుందన్నారు.ఘనవ్యర్థాల నిర్వహణపై సరైన ప్రణాళిక పరిశోధనతో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ను రాబోయే ఐదు సంవత్సరాలలో స్వచ్ఛత నగరంగా మార్చేందుకు కృషి చేయాలన్నారు. గ్రేటర్ వరంగల్ నగరంలో నిర్వహణపై పరిష్కార చర్యలకు పరిశోధన, నిర్వహణ సహాయ సహకారాలు అందిస్తూ . జి డబ్ల్యూ ఎం సి స్వచ్ఛ సిటీ గా మార్చుటకు రాబోయే 5 సంవత్సరాలలో చేయూత అందించుటకు ఎంఎస్ స్వామినాథన్ రీసర్చ్ ఫౌండేషన్ ఐఐటీ మద్రాస్, శ్రీచర్ ఇన్స్టిట్యూట్ అఫ్ హైయర్ ఎడ్యుకేషన్ చెన్నై ముందుకు రావటం జరిగింది.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఎమ్మెస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ప్రతిభా గణేషన్, రాజమోహన్ రెడ్డి, సంస్థల ప్రతినిధులు హర్షవర్ధన్, అరవింద్, గౌతమ్ కృష్ణ , ఇందుమతి, తానీషి పొన్నమ్మ, అన్నపూర్ణ కశ్యప్, ప్రీతి, దివ్య, మాలవి, తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్‌గా రాజా గౌడ్



నిజామాబాదు జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 19: నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా రాజా గౌడ్ బదిలీపై రానున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)గా విధులు నిర్వహిస్తున్న రాజా గౌడ్‌ను నిజామాబాద్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా ప్రభుత్వం నియమించింది. త్వరలో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. గతంలో బోధన్ ఆర్డీవోగా పనిచేశారు. దీంతో నిజామాబాద్ జిల్లా భౌగోళిక పరిస్థితులు, రెవెన్యూ వ్యవస్థపై ఆయనకు ఇప్పటికే అవగాహన ఉంది. గతంలో జిల్లాలో పనిచేసిన అనుభవం ప్రస్తుత బాధ్యతల్లో ఉపయోగపడుతుందని అధికారులు, సిబ్బంది భావిస్తున్నారు.రెవెన్యూ పరిపాలన, భూసంబంధిత అంశాలు, ప్రజల నుంచి వచ్చే సమస్యల పరిష్కారంలో ఆయన కీలకంగా వ్యవహరించనున్నారు.

# తిమ్మాజి పల్లి తండా లో సోలార్ లైట్ల ఏర్పాటు రాయికల్ టోల్ ప్లాజా వారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు

టోల్ ప్లాజా యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన తండా సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం పరిధిలోని కడియాలకుంట తాండా గ్రామ పంచాయతీ పరిధిలోని తిమ్మాజిపల్లి తాండా, బూరుగడ్డ తాండా మరియు కడియాలకుంట తాండాలో రాయికల్ టోల్ ప్లాజా వారి సహకారంతో సోలార్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామ ప్రజల భద్రత, రాత్రి వేళల్లో మెరుగైన వెలుతురు మరియు ప్రజలకు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో, గ్రామ సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ అభ్యర్థన మేరకు ఈ సోలార్ లైట్లను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కడియాలకుంట తాండా గ్రామ పంచాయతీ మరియు గ్రామ ప్రజల తరఫున రాయికల్ టోల్ ప్లాజా యాజమాన్యానికి సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమానికి సహకరిస్తున్న రాయికల్ టోల్ ప్లాజా వారి సేవలను గ్రామ పంచాయతీ తరఫున అభినందించారు.రాజు నాయక్ చౌహాన్సర్పంచ్ కడియాలకుంట తాండా గ్రామ పంచాయతీ

# ఒక్క సి సి కెమెరా వంద మంది పోలీసులతో సమా నం

ఎస్సై సతీష్ రెడ్డి

నారాయణపేట ఆగస్టు 19:ఒక్క సి సి కెమెరా వంద మంది పోలీసులతో సమా నమని ప్రతి గ్రామంలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకో వాలని నారాయణపేట రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి అన్నారు.మన ఊరు మన పోలీస్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట మండలంలోని బుధవారం అభంగాపూర్ గ్రామంలో ప్రజలకు పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్ర మాలు, ప్రజల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి అవగాహన కల్పించారు.ప్రజలకు పోలీస్ శాఖతో మరింత సన్నిహిత సంబం ధాలు ఏర్పడేలా, గ్రామాల్లో శాంతిభద్రతలు, చట్టపరమై న అంశాలు, ప్రజల భద్రత కు సంబంధించిన సమాచా రాన్ని చేరవేయడంలో పోలీస్ వాల్ ఎంతో ఉప యోగకరంగా ఉంటుందని తెలిపారు.అనంతరం గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్ లు, అనుమానాస్పద లింకులు, నకిలీ ఆఫర్లు, బ్యాంకింగ్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ టి పి,పిన్,సి వి వి బ్యాంకు ఖాతా వివరాలు, పాస్ వర్డ్లు ఇతరులకు వెల్లడిం చవద్దని సూచించారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు సమాచారం అందించాలని, సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్ఐ తెలి పారు. యువత గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండాల ని సూచించారు.గ్రామాల్లో నేరాల నియంత్రణ, నేర స్తులను గుర్తించడం, ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ముఖ్యమైన కూడళ్లు, ప్రధాన రహదా రులు, రద్దీ ప్రాంతాలు, గ్రామ ప్రవేశ--నిష్క్రమణ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజ లు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆదాయం పెంచేందుకు ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.- మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వేసుకునే పంటలపై దృష్టి సారించాలి

- రైతులకు మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త సూచన



మహబూబ్ నగర్ ఆగస్టు 19 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)రైతుల ఆదాయం పెంచడంతో పాటు నీటి వనరులు, భూసారాన్ని పరిరక్షించేందుకు ఉద్యానవన, తక్కువ నీటి వినియోగ పంటల సాగును ప్రోత్సహించాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు.బుధవారం భూత్పూర్ మండలం శేరిపల్లి గ్రామంలో జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో రైతులకు, గ్రామ సర్పంచ్‌లకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ సి.ఎం.డి జితేష్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ నినో ప్రభావం వల్ల వాతావరణ పరిస్థితులు మారి వర్షాభావం ఏర్పడుతున్నందున వరికి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, ఆయిల్‌పామ్, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు తదితర పంటల సాగుపై రైతులకు అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పంటల మార్పిడి, ఆధునిక సాగు పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు. తక్కువ వర్షపాతం, భవిష్యత్ వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో అధిక ఆదాయం ఇచ్చే పంటలను ఎంచుకోవాలన్నారు. రైతులకు నాణ్యమైన కూరగాయల నారు, విత్తనాలు, మల్చింగ్, పందిళ్ల సాగు వంటి సదుపాయాలను ప్రభుత్వం అందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు సమూహాలుగా ఏర్పడి సాగు వివరాలను ఉద్యానవన శాఖకు అందిస్తే అవసరమైన నారును తెప్పించి అందించే అవకాశం ఉందన్నారు. ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని, కొత్తకోట సమీపంలోని శంకరెడ్డిపల్లిలో నిర్మిస్తున్న ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వస్తే మార్కెటింగ్ సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. రైతులకు సబ్సిడీలు త్వరగా మంజూరు చేయాలని అధికారులను కోరారు. అదేవిధంగా దేవరకద్ర నియోజకవర్గంలోని గ్రామాల్లో తక్కువ వోల్టేజీ, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ తీగలు తదితర సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారి టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం డి. జితేష్ పాటిల్ ను కోరారు. అలాగే బూత్‌పూర్‌లో విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ సి.ఎం.డి జితేష్ పాటిల్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని కేవలం ఒకే పంటకు పరిమితం చేయకుండా పాడి, మేకల పెంపకం, చేపలు, తేనెటీగల పెంపకం, ఉద్యాన పంటలు, కూరగాయలు వంటి అనుబంధ రంగాలను సమన్వయం చేసుకోవాలని సూచించారు. కొత్త పంటలను ముందుగా చిన్న విస్తీర్ణంలో ప్రయోగాత్మకంగా సాగు చేసి, ఫలితాలను బట్టి విస్తరించాలన్నారు. మార్కెట్ అవకాశాలను ముందుగానే గుర్తించి ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. మట్టిని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, పంట అవశేషాలను కాల్చకుండా సేంద్రియ పదార్థాలుగా మార్చి భూమికి అందించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులు, అనిశ్చిత వర్షపాతం, భూగర్భ జలాల తగ్గుదలను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగు విధానంలో మార్పులు చేసుకోవాలని సూచించారు. వరి, పత్తితో పాటు కూరగాయలు, పూలు, ఆయిల్‌పామ్, పప్పుధాన్యాలు, నువ్వులు, ఆముదం వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు తమ గ్రామాల్లో కొంతమంది రైతులతో ప్రయోగాత్మకంగా పంటల మార్పిడిని ప్రారంభించి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం, విత్తనాలు, వ్యవసాయ సమాచారం అందించేందుకు జిల్లా యంత్రాంగం, సంబంధిత శాఖలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.అంతకు ముందు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వేణుగోపాల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో ఉద్యానవన శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను, రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీల గురించి వివరించారు. తక్కువ నీటితో సాగయ్యే కూరగాయలు, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను రైతులు చేపట్టాలని సూచించారు. డ్రిప్, మైక్రో ఇరిగేషన్, మల్చింగ్, పందిళ్లు, నాణ్యమైన నారు వంటి సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు. స్థానిక మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలను ఎంచుకుని ముందస్తు మార్కెటింగ్ ప్రణాళికతో సాగు చేయాలని సూచించారు.తొలుత, కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, సి. ఎం .డి జితేష్ పాటిల్ తో కలిసి శేరిపల్లి రైతులు వీరస్వామి, లక్ష్మయ్య సాగు చేస్తున్న కాకరకాయ, చిక్కుడుకాయ తోటలను పరిశీలించారు. రైతులు ఎకరాకు సుమారు రూ.20 వేల పెట్టుబడితో సాగు చేస్తున్నామని, అనుకూల దిగుబడి వస్తే మూడు నెలల్లో సుమారు రూ.2 లక్షల ఆదాయం వచ్చే అవకాశం ఉందని వివరించారు. అనంతరం ఉద్యానవన శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి సాగు ఉపకరణాలు, తేనె ఉత్పత్తులు, రైతులకు అందించనున్న కూరగాయల నారును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బాలకోటి, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, గ్రామ సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఫిలిప్పీన్స్ మైగ్రేషన్ పాలసీపై తెలంగాణ ఎన్నారై అడ్వైజరీ కమిటీ అధ్యయనం

గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం నివేదిక రూపకల్పనకు కృషి

ఇండియన్ ఎంబసీ, కమిషన్ ఆన్ ఫిలిప్పీన్స్ ఓవర్సీస్ అధికారులతో



నిజామాబాదు జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 19: ప్రపంచంలోనే మెరుగైన వలస విధానం అమలు చేస్తున్న ఫిలిప్పీన్స్ దేశంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నారై అడ్వైజరీ కమిటీ మూడు రోజుల స్టడీ టూర్ చేపట్టిందని నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పి ఆర్ వో ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ నుంచి గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వలస వెళ్లిన సుమారు 15 లక్షల మంది కార్మికుల సంక్షేమానికి సమగ్ర విధానం రూపొందించేందుకు ఈ పర్యటన చేపట్టినట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి వెల్లడించారు.తొలిరోజు ఉన్నతస్థాయి సమావేశంతొలిరోజు మంగళవారం మనీలా నగరంలోని ఇబీస్ స్టైల్స్ అరేనేట కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో తెలంగాణ ఎన్నారై అడ్వైజరీ కమిటీ బృందం పాల్గొంది. ఫిలిప్పీన్స్ లేబర్ మైగ్రేషన్, సివిల్ సొసైటీ సంస్థల స్పందన, లేబర్ మైగ్రేషన్ గవర్నెన్స్, అంతర్జాతీయ కార్మిక సంఘాల విధానాలు, గ్లోబల్ మైగ్రేషన్ యాక్షన్ ప్లాన్, లేబర్ మైగ్రేషన్ కారిడార్ల అనుభవాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ.. గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ కార్మికుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ గల్ఫ్ ఎన్నారై పాలసీని రూపొందించడంతో పాటు 'గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు' ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఫిలిప్పీన్స్‌లో అమలవుతున్న వలస విధానాలను అధ్యయనం చేసి, తెలంగాణకు అనువైన అంశాలను గుర్తించి సమగ్ర నివేదిక రూపొందిస్తామని తెలిపారు. ఈ నివేదిక రాష్ట్రంలో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి మెరుగైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించడంలో ఉపయోగపడుతుందని చెప్పారు.రెండో రోజు భేటీస్టడీ టూర్ లో భాగంగా రెండో రోజు బుధవారం తెలంగాణ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు మనీలాలోని ఇండియన్ ఎంబసీని సందర్శించారు. భారత రాయబారి హర్ష్ కుమార్ జైన్, ఫస్ట్ సెక్రటరీ నీలేష్ కుమార్ రాయ్‌లతో వలస కార్మికుల సంక్షేమం, వలస విధానాలు, విదేశాల్లో భారతీయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.అనంతరం కమిషన్ ఆన్ ఫిలిప్పీన్స్ ఓవర్సీస్ ఉన్నతాధికారులతో కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. ఫిలిప్పీన్స్‌లో అమలవుతున్న వలస విధానం, విదేశాలకు వెళ్లే కార్మికులకు అందించే సేవలు, ప్రభుత్వ సంస్థల సమన్వయం, కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ చర్యలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు.ఫిలిప్పీన్స్ వలస విధానంలోని విధివిధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, తెలంగాణ పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన మార్పులతో మెరుగైన వలస విధానాన్ని రూపొందించేందుకు కృషి చేస్తామని ఆది శ్రీనివాస్, డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి తెలిపారు. గల్ఫ్ కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడంలో ఈ అధ్యయనం కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.సమగ్ర నివేదికకు కృషిఫిలిప్పీన్స్ పర్యటనలో వివిధ ప్రభుత్వ సంస్థలు, అంతర్జాతీయ కార్మిక సంఘాలు, వలస విధాన నిపుణులతో జరుగుతున్న చర్చలు, అక్కడ అమలవుతున్న విధానాలపై సేకరిస్తున్న సమాచారాన్ని సమగ్రంగా విశ్లేషించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.తెలంగాణ గల్ఫ్ కార్మికులకు మెరుగైన రక్షణ, సంక్షేమం, న్యాయ సహాయం, వలసకు ముందు మరియు అనంతరం అవసరమైన సేవలు అందేలా భవిష్యత్ విధానాన్ని రూపొందించడమే ఈ అధ్యయన పర్యటన ప్రధాన ఉద్దేశమని వారు తెలిపారు.ఈ పర్యటనలో తెలంగాణ రాష్ట్ర ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ అంబాసిడర్ డాక్టర్ బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, నంగి దేవేందర్, స్వదేశ్ పరికిపండ్ల, ప్రొఫెసర్లు విజయ్ కొర్ర, జునుగూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా నల్లగొండ జిల్లా కమిటీ ప్రకటన.

## జిల్లా అధ్యక్షుడు బాకి నర్సింహ.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా నల్లగొండ జిల్లా కమిటీని జిల్లా అధ్యక్షుడు బాకి నర్సింహ ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడు డా. నాగం వర్షిత్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్, జిల్లా ఇన్‌చార్జ్ ఉదయ్ ప్రతాప్ ఆదేశాల మేరకు ఈ కమిటీని న ప్రకటించారు.

### కొత్త బాధ్యులు:

ఉపాధ్యక్షులు: గ్యార యాదగిరి, కొమరబోయిన లింగస్వామి, మెదరి సైదులు, దాసరి ఈశ్వర్, పిల్ల బుచ్చయ్యప్రధాన కార్యదర్శులు: చినేని జనయ్య, ఉబ్బపల్లి నంద, చిత్రం ఉదయ్‌కార్యదర్శులు: చేపూరి నర్సింహ, గునుకుంట శ్రీనివాస్, గుండాల యాదగిరి, బంగారు విజయ్, చిట్టూరి లక్ష్మయ్య, కత్తుల శివ కృష్ణకోశాధికారి: ఆదిమళ్ల దేవేందర్అధికార ప్రతినిధి: వట్టెపు గోవర్ధన్‌సోషల్ మీడియా. సమర్వాపు క్రాంతిఐటీ ఇన్‌చార్జ్: ఈసరం శరత్‌రాష్ట్ర కార్యాలయ సమన్వయ ఇన్‌చార్జ్: బోయ సాధనందజిల్లా కార్యవర్గ సభ్యులు: నల్ల నర్సింహ, నీరుడు రాజారాం, పందుల నర్సింహ, పొలిమేర నర్సింహ, తకెళ్ల లక్ష్మయ్య, జోగు శేఖర్, చిరుమర్తి రవి, మిడతపల్లి ప్రసాద్, ఏర్పుల యాదగిరి,కొత్తగా బాధ్యతలు చేపట్టిన వారందరికీ పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు.

## నర్సింగ్ కాలేజీ నిర్మాణం 18 నెలల్లో పూర్తి చేస్తాం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- 40 కోట్లతో నర్సింగ్ కాలేజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్



మహబూబ్ నగర్ ఆగస్టు 19 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)నర్సింగ్ కాలేజీ కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నామని, స్థలం సమకూర్చుకోవడం, ల్యాండ్ అక్విజిషన్‌లో ఎదురైన ఇబ్బందులను అధిగమించి, మెడికల్ కాలేజీ క్యాంపస్‌లోనే నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.నర్సింగ్ కళాశాల మరియు హాస్టల్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నగరంలోని తిరుమల హిల్స్ నందు మెడికల్ కాలేజీ క్యాంపస్‌లోనే ఐదు ఎకరాల స్థలాన్ని నర్సింగ్ కాలేజీకి కేటాయించి, రూ.40 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ నిధులతో నర్సింగ్ కాలేజీ భవనం, హాస్టల్ భవనాలను రెండు బ్లాకులుగా నిర్మించనున్నట్లు తెలిపారు. మొత్తం దాదాపు 90 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణ పనులు చేపడుతున్నామని వెల్లడించారు. ఇందులో కాలేజీ బ్లాక్ సుమారు 45,062 చదరపు అడుగులు, హాస్టల్ బ్లాక్ సుమారు 44,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం జరగనుందని తెలిపారు. నర్సింగ్ కాలేజీ నిర్మాణాన్ని 18 నెలల్లో పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారని, నిర్ణీత సమయంలో పనులు పూర్తయితే మహబూబ్‌నగర్‌కు ఇది ఒక గొప్ప ఆస్తిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. త్వరలో ప్రారంభం కానున్న కొత్త జనరల్ హాస్పిటల్‌కు నర్సింగ్ విద్యార్థుల సేవలు, శిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. మెడికల్ కాలేజీ క్యాంపస్ నుంచి జనరల్ హాస్పిటల్‌కు బస్ సౌకర్యం కల్పిస్తే నర్సింగ్ విద్యార్థులు,ట్రైనీలు క్రమం తప్పకుండా ఆసుపత్రికి వెళ్లి ప్రాక్టికల్ శిక్షణ పొందడంతో పాటు ప్రజలకు సేవలందించే అవకాశం ఉంటుందన్నారు.నర్సింగ్ కాలేజీ అత్యాధునిక సదుపాయాలతో, అద్భుతమైన వసతులతో నిర్మించనున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన శిక్షణ అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ లలిత భానుచందర్, నాయకులు మైత్రి యాదయ్య, వాల్దాస్ ప్రతాప్ గౌడ్, జేసిఆర్, శ్రీశైలం, గ్యాస్ అంజి, గోపాల్ మెడికల్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ రమేష్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రాగిణి తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను ప్రారంభించాలి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు19(లోకల్ గైడ్ న్యూస్):డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చే ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్ణీత గడువులో పరిష్కరించాలి,అర్హత కలిగిన ప్రతి ఓటరు హక్కును పరిరక్షించేందుకు అన్ని చర్యలు,జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి,సర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి చాహత్ బాజ్ పాయి, ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఆగస్టు 17న విడుదలైన డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో అన్ని స్థాయిల్లో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించి, వారి నుంచి వచ్చే అభిప్రాయాలు, క్లెయిమ్స్, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం స్వీకరించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల వారీగా గుర్తించిన అనామలీస్ , మ్యాపింగ్ జరగని ఓటర్ల వివరాలను పరిశీలించాలని, సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. నోటీసుల జారీ ప్రక్రియను నిబంధనల ప్రకారం చేపట్టి, సంబంధిత ఓటర్లకు తమ వివరణను అందించే అవకాశం కల్పించాలని సూచించారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చే ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్ణీత గడువులో పరిష్కరించాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ప్రతి దశను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల వారీగా గుర్తించిన మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ కేసులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నోటీసుల జారీ అనంతరం ఓటర్ల నుంచి అందే వివరణలు, సంబంధిత పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ వీసీ లో కలెక్టర్ మాట్లాడుతూ..మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ గుర్తించిన వారికి నోటీసులు జారీ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై అందే ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్ణీత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా జిల్లాలో అన్ని విధాలుగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.అర్హత కలిగిన ప్రతి ఓటరు హక్కును పరిరక్షించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు వెంకటేష్, వెంకన్న, ఎలక్షన్ సూపరింటెండెంట్ జగత్ సింగ్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాటారంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



కాటారం, ఆగస్టు 19, లోకల్ గైడ్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ అయ్యప్ప ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కాటారం మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మండల కేంద్రంలో సమావేశమై ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రఫీ అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభ్యులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుల శివ మాట్లాడుతూ కాలానికి ఆగే శక్తి లేదని, కానీ ఆ కాలాన్ని ఆపే అద్భుత శక్తి కేవలం కెమెరాకు మాత్రమే ఉందన్నారు. వేగంగా గడిచిపోయే కాలంలో మనుషుల జీవితాల్లోని అమూల్యమైన క్షణాలను బంధించి, వాటిని జీవితాంతం తీపి గుర్తుగా మిగిల్చే అదృష్టం ఫోటోగ్రాఫర్లకే దక్కిందని కొనియాడారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా కొత్త మెళకువలు నేర్చుకుంటూ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుమ్మడి సందీప్, ఉపాధ్యక్షుడు తోట మాధవ్, ప్రధాన కార్యదర్శి బొల్లెడ్ల రాజబాబు, కోశాధికారి నారా నరేందర్, జిల్లా కుటుంబ భరోసా ఇన్‌చార్జి తోటంబర్ల రాజేంద్రప్రసాద్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి పారిపెల్లి శ్యామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కాటారపు రమేష్, సామ్రాట్, మేకల రమేష్, నల్లవేణి దేవేందర్, ఏనుగుల ప్రకాష్, అయిటిపాముల శ్రావణ్, అంగడి ప్రసాద్, దినేష్, సత్యం, ఎండి ఖలీల్ పాషా, బింగి ధను, మహిళా ఫోటోగ్రాఫర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జల సంరక్షణ పనులపై కేంద్ర బృందం పరిశీలన.

- నూరుల్లాపూర్, మద్వాపూర్, రొంపల్లిలో క్షేత్రస్థాయి తనిఖీలు.



లోకల్ గైడ్/బంట్వారం: జలసంచయ్ జన్ భాగీదారి ( జె ఎస్ జె బి 2.0) కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో చేపడుతున్న నీటి సంరక్షణ పనులను కేంద్ర బృందం బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు సదరన్ రీజియన్, హైదరాబాద్ సీనియర్ సైంటిస్ట్, జె ఎస్ జె బి 2.0 చీఫ్ నోడల్ ఆఫీసర్ డా. ఎస్.ఎస్. విట్టల నేతృత్వంలో అధికారులు నూరుల్లాపూర్, మద్వాపూర్, రొంపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుదల కోసం చేపట్టిన పనులను అధికారులు పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యత, వాటి ద్వారా కలుగుతున్న ప్రయోజనాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షపు నీటిని వృథాగా పోకుండా ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా గ్రామస్థాయిలో మరిన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి సంరక్షణ పనులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు పేర్కొన్నారు. గ్రామాల్లో నీటి వనరులను పరిరక్షించడంతో పాటు వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అడిషనల్ డీఆర్డీఓ ఎం. సత్తయ్య, ఎంపీడీఓ ఎ. రాములు, ఎంపీఓ నాగరాజు, కోఆర్డినేటర్ జె. సైదులు, ఏపీఓ సుధాకర్, ఈసీ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణపేట -- మక్తల్ -- నర్వ -- కురుమూర్తి -- వన పర్తి నూతన పల్లె వెలుగు బస్సును ప్రారంబించిన మంత్రి శ్రీహరి



నారాయణపేట ఆగస్టు 19:నారాయణపేట ప్రాంత ప్రజల రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో నారాయణపేట నుండి మక్తల్, నర్వ, కురుమూర్తి మీదుగా వనపర్తి వరకు నూతన పల్లె వెలుగు బస్సు సర్వీస్ ను బుధవారం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు.ఈ కార్య క్రమంలో నారాయణపేట డిపో మేనేజర్ రామ్మోహ న్ , డిపో అధికారులు ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డి ఎం మాట్లాడుతూ ఈ బస్సు నారాయణపేట నుండి బయలుదేరి ఉదయం 6:50 గంటలకు మక్తల్‌కు చేరుకుంటుంది. అక్కడి నుండి ఉదయం 7:05 గంటలకు బయలుదేరి నర్వ, కురుమూర్తి మీదుగా ఉదయం 9:40 గంటలకు వనపర్తికి చేరుకుంటుందనీ తెలిపారు.వనపర్తి నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరి మక్తల్‌కు 12:35 గంటలకు చేరుకుం టుందనీ. అనంతరం మధ్యాహ్నం 1:00 గంటలకు మక్తల్ నుండి బయలుదేరి వనపర్తికి మధ్యాహ్నం 3:35 గంటల కు చేరుకుంటుందనీ తెలిపారు.వనపర్తి నుండి మధ్యాహ్నం 3:50 గంట లకు బయలుదేరి కురు మూర్తి, నర్వ, మక్తల్ మీదుగా ప్రయాణించి రాత్రి 7:25 గంటలకు నారాయ ణపేటకు చేరుకుంటుందనీ తెలిపారు.ఈ నూతన బస్సు సర్వీస్ ద్వారా నారాయణపేట, మక్తల్, నర్వ, కురుమూర్తి, వనపర్తి ప్రాంతాల ప్రజలకు ప్రయా ణ సౌకర్యం మరింత మెరుగుపడనుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, భక్తులు,సాధారణ ప్రయాణికులకు ఈ సర్వీస్ ఎంతో ఉపయోగకరంగాఉంటుందన్నారు. ఈ ప్రాంతాల ప్రజ లు నూతన పల్లె వెలుగు బస్సు సర్వీస్‌ను సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

## నేడు మక్తల్ కు మంత్రి సీతక్క రాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాం రెడ్డి



నారాయణ పేట ఆగస్టు 19: తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఈ నెల 20న మక్తల్ కు వచ్చి వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారనీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివరామ్ రెడ్డి తెలిపారు.పర్యటనలో మాగనూరు మండలంలోని అన్ని గ్రామాల ముఖ్యమైన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీలు మాజీ జడ్పిటి సిలు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ఉపసర్పం చులు ఎస్సీ సెల్ బీసీ సెల్ మైనార్టీ సెల్ , యువజన నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందరూ పెద్ద సంఖ్యలో ఉదయం 10 గంటలకు కాచువార్ టోల్గేట్ నుండి ద్వారకా ఫంక్షన్ వరకు బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.

## బెల్ట్‌షాపులపై చర్యలు తీసుకోవాలి.

లోకల్ గైడ్/బంట్వారం: మండలంలో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్‌షాపులపై చర్యలు తీసుకుని, గ్రామాల్లో మద్యం విక్రయాలను నియంత్రించాలని భారత ఏకలింగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పబ్లిక్ న్యూస్ జిల్లా రిపోర్టర్ కావలి నర్సిములు బంట్వారం ఎస్ఐ విమలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని పలు కిరాణా దుకాణాల్లో ఉదయం వేళల నుంచే అర్ధరాత్రి వరకు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని ఆరోపించారు. మద్యానికి బానిసవుతున్న యువత కుటుంబ కలహాలకు, గ్రామాల్లో గొడవలకు పాల్పడుతున్నారని తెలిపారు. తాగిన మైకంలో క్షణికావేశానికి లోనై ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సల్బత్తాపూర్ గ్రామంలో గత నెల రోజులుగా తరచూ గొడవలు జరుగుతున్నాయని, గ్రామంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి బెల్ట్‌షాపుల నిర్వహణను అరికట్టాలని కోరారు. అక్రమ మద్యం విక్రయాలపై తనిఖీలు నిర్వహించి, గ్రామాల్లో మద్యపానాన్ని నియంత్రించేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలని నర్సిములు విజ్ఞప్తి చేశారు.

# "పాఠాలు చెప్పిన టీచర్‌ను హతమార్చిన విద్యార్థులు

జిల్లాలో సంచలనం సృష్టించిన కొండమల్లేపల్లి నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ కల్లు రూపారెడ్డి హత్య కేసును ఛేదించిన నల్లగొండ జిల్లా పోలీస్.

శాస్త్రీయ దర్యాప్తుతో కీలక ఆధారాలు, దోపిడీ కోసం దారుణ హత్య,సోషల్ మీడియాలో హత్యపై అన్వేషణా, ఇద్దరు పదో తరగతి విద్యార్థుల అరెస్ట్ .

బాబు'అనే ఒకే ఒక్క మాటతో వీడిన హత్య మిస్టరీ .

రూ.1.54 లక్షల నగదు ,కత్తి, ఐఫోన్, సెల్‌ఫోన్లు స్వాధీనం.

జిల్లా యస్పీ శరత్ చంద్ర పవార్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. ఈనెల 11న కొండమల్లేపల్లి పరిధిలో నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ కల్లు రూపారెడ్డి దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్యకు పాల్పడిన ఇద్దరు అదే స్కూల్ చెందిన పదవ తరగతి విద్యార్థులను అరెస్టు చేసినట్లు ఎస్పీ శరత్చంద్ర పవర్ తెలిపారు బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ కేసును సవాలుగా తీసుకుని వెంటనే దేవరకొండా డియస్పీ అద్వర్యంలో 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.నేరస్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఆధునిక దర్యాప్తు పద్ధతులను ఉపయోగిస్తూ అన్ని కోణాల్లో విచారణ కొనసాగించాలని ప్రత్యేక బృందాలకు ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.కేసు దర్యాప్తులో భాగంగా ఫోరెన్సిక్ ఆధారాలు, ఫింగర్‌ప్రింట్స్, డాగ్ స్క్వాడ్, సీసీ కెమెరా ఫుటేజీ, ఇతర సాంకేతిక ఆధారాలు, పాత నేరస్తుల వివరాలు, అనుమానితుల కదలికలు, రౌడీషీటర్ల వెరిఫికేషన్ తదితర అంశాలను ప్రత్యేక బృందాలు క్షుణ్ణంగా పరిశీలించారు.హత్య జరిగిన ప్రదేశంతో పాటు పరిసర ప్రాంతాల్లో సుమారు 30 కిలోమీటర్ల పరిధిని 360 డిగ్రీల కోణంలో పరిశీలిస్తూ, సుమారు 70 సీసీ కెమెరాల ఫుటేజీలను ప్రతిరోజూ రాత్రి పగలు కష్టపడి విశ్లేషించారు.టెక్నికల్ అనాలసిస్, ఇన్ఫర్మేషన్ టీమ్స్‌తో కలిపి మొత్తం 5 ప్రత్యేక బృందాల్లో సుమారు 40 మంది పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం శ్రమించి 80 మందికి పైగా అనుమానితులను విచారించారు.

### కేసును కీలక మలుపు తిప్పిన ఒకే ఒక్క పదం!

హత్యకు ముందు రూపారెడ్డి తన చిన్నమ్మతో ఫోన్‌లో మాట్లాడుతున్న సమయంలో చివరిగా "బాబు" అని పలికారు. అనంతరం ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో, "ఆమె చివరిగా బాబు అని ఎవరిని ఉద్దేశించి మాట్లాడారు?" అనే ప్రశ్న పోలీసుల దర్యాప్తులో కీలకంగా మారింది.ఈ కోణంలో విచారణ చేపట్టగా, రూపారెడ్డి తన పాఠశాలలో విద్యార్థులను సాధారణంగా "బాబు" అని పిలిచేవారని పోలీసుల దృష్టికి వచ్చింది. దీంతో దర్యాప్తు పాఠశాల విద్యార్థుల వైపు మళ్లింది.ప్రిన్సిపల్ మరణానికి సంతాప సూచకంగా పాఠశాలకు వరుసగా ఆరు రోజులు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులను విచారించడంలో కొంత ఆలస్యం జరిగింది. పాఠశాల పునఃప్రారంభమైన అనంతరం పోలీసులు విద్యార్థులను ఒక్కొక్కరిని సున్నితంగా విచారిస్తూ దర్యాప్తును కొనసాగించారు.ఈ క్రమంలో రెండు రోజులుగా పాఠశాలకు హాజరుకాని కొంతమంది విద్యార్థులపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.వారిలో అయిదుగురు విద్యార్థులు కొత్తగా జల్సాలకు అలవాటు ఐనా వారిపై ప్రత్యేక దృష్టి సాదించినారు. నేరస్థలం లో లభించిన సిసిటివి ఫూటేజ్ లు అనుమానిత విద్యార్థులతో సరిపోలడంతో వారిపై ప్రత్యేక దృష్టి సారించి నేరానికి పాల్పడినది సదరు విద్యార్దులే అని నిర్దారించుకొని నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు ఉదయం 11:30 గంటల సమయంలో పెండ్లిపాకల "శ" రోడ్డు నుండి మల్లేపల్లి వస్తున్నగా దొనియాల ళ రోడ్ వద్ద బైక్‌పై వస్తున్న పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులను అదుపులోకి తీసుకుని సున్నితంగా విచారించి తనిఖీ చేయగా లోదుస్తుల్లో నగదు దాచుకున్నట్లు గుర్తించారు. అందులో సుమారు రూ.1.54 లక్షల నగదు, అలాగే స్వాదీన పరుచుకున్న మూడు 500 నోట్లపై రక్తపు మరకలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. నగదు ఎక్కడి నుంచి వచ్చిందని విచారించగా, ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్యకు పాల్పడి నగదును అపహరించినట్టు వెల్లడించినారు చట్టంతో సంఘర్షణ పడిన బాలుర పదో తరగతి విద్యార్థి, (నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్) పుల్సింగ్ తండా, కొండమల్లేపల్లి మండలం, నల్లగొండ జిల్లా. మరొకరుపదో తరగతి విద్యార్థి, (నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్) పిల్యతండ, కొండమల్లేపల్లి మండలం, నల్లగొండ జిల్లా.హత్యకు పథకం ఎలా రచించారు అంటేనిందితులు ఇద్దరూ నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ పాఠశాల నందు 10 తరగతి చదువుతు హాస్టల్ నందు ఒకే గాది లో ఉంటున్నారు. వీరు జల్సాలు, చెడు వ్యసనలకు అలవాటుపడి హాస్టల్ గదులలో వారి తల్లి తండ్రులకు తెలియ కుండ సెల్ ఫోన్ లు వినియోగిస్తూ సోషల్ మీడియా , యూట్యూబ్ లలో డబ్బులు తేలికగా ఏలా సంపాదించాలి అని వెతుకెవారు. గతనెలలో వీరిద్దరు హాస్టల్ లో డబ్బులతో ప్రికిపాల్ కి దొరుకుతారు అట్టి విషయం లో ప్రిన్సిపల్ వారియొక్క తల్లి తండ్రుల సమక్షంలో మందలించగ ఇట్టి విషయాన్ని మనసులో పెట్టుకొని ప్రిన్సిపల్ పై కక్ష పెంచుకుంటారు., ప్రిన్సిపల్ రూపారెడ్డి వద్ద పెద్ద మొత్తంలో డబ్బు ఉంటుందని భావించి సోషల్ మీడియాలో ఆదారాలు దొరకుండా హత్యపై అన్వేషనా చేసి హత్యకు పాల్పడి నగదును అపహరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. పథకంలో భాగంగా వీరిద్దరు గత వారం రోజులనుండి ప్రిన్సిపల్ రూపారెడ్డి ని అంతమొందించాలని సాంకేతికంగా దొరకాకుండా రెక్కి నిర్వహించి వారి ప్రణాళికలో భాగంగా మంగళవారం సాయంత్రం సుమారు 4 గంటలకు పాఠశాల నుంచి ఇంటికి వెళ్లి, బ్యాగులో నుంచి ఎరుపు రంగు హుడీ టీషర్ట్, ప్యాంట్ తీసుకుని వచ్చాడు. అనంతరం కొండమల్లేపల్లిలో ఇద్దరు కలిసి కత్తి, గ్లౌజులు కొనుగోలు చేశారు.రూపారెడ్డి ఇంటి సమీపంలోని వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకుని, ఎవరైనా వస్తున్నారా అని ఒకరు గమనిస్తుండగా మరొకరు ఇంటి వెనుక భాగం నుంచి లోపలికి ప్రవేశించాడు. అప్పటికే తెరిచి ఉన్న వంటగది ద్వారా ఇంట్లోకి ప్రవేశించి రూపారెడ్డిపై కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.అనంతరం బెడ్‌రూమ్‌లో ఉన్న 2.50 లక్షల నగదును తీసుకుని ఇంటి వెనుక గోడ దూకి నిర్మానుష్య ప్రాంతం నుంచి వెళ్లిపోయారు. కత్తి, గ్లౌజులు, మాస్క్, సెల్‌ఫోన్‌ను చెట్ల పొదల్లో పడేశారు. కొంత దూరంలో బట్టలు మార్చుకుని, ఎరుపు రంగు హుడీని డ్రైనేజీలో వేసి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు విచారణలో వెల్లడైంది.స్వాధీనం చేసుకున్న వస్తువులు..పోలీసులు నిందితుల నుంచి రూ.1.54 లక్షల నగదు, మృతురాలి ఐఫోన్, హత్యకు ఉపయోగించిన కత్తి, చేతి గ్లౌజులు, మాస్కులు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును ఛేదించడంలో విశేష ప్రతిభ కనబరిచిన దేవరకొండ డీఎస్పీ ఎం వి . శ్రీనివాసరావు, మల్లెపల్లి సీఐ ఏ . నవీన్ కుమార్, సీసీస్ ఇన్‌స్పెక్టర్ ఎం . జితేందర్ రెడ్డి, మల్లెపల్లి ఎస్ఐ ఏ . రమేష్, చింతపల్లి ఎస్ఐ ఎం . రామ్మూర్తి, గుడిపల్లి ఎస్ఐ డి . నరసింహులు, గుర్రంపోడు ఎస్ఐ న్ . వెంకన్న, సీసీస్ ఎస్ఐ యు . సురేష్, హెడ్ కానిస్టేబుళ్లు కరుణాకర్, విష్ణువర్ధనగిరి, వహీద్ పాషా, నాగార్జున ప్రసాద్, పుష్పగిరి, ప్రసాద్ రావు, ఫయాజ్, ప్రభాకర్, కానిస్టేబుళ్లు హేము నాయక్, గులాం దస్తగిరి, సాయికుమార్, శివరాజ్, ఎండ్ జునైద్ అహ్మద్, నరేష్, సాయి, కె . కమల్ కిషోర్, వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్, శరన్ రెడ్డి, నాగరాజు, అనిల్, హెచ్‌జీ శేఖర్‌లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అభినందించి రివార్డులు ప్రకటించారు ల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మాట్లాడుతూ, కేసులో ప్రతి చిన్న ఆధారాన్ని కూడా శాస్త్రీయంగా విశ్లేషిస్తూ, అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టిన పోలీసు బృందాల కృషి అభినందనీయమని తెలిపారు. నేరం చేసిన వారు ఎంత తెలివిగా వ్యవహరించినా శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక పరిజ్ఞానం, సమన్వయంతో దర్యాప్తు చేస్తే నేరాన్ని ఛేదించవచ్చని పేర్కొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బలకమర్రి రెంరెడ్డి



## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేయాలి.

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి .




మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఆగష్టు 19 ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనమలిస్ ఓటర్లకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చట్టసి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్




నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముసాయిదా ఓటరు జాబితా, జిల్లాల వారీగా గుర్తించిన మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ వివరాలు, నోటీసులు జారీ, తదనంతరం విచారణ నిర్వహించే ప్రక్రియపై అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నో మ్యాపింగ్, అనమలిస్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనంగా 395 మంది ఎఈఆర్ఓ లను కేటాయించి, వారికి కొత్త లాగిన్లు ఏర్పాటు చేసి, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి, నిర్ణీత విధానంలో విచారణ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో గుర్తించిన 1 లక్ష 70 వేల 967 మ్యాపింగ్ కాని, అనామలీస్ ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు, సంబంధిత సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి నోటీసుల జారీ, విచారణ ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండలాధికారి శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుల యాక్ట్ కమిషనర్‌గా వికలాంగుడినే నియమించాలి.

లేకుంటే మంత్రి నివాసం, గాంధీభవన్ ముట్టడి --- గిద్దె రాజేష్ హెచ్చరిక.



చివ్వెంల, ఆగస్టు 19 రాష్ట్ర వికలాంగుల యాక్ట్ కమిషనర్‌గా వికలాంగుడినే నియమించాలని, సకలాంగుడిని నియమిస్తే సహించేది లేదని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యలను ప్రత్యక్షంగా అనుభవించిన వారికే వాటిపై పూర్తి అవగాహన ఉంటుందని, వికలాంగుల హక్కుల చట్టం--2016 సమర్థవంతంగా అమలు కావాలంటే కమిషనర్‌గా వికలాంగుడినే నియమించాలని ఆయన అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుంపుల గ్రామంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ ముఖ్య నాయకుల సమావేశానికి గిద్దె రాజేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల యాక్ట్ కమిషనర్‌గా సకలాంగుడిని నియమిస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల పెన్షన్‌ను రూ.6,000కు పెంచాలని, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలోని వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు.వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా, శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించేలా అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామీల సాధన కోసం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని గిద్దె రాజేష్ హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నివాసంతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్‌ను ముట్టడించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమం చేపడతామని తెలిపారు.ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మున్నా మధు యాదవ్, రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ ఎరువుల వాడకం తగ్గించాలి

### వ్యవసా సహాయ సంచాలకులు అంజని మిశ్రా



మంథని, 19 ఆగష్టు : మంథని మండలం సూర్యపల్లి రైతు వేదికలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ద్వారా నూనె గింజల సాగు, ప్రకృతి వ్యవసాయం, కిచెన్ గార్డెనింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ మిశ్రా, కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ వినోద్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజనీ మిశ్రా మాట్లాడుతూ కృత్రిమ ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య నూనె గింజల సాగు, కిచెన్ గార్డెనింగ్‌పై రైతులకు అవగాహన కల్పించారు. కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ మాట్లాడుతూ కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచడంతో పాటు పప్పు దినుసుల సాగును ప్రోత్సహించాలని వివరించారు.

## వేదాల సారాంశం సమాజానికి ఆదర్శం

### చతుర్వేద పరిచయం' పుస్తక ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి



ఉమ్మడి ఖమ్మం జిల్లా)మన సనాతన ధర్మానికి ముఖ్యాధారాలైన నాలుగు వేదాలు, ఉపనిషత్తులలోని అమూల్యమైన ఆధ్యాత్మిక విషయాలను సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యేలా సులభ శైలిలో అందించడం అభినందనీయమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం వీడీఓ కాలనీకి చెందిన విశ్రాంత దేవాదాయ శాఖాధికారి (ఈఓ) ఇందూరు కృష్ణమాచారి రచించిన 'చతుర్వేద పరిచయం' అనే ఆధ్యాత్మిక గ్రంథాన్ని మంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. సాధారణంగా చదవడానికి కఠినంగా ఉండే వేదాలలోని ముఖ్యాంశాలను అధ్యయనం చేసి, వాటి సారాంశాన్ని సమాజానికి ఉపయోగపడేలా పుస్తకరూపంలో తీసుకురావడం శుభపరిణామమన్నారు. ఈ గ్రంథం ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పెంపొందించడానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత ఇందూరు కృష్ణమాచారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మిక్కిలినేని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యలపై మహాధర్నాను జయప్రదం చేయాలి

### ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి.. ఉద్యోగ నోటిఫికేషన్లు క్రమం తప్పకుండా విడుదల చేయాలి



సత్తుపల్లి :రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని నిరుద్యోగ కొలికపోగు సర్వేశ్వరరావు, సీపీఎం పార్టీ సత్తుపల్లి పట్టణ కార్యదర్శి యువతకు పిలుపునిచ్చారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయడంతో పాటు ఉద్యోగ నోటిఫికేషన్లను క్రమం తప్పకుండా విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న యువత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఖమ్మం కలెక్టరేట్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఎస్ఐ, కానిస్టేబుల్ శిక్షణ

- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.





మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఆగష్టు 19 (మందమర్రి మండల కేంద్రంలో కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఉచిత శిక్షణ కేంద్రం ద్వారా ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకానికి అవసరమైన శిక్షణను అభ్యర్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. అవకాశం ఉన్న చోట వచ్చిన ఉద్యోగాన్ని విధిగా నిర్వహించాలని, అభివృద్ధి చెందాలని తెలిపారు. నిరుద్యోగ యువత కొరకు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేసి వృత్తి విద్యా కోర్సులను అందించడం జరుగుతుందని, సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యువతకు ఖరీదైన శిక్షణ భారం కాకూడదనే ఉద్దేశంతో ఉచిత శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విదేశీ ఉద్యోగాలలో రాణించాలని తెలిపారు. ఈ ప్రాంతం నుండి వందలాదిమంది యువత ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాలను వెలుగులు నింపాలని తెలిపారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి వృత్తి విద్యా శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకాల కొరకు అభ్యర్థులకు శిక్షణ అందించేందుకు ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. పోటీ ప్రపంచంలో ఏకాగ్రతతో శిక్షణ పొంది పట్టుదలతో ఉపాధి కొరకు ప్రయత్నిస్తేనే విజయం సాధించవచ్చని తెలిపారు.



విదేశాలలో ఉద్యోగం కొరకు జర్మన్ భాష నేర్చుకుంటున్న అభ్యర్థులు

## గిరిజన కుటుంబాల ఆత్మనిర్భరతే లక్ష్యం

### రెడ్డిగూడెంలో 'గ్రామీణ ప్రగతి' ప్రారంభం.. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ







అశ్వరావుపేట ఆర్సి/ ఆగస్టు 19(గిరిజన కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి కల్పించి, వారిని ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేపట్టిన 'గ్రామీణ ప్రగతి' కార్యక్రమాన్ని బుధవారం రెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా ప్రారంభించారు. నాబార్డ్ సహకారంతో చేస్టుడ్ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ గిరిజన కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి జీవనోపాధి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు నాబార్డ్ , స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన ఆదాయ మార్గాలను కల్పించి గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని పేర్కొన్నారు.

### 301 గిరిజన కుటుంబాలకు జీవనోపాధి అవకాశాలు

రెడ్డిగూడెం గ్రామంలోని 301 గిరిజన కుటుంబాలకు వారి ఆర్థిక పరిస్థితులు, ఆసక్తులు, స్థానిక వనరులకు అనుగుణంగా వివిధ జీవనోపాధి యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా మేకల పెంపకం, పాడి పశువుల పెంపకం, కోళ్ల పెంపకం, కుట్టు మిషన్లు, కిరాణా దుకాణాలు, పళ్ల తోటలు, తేనెటీగల పెంపకం, వెదురు ఉత్పత్తుల తయారీ తదితర రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు.

### ఆత్మనిర్భరతే ప్రధాన లక్ష్యం

గిరిజన కుటుంబాలకు తాత్కాలిక సహాయం అందించడం మాత్రమే కాకుండా, వారు స్వయంగా ఆదాయం సమకూర్చుకునేలా చేయడమే 'గ్రామీణ ప్రగతి' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ చిన్న వ్యాపారాలు, పశుపోషణ, వ్యవసాయ ఆధారిత కార్యకలాపాల ద్వారా కుటుంబాల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళలు, యువతకు కూడా ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కుటుంబాల ఆర్థిక స్థిరత్వంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.నాబార్డ్ -- చేస్టుడ్ సహకారంతో అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా గిరిజన కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి కల్పించి, వారిని ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో నిర్వాహకులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## ఉపాధ్యాయులకు పాఠశాల సముదాయ సమావేశాలు



మంథని, ఆగస్టు 19 : మంథని మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మొదటి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోసం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దాసరి లక్ష్మి మాట్లాడుతూ గత ఏడాది విద్యార్థుల విద్యాభివృద్ధికి పలు వినూత్న కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆ కార్యక్రమాలు పాఠశాల స్థాయిలో విజయవంతమయ్యాయని, అదే స్ఫూర్తితో ఈ విద్యా సంవత్సరం కూడా వివిధ అంశాల్లో మంథని మండలంలోని పాఠశాలలు ప్రతిభ కనబరిచి జిల్లాలో ఉన్నత స్థానాన్ని సాధించాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు మోసం శ్రీనివాస్ మాట్లాడుతూ సమావేశంలో సూచించిన అంశాలను అన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ఉపాధ్యాయుల సమష్టి కృషితో కాంప్లెక్స్, మండల స్థాయిలో ప్రగతి సాధించి జిల్లా స్థాయిలో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకోవచ్చని పేర్కొన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ జారీ చేసిన అకాడమిక్ క్యాలెండర్‌ను దాసరి లక్ష్మి, మోసం శ్రీనివాస్ ఆవిష్కరించి పాఠశాలలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు లోకే రాజ్ పవన్, మద్ది రాము, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు మల్లయ్య, సుప్రజ, రాధిక, స్వప్న పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు బాటలు వేస్తున్న సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు...

అశ్వరావుపేట ఆర్సి /):దమ్మపేటగ్రామపంచాయతీలో పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్టం



చేసేందుకు చెత్త సేకరణ ట్రాక్టర్లకు ప్రత్యేక చెత్త సేకరణ బుట్టలు, హ్యాండ్ గ్లౌజులను దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం అందజేశారు. సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు, పారిశుధ్య సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలో తడి, పొడి చెత్తతో పాటు శానిటరీ, హానికర చెత్తను సైతం విధిగా వేర్వేరుగా సేకరించాలని సర్పంచ్ సూచించారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేయడంతో పాటు పొడి చెత్తను రీసైక్లింగ్‌కు పంపించనున్నట్లు తెలిపారు. శానిటరీ, హానికర చెత్తను ప్రభుత్వ ఆదేశిత సంస్థలకు అప్పగించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు చెత్తను వేరు చేసి పంచాయతీ ట్రాక్టర్‌కు అందించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు.తడి చెత్త: ఆహార వ్యర్థాలు, కుళ్లిన కూరగాయలు, పండ్ల తొక్కలు.పొడి చెత్త: ప్లాస్టిక్, కాగితం, అట్టముక్కలు, ఇనుము, గాజు.శానిటరీ చెత్త: డైపర్లు, శానిటరీ ప్యాడ్లు, న్యాప్‌కిన్లు.హానికర చెత్త: వైద్య వ్యర్థాలు, పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులు, పెయింట్ డబ్బాలు.ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బందికి చెత్త వేరు చేయడం, సేకరించడం, గ్రామస్తులకు అవగాహన కల్పించడంపై సూచనలు చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, చాట్ల శ్రీనివాసరావు, దాసరోజు సరిత, బద్దె వెంకటలీల, పసుమర్తి కుసుమాంబ, పూనెం పోలమ్మ, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ మేరకు పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి.. సిఐటియు

అశ్వరావుపేట ఆర్సి :గ్రామ పంచాయతీ కార్మికులను ఎన్నికల హామీ మేరకు పర్మినెంట్ చేసి, వారి




సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. మల్టీపర్పస్ అనే పేరుతో గ్రామ పంచాయతీ కార్మికులను కట్టు బానిసలుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.పంచాయతీ కార్మికుల నెలవారీ వేతనాలను నేరుగా వారి ఖాతాల్లో జమ చేయాలని, రాజకీయ వేధింపులను అరికట్టాలని, జీవో నంబర్ యాభై ఒకటిని సవరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, రెండో వేతన సవరణ సంఘం ప్రయోజనాలను వర్తింపజేయాలని కోరారు. ఆదివారాలు, పండుగ రోజుల్లో సెలవులు కల్పించాలని, రెండు జతల దుస్తులు, చెప్పులు, కొబ్బరి నూనె అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, విజయలక్ష్మి, భవాని, మల్లేశ్వరి, యశోద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏక్లాస్‌పూర్‌లో ఎయిడ్స్ నివారణపై అవగాహన సదస్సు



మంథని, ఆగస్టు 19 ఏక్లాస్‌పూర్ గ్రామంలో బుధవారం పల్లె దవాఖాన వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ, హెచ్‌ఐవీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు హెచ్‌ఐవీ, ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు వ్యాధి వ్యాప్తికి గల కారణాలు, లక్షణాలు, నివారణ మార్గాలు, చికిత్స విధానాల గురించి వివరించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా వ్యాధిపై శాస్త్రీయమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎంఎల్‌హెచ్‌పీ డి. జ్యోతి మాట్లాడుతూ... హెచ్‌ఐవీని ప్రారంభ దశలోనే గుర్తించి, వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా చికిత్స తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. హెచ్‌ఐవీ ఉందో లేదో నిర్ధారించుకోవడానికి రక్త పరీక్ష చేయించుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. అనుమానం ఉన్నప్పుడు నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. హెచ్‌ఐవీ ఎలా సంక్రమిస్తుంది, ఏ విధంగా వ్యాప్తి చెందదు, వ్యాధిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సురక్షితమైన ఆరోగ్య పద్ధతులపై ప్రజలకు వివరించారు. హెచ్‌ఐవీ ఉన్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా వారికి వైద్యపరమైన సహకారం, మానసిక ధైర్యం అందించాలని సూచించారు. సమాజంలో హెచ్‌ఐవీపై ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఈఓ ఎం. శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్ ఉమాదేవి, ఐసీటీసీ కౌన్సిలర్ సత్యానందం, కమ్యూనిటీ కోఆర్డినేటర్ రాజేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ సుకుమార్, ఏఎన్ఎం స్వప్న, ఆశా వర్కర్లు రజిత, రాజేశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ -- గోల్కొండ జిల్లా, సైఫాబాద్ శాఖ

పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమా...

జీవో నం .97ను వెంటనే రద్దు చేయాలి




జగిత్యాల జిల్లా మెట్టుపల్లి మండలం ఆగస్టు 1హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ కళాశాలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై మెరుపు ధర్నా నిర్వహించారు. తెలంగాణలో 70 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని, విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గోల్కొండ జిల్లా కన్వీనర్ విక్రమాదిత్య మాట్లాడుతూ మాట్లాడుతూ, పాలిటెక్నిక్ కళాశాలలను తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడానికి సంబంధించిన జీవో నం 97 'శక్తి' (యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ )




స్కీమ్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలనిడిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను యథావిధిగా తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలోనే కొనసాగించాలని కోరారు.పాలిటెక్నిక్ విద్య కేవలం నైపుణ్య శిక్షణకు పరిమితమైనది కాదని, పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నిపుణులను తయారు చేసే ప్రత్యేక సాంకేతిక విద్యా వ్యవస్థ అని ఏబీవీపీ నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో సాంకేతిక విద్యను అందించడంలో పాలిటెక్నిక్ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.అలాగే పాలిటెక్నిక్ విద్యార్థులు ఇంజనీరింగ్‌లో ఉన్నత విద్యను కొనసాగించేందుకు బీటెక్ లాటరల్ ఎంట్రీ అవకాశాలను యథావిధిగా కొనసాగించి, మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలల్లో ఆధునిక ల్యాబ్‌లు, నూతన పరికరాలు, మెరుగైన మౌలిక వసతులు, తగినంత బోధనా సిబ్బంది, పరిశ్రమలతో అనుసంధానమైన శిక్షణకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.విద్యార్థులు, అధ్యాపకులు, సాంకేతిక విద్యా నిపుణులతో విస్తృతంగా చర్చించకుండా కీలక నిర్ణయాలు తీసుకోవడం సరికాదని ఏబీవీపీ స్పష్టం చేసింది. పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు. జీవో నంబర్ .97ను వెంటనే రద్దు చేసి, పాలిటెక్నిక్ విద్యను సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలి అని డిమాండ్ చేశారు.

## భూ సేకరణ ప్రక్రియను వేగవం తంగా పూర్తి చేసేందుకు సహక రించాలి.

-- నారాయణపేట జిల్లా కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక....




నారాయణపేట జిల్లా ప్రతినిధి1 9బుద్వేల్ -- నాచారం( ఆర్ ఆర్) రేడియల్ రోడ్డు-- ప్రాజెక్టుకు సం బంధించి నారాయణపేట జిల్లా లోని కోస్గి మండలం నాచారం, తోగాపూర్ గ్రామాల పరిధి లో భూసేకరణ కోసం ఆయా గ్రామా ల రైతులతో బుధవారం జిల్లా క లెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో వేర్వే రుగా జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ...ప్రాజెక్టులకు అవసరమై న భూసేకరణ ప్రక్రియను నిబంధ నల ప్రకారం, పారదర్శకంగా, వేగ వంతంగా పూర్తి చేసేందుకు భూ యజమానులు సహకరించాలని కోరారు.భూసేకరణ పరిహారం వి షయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, సంబంధిత భూమి కి ఉన్న ప్రాథమిక మార్కెట్ విలు వ ఆధారంగా నే పరిహారం నిర్ణ యించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇతర జిల్లా ల్లో అమలవుతున్న పరిహార రేట్లను నారాయణపేట జిల్లాతో నేరుగా పోల్చడం సరికాదని,ప్రతి ప్రాంతా నికి సంబంధించిన ప్రాథమిక మా ర్కెట్ విలువ, భూసేకరణ నిబం ధనల ఆధారంగా పరిహారం నిర్ణ యించాల్సి ఉంటుందని వివరిం చారు. ప్రస్తుత మార్కెట్ విలువ లో వచ్చిన మార్పులను నిబంధ నల మేరకు పరిగణనలోకి తీసు కుంటామని తెలిపారు. భూసేకర ణ చట్టం ప్రకారం అర్హత కలిగిన భూ యజమానులకు మార్కెట్ విలువ తో పాటు చట్టబద్ధమైన సొలాటియం, అదనపు పరిహా రం తదితర ప్రయోజనాలు అం దుతాయని పేర్కొన్నారు.భూయ జమానులు అంగీకరిస్తే పరస్పర సమ్మతితో పరిహారం చెల్లింపు ప్ర క్రియను త్వరితగతిన పూర్తి చేసే అవకాశం



ఉంటుందని కలెక్టర్ తె లిపారు.అంగీకారం లేనిసందర్భా ల్లో చట్ట ప్రకారం జనరల్ అవార్డు ప్రక్రియను కొన సాగించాల్సి ఉం టుందని స్పష్టం చేశారు. భూసేక రణ ప్ర క్రియను ఆలస్యం చేయ కుండా పూర్తి చేయడం ద్వారా రే డియల్ రోడ్డు ప్రాజెక్టు నిర్మాణ ప నులను త్వరగా ప్రారంభించి పూ ర్తి చేసే అవకాశం ఉంటుందనికలె క్టర్ తెలిపారు.భూయజమానుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచు కుని, నిబంధనలకు లో బడి సా ధ్య మైనంత త్వర గా పరిహారం అందేలా జిల్లా యంత్రాంగం చర్య లు తీసుకుంటుందనిపేర్కొన్నారు భూయజమానులు వాస్తవ పరిస్థి తులను అర్థం చేసుకుని, జిల్లాఅ భివృద్ధితో పాటు రేడియల్ రోడ్డు ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించా లని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా గ్రం థాలయ సంస్థల చైర్మన్ వార్ల వి జయ్ కుమార్, ఆర్డీవో రమేష్,కో స్గి తహసీల్దార్ కళ్యాణి, భూసేక రణ విభాగం డీటీలు, ఆయా గ్రా మాలకు చెందిన రైతులు పాల్గొ న్నారు.

# మాయమై పోతున్నాడు మనిషి!

ప్రిన్సిపాల్ రూపారెడ్డి కి 27 కత్తి పోట్లు,

చదువు చెప్పిన విద్యార్థుల చేతిలో దారుణ హత్య.

మావోయిస్టులు, టెర్రరిస్టుల భయం ఒకప్పుడు

ఇప్పుడు మన పక్కనే పెరుగుతున్న డ్రగ్స్, మత్తు భయం!



చిన్నంబావి ఆగస్టు 19-:రూపారెడ్డి దారుణ హత్య, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలను చూసినప్పుడు ఒక విషయం తీవ్రంగా ఆలోచింపజేస్తోంది. ఒకప్పుడు మావోయిస్టులు, టెర్రరిస్టులు ఎక్కడో ఒకచోట మారణహోమం సృష్టిస్తారేమోనని సమాజం, దేశం భయపడేది, కానీ ఇప్పుడు పరిస్థితి మరింత భయానకంగా మారుతోంది."ప్రమాదం ఎక్కడో దూరంలో లేదు... మన పక్కనే ఉంది!"సోషల్ మీడియాకు, మాదక ద్రవ్యాలకు బానిసలు అవుతున్న కొందరు యువతలో పెరుగుతున్న విచక్షణారాహిత్యం, ఆగ్రహం, మానసిక అస్థిరత, మానవ సంబంధాల పట్ల నిర్లక్ష్యం కనిపిస్తున్నాయి. ఇవన్నీ సమాజానికి కొత్త రకం ప్రమాద సంకేతాలుగా కనిపిస్తున్నాయి.స్మశాన వాటికలోనే డ్రగ్స్, ఇది కేవలం ఒక ఘటన కాదు, ఒక హెచ్చరిక!13 ఆగస్టు 2026, సాయంత్రం సుమారు 4 నుంచి 5 గంటల మధ్య, యూసఫ్‌గూడ--కృష్ణకాంత్ పార్క్ పరిసరాల్లోని ఒక స్మశాన వాటికలో దాదాపు 8 మంది విద్యార్థులు గాంజా సేవిస్తున్నట్లు కనిపించారని ఆయన తెలిపారు. వారి వద్ద బ్యాగులు కూడా ఉన్నాయని, అదే సమయంలో అక్కడ దహన సంస్కారాలు జరుగుతున్నప్పటికీ ఎలాంటి సామాజిక స్పృహ లేకుండా వారు మాదక ద్రవ్యాల వినియోగంలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. దహన సంస్కారాలు జరుగుతున్న చోట కూడా మత్తు కోసం వెతుకుతున్న స్థితికి యువత చేరిందంటే మనం ఎక్కడికి వెళు తున్నాం. ఈ సమాచారం నిజానిజాలను సంబంధిత అధికారులు తక్షణమే పరిశీలించి, అవసరమైతే సీసీ కెమెరాలు, స్థానిక సమాచారం ఆధారంగా పూర్తి స్థాయి విచారణ చేపట్టాలి.మరో ప్రమాదకరమైన విషయం, భయంతో మౌనం!అక్కడ ఉన్న కొందరు యువకులు వారిని వారించాలనే ఆలోచనకు వచ్చినప్పటికీ, మనకెందుకులే ఏదైనా జరిగితే అనే భయంతో వెనక్కి తగ్గినట్లు సమాచారం. ఇదే మరొక పెద్ద సామాజిక సమస్యతప్పును చూసి ప్రశ్నించలేని సమాజం చివరకు ఆ తప్పుకు మూగ సాక్షిగా మిగిలిపోతుందిడ్రగ్స్ వినియోగాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత కేవలం పోలీసులదే కాదు. తల్లిదండ్రులు, విద్యా సంస్థలు, స్థానిక ప్రజలు, యువత, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.మాయమై పోతున్నాడు మనిషిఇది కేవలం ఒక వాక్యం కాదు. ఇది మన సమాజానికి కనిపిస్తున్న ఒక ప్రమాద సంకేతం. నిన్నటి వరకు మనిషిని మనిషిగా నిలబెట్టిన విచక్షణ, విలువలు, బంధాలు, బాధ్యత, భయం, గౌరవం ఇవన్నీ కొందరిలో మెల్లగా మాయమవుతున్నాయా అనే ప్రశ్న తలెత్తుతోంది.నిన్న ప్రిన్సిపాల్, మొన్న షాప్ ఓనర్, రేపు ఎవరుఇటీవ చోటుచేసుకుంటున్న వివిధ హింసాత్మక ఘటనలను చూస్తే భయం కలుగుతోంది. వాడు ఎప్పుడు ఎలా మారుతాడో అన్న భయం సమాజాన్ని వెంటాడుతోంది. మొన్న ప్రిన్సిపాల్‌పై దాడి, మరో సందర్భంలో అరువు ( ఉద్దెర ) ఇవ్వలేదని షాప్ ఓనర్‌పై దాడి, ఇలాంటి ఘటనల వెనుక మాదక ద్రవ్యాలు, మానసిక అస్థిరత, ఆవేశం, నేర ప్రవృత్తి వంటి అంశాల పాత్ర ఉందా అన్నది ప్రతి ఘటనలో అధికారులు లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.అదే భయం రేపటి రోజున మరింత తీవ్రమైన రూపం దాల్చకూడదు.సొంత వాళ్లనే వావి వరుసలు మరిచి హతమార్చే స్థాయికి మనిషి దిగజారితే అది కేవలం ఒక కుటుంబ విషాదం కాదు, మొత్తం సమాజానికి ప్రమాద ఘంటిక అయితే ప్రతి హింసాత్మక ఘటనకు డ్రగ్స్‌నే కారణమని ముందుగానే తేల్చడం సరైంది కాదు. కానీ డ్రగ్స్ వినియోగం నేర ప్రవర్తనకు దారి తీస్తుందా అనే అంశాన్ని ప్రతి కేసులో శాస్త్రీయంగా, చట్టపరంగా పరిశీలించాల్సిన అవసరం మాత్రం ఉంది.స్మశానాలు కూడా డ్రగ్స్ అడ్డాలుగా మారితేఒక్కసారి ఊహించండిమనుషులు తమ ఆత్మీయులకు చివరి వీడ్కోలు చెప్పే స్మశాన వాటికలే మాదక ద్రవ్యాల వినియోగానికి వేదికలుగా మారుతున్నాయంటే, పరిస్థితి ఎంత ప్రమాదకరంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.స్మశానంలో శరీరాలు దహనం అవుతాయి బయట మన విలువలు, మంచితనం దహనం కాకూడదు. ఇది కేవలం పోలీసింగ్ సమస్య కాదు. ఇది సామాజిక సమస్య, ఇది తల్లిదండ్రుల సమస్య, ఇది యువత భవిష్యత్తు సమస్య, ఇది మన రాబోయే తరాల సమస్య.డ్రగ్స్‌పై ఉక్కుపాదం, చట్ట బద్ధంగా, ఆధారాలతో!మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలు తప్పనిసరి అయితే అదే సమయంలో యువత, అమాయకులను, అనవసరంగా ఇబ్బంది పెట్టకుండా, స్పష్టమైన ఆధారాలు, సీసీ కెమెరా ఫుటేజ్, శాస్త్రీయ పరీక్షలు, విశ్వసనీయ సమాచారం, చట్ట పరమైన ప్రక్రియ ఆధారంగా చర్యలు తీసుకోవాలి.ఫాస్ట్ ట్రాక్ కోర్టులు,కఠినమైన చట్టాలు,రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణలో స్పెషల్ ఆపరేషన్ టీం ఏర్పాటు,ఈ ఆపరేషన్ టీం లో పనిచేస్తున్న అధికారులకు పనితీరును బట్టి ప్రమోషన్లు వచ్చేలా ఏర్పాటు, రాజకీయాల ఒత్తిళ్లు లేకుండా ఉండేలా చూడాలి.విద్యార్థుల్లో డ్రగ్స్ వినియోగంపై నిరంతర నిఘా, పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో డ్రగ్స్ సరఫరాపై కఠిన చర్యలు స్మశాన వాటికలు, పార్కులు, నిర్మానుష్య ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా, డ్రగ్స్ సరఫరా చేసే నెట్‌వర్క్‌లను మూలాల వరకు గుర్తించడం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాలు, డ్రగ్స్‌కు బానిసైన యువతకు చట్టపరమైన చర్యలతో పాటు అవసరమైన కౌన్సెలింగ్, పునరావాసం. సోషల్ మీడియా దుర్వినియోగం, హింసాత్మక కంటెంట్‌పై కూడా అప్రమత్తత.

### సోషల్ మీడియా డ్రగ్స్ = భవిష్యత్ భూతాలా?

సోషల్ మీడియా మన చేతిలో ఉన్న సాధనం డ్రగ్స్ మనిషిని తన చేతిలోకి తీసుకునే మత్తు, ఈ రెండింటి దుర్వినియోగం భవిష్యత్ తరాలను ఎంతగా ప్రభావితం చేస్తుందో ఇప్పుడే ఆలోచించాలి. మన పిల్లలు టెక్నాలజీని ఉపయోగించాలి టెక్నాలజీకి బానిసలు కాకూడదు.మన యువత స్వేచ్ఛగా జీవించాలిమాదక ద్రవ్యాల బానిసలుగా కాదు.డ్రగ్స్‌ను అరికట్టడం అంటే కేవలం నేరాన్ని అరికట్టడం కాదు, ఒక తరాన్ని కాపాడటం. ఈ రోజు స్మశాన వాటికలో గాంజా పీలుస్తున్న ఎనిమిది మంది విద్యార్థుల కథగా కనిపిస్తున్నది. రేపు ఒక తరం భవిష్యత్తును ప్రశ్నించే విషాదంగా మారకూడదు.మాయమై పోతున్నాడు మనిషి ముందే మేల్కొందాం. వ్యాసకర్తబెక్కెం వేణుగోపాల్ రెడ్డి. పిసిసి అధికార ప్రతినిధికొల్లాపూర్ నియోజక వర్గం

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\